A-5-2156



THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
DEBATES.

OFFICIAL REPORT

Fifth day of the Eighth Session of the Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Saturday, the 19th November, 1966

The House met at Half Past Eight of the clock

[*Mr. Speaker in the Chair*]

ORAL ANSWERS TO QUESTIONS.

Mr. SPEAKER:—Questions standing in the name of members who have resigned yesterday need not be answered, as they have lapsed.

SETTING UP A THERMAL PLANT BY CZECHOSLOVAKIA

128—

* 194 (2283) Q — Sri P O. Satyanarayana Raju.- Will hon the Chief Minister be pleased to state·

(a) whether Czechoslovakia expressed its willingness in December, 1965 to set up a Thermal Plant in Andhra Pradesh ; and

(b) whether this was made public by the Czech Vice-Minister for Foreign Trade during a reception given to him by the A P. Chamber of Commerce and Industries?

The Chief Minister (Sri K Brahmananda Reddy) —(a) & (b) No, Sir.

DAMAGE TO COFFER DAM AT SRISAILAM

129—

* 352 (1158) Q.— Sri P O Satyanarayan Raju — Will the hon the Chief Minister be pleased to state.

(a) whether it is a fact that some damage was caused to the Coffer Dam at Srisailam during the recent overflow of flood water in River Krishna, and

(b) if so, the nature and the amount of damage caused, and

(c) whether remedial measures were taken?

Sri K Brahmananda Reddy — (a) No damage has been caused to the Upstream permanent Masonry Coffer Dam constructed

(b) & (c) — Do not arise in view of the answer to clause (a) above

UPPER SILERU HYDRO ELECTRIC SCHEME

130—

* 330 (3692) Q — Sri P. Gunnayya (Kothur) —Will hon the Chief Minister be pleased to state

(a) the amount allotted by the Government for the Upper Sileru Hydro Electric Scheme during 1965-66 and 1966-67,

(b) the extent of work so far completed,

(c) the capacity of the plant (in M. W), and

(d) the value of the equipment so far purchased?

Sri K. Brahmananda Reddy - (a) 1965–1966 ... Rs 500 00 lakhs
1966–1967 ... Rs 242.00 lakhs

(b) All the civil works are at an advanced stage of completion. Most of the generating plant equipment and switchgear have been received at site The erection work of the generating plant has been started

(c) The capacity of the plant is 120 M. W.
(Two units of 60 M W each)

(d) The value of the generating plant equipment and switchgear so far purchased is Rs. 175 lakhs.

(శ్రీ పి. గున్నయ్య :—అధ్యక్షా ! 1966–67 లో ఖర్చు అయిన డబ్బు చాలా తక్కువ. దానికి కారణం ఏమిటండి, అక్కడ వున్నటువంటి ఆఫీసర్లకు, కార్మికులకు తగినటువంటి సదుపాయాలు లేవని తెలుస్తోంది. భోజనం కాంటిన్ వగైరా సౌకర్యములు లేవు. చలి చాలా ఎక్కువ. ఏజన్సీ ఏరియా అది. ఆ ప్రాజక్టు పని తొందరగా కావాలంటే ప్రభుత్వం శ్రద్ధ తీసుకొని అన్ని సౌకర్యాలకు కొంత subsidy క్రింద అయినా డబ్బు యిచ్చి అక్కడ పని చేసినట్లైతే ప్రజానీకానికి తగిన సదుపాయాలు చెయ్యడానికి తగు ప్రయత్నం చేస్తారా ?

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అప్పర్ సీలేరులో అన్ని సదుపాయాలు వున్నాయండి. అది ఒక చిన్న township

SUBMERSION UNDE SOMASILA PROJECT

132—

*232 (2933) Q.—Sri K Mara Reddy (Rajampeta) :— Will hon. the Chief Minister be pleased to state :

(a) whether a special sub-division was sanctioned to investigate the area of submersion under F. R. L. 330 under Somasila Project ;

(b) the number and names of villages that will be affected in Siddavatam taluk and Rajampet taluk in Cuddaph district, and

(c) the total extent of wet and dry lands that will be submerged under the project ?

Sri K. Brahamananda Reddy —

(a) (b) and (c)	A Statement is placed on the Table of the House

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE

Vide answer to L A Q No 132 [*232 (2933)]

(a) No, Sir. However, two sub-divisions were sanctioned for attending to the detailed investigation of Somasila Project.

(b) The following 23 Villages will be submerged.

1 Chendavaji
2. Kamerumpalli
3. Uppaturu
4 Madduru
5. Varikunta
6. Gangireddi Caripalle
7. Gujjulavaripalle
8. Madapuru
9. Gundalamad
10. Kuruguntapalle
11. Rangayapalli
12. Brahmanapalli
13. Namalegudi
14. Pakkelapalle
15. Renulakutulu
16. Varikuntavaripalle
17. Rajupalem
18. Rekalakunta
19. Ogulam
20. Rachapalle
21. Yappirala
22 Oguru
23 Pattapuraji

(c) Ac 7,500 wet and Ac 31,200 dry, besides an extent of Ac. 35,700 poramboke and Ac. 2,400 of garden lands

(శ్రీ) ఎన్, సుబ్బారెడ్డి (బద్వేల్) —కొంచెం తెలుగులోనే చెప్పమనండి.

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి.—దాని తాలుకు సమాచారం బల్లపైన పెట్టబడింది. Detailed investigations of Somasila Project నిమిత్తం రెండు

సబ్ డివిజనులను sanction చెయ్యడం అయింది, 23 గ్రామాలు మునిగి పోయాయి; చండవాజి, కామెరపల్లి, ఉప్పాలూరు, మడ్డూరు, వరికుంట, గంగిరెడ్డిగారిపల్లె, గంజ్జలవారిపల్లె, మడకూరు, మొదలైనవి 7,500 ఎకరాల మాగాణి, 31,200 ఎకరాల మెట్ట, 35,700 ఎకరాల పోరంబోకు భూమి, 2,400 garden lands.

(శ్రీ సి. బాలరెడ్డి (పులివెందల) —అధ్యక్షా! ఇంత భూమి మునిగి పోతోంది. అసలు పారుదల అయ్యే భూమి ఎంత? దీని క్రింద ఎంత లాభం వస్తోంది ఇది పారినదానివల్ల అని అడుగుతున్నాను?

Sri K Brahmananda Reddy —Estimated cost of the project Rs 10,36,00,000 Stablisation 1 88 lakhs acres Irrigation under Kavali-Kapoor canals 2 lakhs acres under Nellore South canal, mostly in Nellore District

50,000 acres under second crop

Generation of 5,000 kws of firm power.

The total extent of benefit will be 6 27 lakhs acres out of which 4.48 lakhs will be new and 1 789 lakhs will be existing wet and stabilised.

(శ్రీ ఎన్. సుబ్బారెడ్డి —అధ్యక్షా, నా నియోజక వర్గములో పూర్తిగా మునిగిపోతుంది. తరువాత రాజంపేటలోకూడా కొంత భాగము పోయేటట్లు ఉన్నది. వారు చెప్పినదాన్నిబట్టి. అక్కడ ఉండే పరిస్థితి, మితిమీరిన ధరలు ఉండే కాలములో అరటి తోటలు, చీనా తోటలు అదే ప్రాంతములో ఎక్కువగా ఉంటున్నవి. ఈ పరిస్థితులలో వాళ్ళ నష్టపరిహారము వగైరా ఇచ్చే సందర్భంలో ఏదో గవర్నమెంటు లెక్కలు చూచి కొద్దిపాటిగా వేసి ఉంటారు కాల పరిస్థితిని బట్టి మార్చుకొనేదానికి ముందుగా ఒక నోటీసు ఇచ్చిపట్లయితే చాలా బాగుంటుంది. అదేమైనా చేస్తారా?

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి —ఇప్పుడే మీ హడావిడి పడవలసిన పరిస్థితిలేదు. ఇప్పుడు అది నాల్గవ ప్రణాళికలో ఉంటుందో లేదో అనుమానమైనటువంటి విషయము, కనుక ముందుగానే రైతులను మనము అనవసరముగా భయపెట్ట వలసినటువంటి అవసరం లేదు. నేను ఇప్పుడు మనవిచేశాను. 31,200 ఎకరాలు dry Government land, పోరంబోకు 35,700 ఎకరాలు మునిగిపోతుందని, 2,400 ఎకరాలు garden lands మునిగిపోతుందని, 7,500 ఎకరాలు మాగాణి భూమి మునిగిపోతుందని clause (c) కి మనవి చేశాను. ఈ Table మీద కూడ పెట్టాను.

(శ్రీ పి గున్నయ్య —ఇప్పుడు ఈ ప్రాజెక్టు క్రింద మునిగిపోతున్నది చెప్పారు. ప్రాజెక్టు కట్టినప్పుడు ఎన్ని ఎకరాలు మునిగిపోతుందని లెక్కలు వేసి దానికి అయినటువంటి compensation, ప్రాజెక్టు ప్రారంభించకముందే రైతులకు ఇవ్వకు compensation, భూములకు compensation, భూములైతే భూములు ఇవ్వడానికి ముందుగా ప్రభుత్వము ప్రయత్నం చేస్తుందా?

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— చాలా premature అండి.

VOTTIGEDDA PROJECT

135—

*343 (1114) Q — Sri P Gunnayya — Will hon. the Chief Minister be pleased to state,

(a) the estimated expenditure for Vottigedda Project in Srikakulam district,

(b) the amount of expenditure incurred so far and the works so far taken up,

(c) the rate of wage per day to a male, female and for a person employed in mud work unit respectively,

(d) the amount of expenditure so far incurred for Gummidigedda project, and

(e) whether the said work has been taken up?

Sri K. Brahamananda Reddy — (a) Rs 135.68 Lakhs.

(b) Rs 10,76,547/upto end of August, 1966 Work on Earth Dam, Regulator and excavation of canals have been taken up.

(c) As the work is given on contract and as the Contractor gets the work executed on piece work basis, the payment of daily wages by the Department does not arise

(d) Rs 94,011/ up to end of August, 1966.

(e) Yes, Sir.–in January, 1966.

(శ్రీ) పి. గున్నయ్య :—ఇది 180 లక్షల రూపాయల స్కీము. ఇప్పటికి 2 సంవత్సరాలైంది ప్రారంభించి. ఇప్పుడు 10 లక్షలే ఖర్చు అయిందని పూజ్యులు మంత్రిగారు సెలవిస్తున్నారు దీనికిగల కారణాలు ఏవో సెలవిస్తారా?

(శ్రీ) కె బ్రహ్మానందరెడ్డి :—కారణం, డబ్బు లేకపోవడమేనండి. అయినా work జరుగుతూ ఉన్నది. ఇంకా నాగ్గావ plan లో శీఘ్రంగా జరుగుతుంది

(శ్రీ) పి. గున్నయ్య —అక్కడ కూలీలకు ఇచ్చేటటువంటి రోజువారికూలి సరిగ్గా ఇవ్వడంలేదు. ప్రజలు చాలా ఆందోళన చేస్తున్నారు, తాశీల్దారుకు చెప్పాము. ఇంజనీరుకు చెప్పాము, కలెక్టరుకు చెప్పాము. కూలిరేటు కొంచెము పెంచుచేసి అక్కడ పని జరిగేటట్లు చేయాలని నా ప్రార్థన. కూలీలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అక్కడ జరిగేది కంట్రాక్టు పని అని చెప్పారు. కాబట్టి అక్కడ కూలి రేట్లు కూడా పెంచుచేసి అక్కడ కావలసినటువంటి పని తొందరగా చేస్తారా?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—నేను అదే clause (e) లో మనవిచేశానండి. ఈ పని కాంట్రాక్టుపైన ఇచ్చారు. Piece work basis పైన కంట్రాక్టు పని చేయిస్తున్నారు. డిపార్టుమెంటువారు ఏమీ ఇవ్వడంలేదు. అయినప్పటికీ అక్కడ ఉన్నటువంటి Chief Engineer గాని, Superintending Engineers

గాని వాళ్లకు న్యాయంగా కూలి దొరికేటట్లు చేయవలసిన బాధ్యత వాళ్లకు ఉన్నది.

శ్రీ పి. గున్నయ్య :—ఇప్పుడు ఈ గడ్డ క్రింద ఉన్న హరిజనులని, గిరిజనులని కనీసం 90 ఇళ్లు, రావాడ, లోన గంగరాజుపురం అనే గ్రామాలలో, ఈ వది లతుల రూపాయలు పనిచేసినందుకే, అప్పుడే వాళ్ల ఇళ్లు భూములు మునిగిపోయినాయి. కాని, ఇంతవరకు అక్కడ ఉన్నటువంటి రైతాంగానికి వాళ్ల ఇళ్లకు గాని, భూములకుగాని నష్ట పరిహారం ఇవ్వలేదు. వాళ్లు అనేక దఫాలు జిల్లా కలెక్టరుకు, ప్రభుత్వానికి నివేదించారు. కనుక ఈ విషయంలో త్వరగా సరియైనటువంటి చర్య తీసుకొని వాళ్ల జీవనోపాధికి తోడ్పడతారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి —కనుక్కొందామండి.

శ్రీ జి. సి. వెంకన్న (ఉరవకొండ) —అధ్యక్షా, ప్రభుత్వము ఈ projects తీసుకొనేదాంట్లో, acquisition చేసుకొంటున్నారు general గా ఆ project work finish అయి water ఇచ్చినప్పటికైనా గాని, ఈ compensation ఇవ్వడానికి అలవాటులేదు కాబట్టి ఈ acquisition చేసి, కనీసం work finish అయ్యే తోపల అయినా, ఈ compensation ఇచ్చేదానికి ఆ Department లో ఎందుకు అలస్యం జరుగుతుందో ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా మాచి general గా ఈ విషయంగురించి deal చేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి .—అది అన్నిటికి జరిగేటటువంటి విషయము. Compensation ఇవ్వాలి. కొంచెము ఆలస్యం అయినా ఇస్తారు.

Report of the Working Group on Khadi and Village Industries Schemes

136—

* 390 (908) Q — Sarvasri A Vasudeva Rao (Huzurnagar) and K Rajamallu (Chinuru) :— Will the hon. Minister for Finance be pleased to state

(a) whether the working group on Khadi and Village Industries Schemes has submitted the final report to the Government, and

(b) if so, what are the important recommendations made therein?

The Minister for Finance (Dr M Chenna Reddy) — (a) Yes sir

(b) Copies of the report containing its recomandations have been placed on the Table of the House on 18-8-1965.

Dr. T V. S. Chalapathi Rao (Vijayawada-South) :—Will the hon. Minister be pleased to state the salient points in the report because it was long since the report was placed on the Table of the House?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి .—అధ్యక్షా, ఈ వివిధ జిల్లాలలో ఉండేటటువంటి ప్రత్యేకంగా ఖాదీ తరువాత village industries యొక్క potentialities ను సర్వే చేయాలని ఆ చోట్లలో అధికంగా ఉత్పత్తి చేసేటటువంటి కొన్ని physical

targets ఈ period లో చేయవలసియుంటుందనేది పర్సాటుచేస్తూ, అప్పటివరకు చేసినటువంటి పని గురించి వారు ఒక పరిశీలన కూడా చేశారు. ఆ details అన్నీ కూడా నా వద్ద ఇప్పుడులేవు అది ఖాదీబోర్డు వారు తమ అభిప్రాయాన్ని బోర్డులో పరిశీలనచేసి ఇవ్వాలని అన్నాము అది వారి పరిశీలనలో ఉన్నది. ఇంకా ప్రభుత్వానికి రాలేదు.

(శ్రీ కొండాలక్ష్మన్ బాపూజి (చినకొండూరు) — ఖాదీబోర్డు dissolve చేయడానికి గవర్నమెంటు decide చేసిందని వార్తలు వినవస్తున్నాయి. అది నిజమేనా.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి .— ఏమీలేదండి. చాలామంది అందులో ఉండేటటువంటి మెంబర్లు రాజీనామా ఇచ్చారు Chairman కూడా రాజీనామా ఇచ్చారు. ఇటువంటి పరిస్థితిలో దాన్ని ఏమిచేయాలని ప్రభుత్వము పరిశీలన చేస్తున్నది.

Mr Speaker .—Questions and Answers are over. There is now one short-notice question standing in the name of Sri P Gunayya

SHORT NOTICE QUESTION AND ANSWERS

MANUFACTURE OF SMALL IRON TOOLS

S No 150–A.

S. N. Q No 990–R — Shri P Gunnayya — Will the hon. Minister for Finance be pleased to state :

(a) Whether there is any proposal with the Government to establish industries or factories at the rate of one in each district to manufacture small iron tools useful for the purposes of agriculture in the State, and

(b) if so, when it will be taken up?

Dr. M. Chenna Reddy — (a) No Sir.

(b) Does not arise.

(శ్రీ పి. గున్నయ్య -గత ప్రభుత్వములోగూడ జిల్లాకు ఒకటి చొప్పున వ్యవసాయ పని ముట్లకు పనికివచ్చే ఫ్యాక్టరీలు పెడతామని ప్రకటనచేశారు కాబట్టి ప్రతిజిల్లాలో ఒక కోటి రూపాయల విలువైన వ్యవసాయ పరికరాలకు సరిపోయే క్రమములో వ్యవసాయదారులకు ఉపయోగపడేందుకు ఫ్యాక్టరీ ప్రభుత్వం పెట్టే ప్రయత్నము చేస్తుందా?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :— అగ్రికల్చరల్ ఇంప్లిమెంట్సు అనేకమైన ప్రయివేటు ఇండస్ట్రియల్ కన్సరన్స్ ఉత్పత్తి చేస్తున్నవి. అది కాకుండా రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యాన 8 centres వివిధ జిల్లాలలో ఉన్నాయి. Black Samithy centre ఒక district లో ఉన్నది. 82 పంచాయితీ సమితుల అధ్వర్యాన, rural work shops ఉన్నవి Government manufacturing unit పెట్టలేదు గాని ఇవన్నీ ఉన్నవి. జిల్లా పరిషత్తుల అధ్వర్యాన పంచాయితీ సమితుల ఆధ్వర్యాన State Bank యొక్క సహాయంతో ప్రతి పంచాయితీ సమితిలో industrial unit పెట్టాలని నిర్ణయంచేసి వారికి ఇవ్వబడింది. అటువంటిది చేసినప్పుడు ఇది దృష్టిలో పెట్టుకుంటారు.

డాక్టర్ టి. వి ఎస్ చలపతిరావు — ఈ విషయం గత Estimates Committee సమగ్రంగా పరిశీలించి చేసిన శిఫారసులు మంత్రిగారి దృష్టికి వచ్చాయా ? ఏమి చర్యలు తీసుకుంటున్నారు ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి — నా దృష్టికి ఇంకా రాలేదు. చూచుకుంటాను.

శ్రీ పి. గున్నయ్య :— వ్యవసాయదారులకు 100కి 75 శాతము చొప్పున ప్రభుత్వం సహాయము చేస్తుంది ఆ సహాయము పాపులకార్లకు ఉపయోగపడకుండా చూడాలి అనగా ఆ పాపులకారులు బ్లాక్‌మార్కెట్‌లో అమ్ముకొనుటకు, ప్రభుత్వ సహాయం పనికి వచ్చేట్లు ఉపయోగించుకొంటున్నారు. వ్యవసాయదారులు దున్నుకొనుటకు నాగలి కావాలి, ట్రాక్టర్సు జపానులో రూ. 500 విలువ గలిగినది రోజుకు 50 ఎకరాల భూమి ఊడ్వటానికికూడ కనిపెట్టారు. కాబట్టి మన ప్రభుత్వముకూడ ఆలోచించి ప్రతి జిల్లాలో వ్యవసాయోత్పత్తికి పనికివచ్చే పరికరాలు ఉత్పత్తి చేయడానికి ఒక కోటి రూపాయలతోనో, లేక 50 లక్షలతోనో 10 లక్షలతోనో ఒక ఫ్యాక్టరీని స్థాపిస్తారా ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి .— ఇప్పుడు కొన్ని centres పనిచేస్తున్నాయ్. పంచాయితీ సమితుల్లో రాష్ట్ర ప్రభుత్వంనుంచి కాకుండా State Bank మంచి దొరికే సహాయంతో పంచాయితీ సమితుల ఆధ్వర్యాన ఏర్పాటుచేసే నిర్ణయం తీసుకోబడింది. రూరల్ వర్క్‌షాపులో weelers తయారుచేయడం చూశాను— మేడ్చెల్ పంచాయితీ వర్క్‌షాపులో చూచాను. ఆ విధంగా ప్రతిచోట రూపొందించడానికి ప్రయత్నం జరుగుతూంది.

శ్రీ సి. అప్పలనాయుడు:— మంత్రిగారు చెబుతూ పంచాయితీ సమితుల్లో Common facilities centre కుగాని workshops గాని పనిచేస్తున్నాయ్, అభివృద్ధి చేసుకోవచ్చును అన్నారు కాని పంచాయితీ సమితుల్లో స్థాపించే Common Facilities Centre కు గాని Carpentary Centre గాని— ఇటువంటి వాటికి ప్రభుత్వం రెండు మూడు సంవత్సరాలు అసిస్టెన్సు ఇస్తుంది. తర్వాత మేనేజేరియల్ అసిస్టెన్సు అని House rent అని ఇవ్వడం మూడు నాలుగు సంవత్సరాలు దాటిపోయిన తర్వాత ఆ సెంటర్సు వాటి కాళ్ళపైన అవి నిలబడాలని ప్రభుత్వం విడిచిపెడుతున్నారు. అందువల్ల అవి ఇప్పుడు తీసథళలో ఉన్నవి. మూలపడి ఉన్నవి. నూటికి 80 పాళ్లు ఫెయిల్ అయినవి. ప్రభుత్వం ఒక enquiry committee ని వేసి అవి ఎందుచేత ఫెయిల్ అయినవో కారణం ఆరాతీసి వాటిని successful గా నడిపించడానికి ప్రభుత్వం పూనుకుంటుందా ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :— నేను మనవి చేసినది common facilities గురించికాదు వారు చెప్పినట్లు చాలవరకు ఉపయోగకరంగా మని చేయుట లేదనేది యథార్థము వాటి విచారణకు వేరే కమిట్టి వేయనవసరము లేదు. పంచాయితీరాజ్ డిపార్టుమెంటు Industries Department ఇద్దరూ ఈ విషయాలు చర్చించి నిర్ణయము తీసుకున్నారు. అది తగువిధముగా దిద్దబడ్డాక చేయడమేగాక ప్రతి పంచాయితీ సమితికి డైరెక్టుగా ఇంత స్టీయల్ యూనిట్లు

పెట్టుకునేందుకు జిల్లాపరిషత్తులో పంచాయితీ సమితుల చట్ట ప్రకారం డబ్బు ఇచ్చే అవకాశం ఉన్నది. అంతేగాక State Bank of India వారితో రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపినపుడు వారికి తగు విధముగా సహాయం చేయడానికి model scheme ఇవ్వడం జరిగింది. Common facilities centres reorganise చేయడమేగాక అదనంగా ఈ విధముగా చేసి మొట్టమొదట గున్నయ్యగారు చెప్పిన ఉద్దేశ్యం పెంచడానికి ఇది సాధ్యపడుతుందని మనవి చేస్తున్నాను

శ్రీ సి బాలిరెడ్డి :— అధ్యక్షా, 148 వ ప్రశ్నకు మంత్రిగారి సమాధానం ఇప్పిస్తారా.

(No answer)

ANNOUNCEMENT

re — Resignation of some members of the Assembly

Mr. SPEAKER — I am to announce to the House that the following elected members of the Andhra Pradash Legislative Assembly have resigned their seats in the Andhra Pradash Legislative Assembly from the afternoon of the 18th November, 1966

1 Sri V Ramachandra Rao
2 Sri Ramachandra Rao Deshpande
3 Sri Pillalamarri Venkateswarlu
4 Sri K Nagiah
5 Sri V Srikrishna
6 Sri P Koteswara Rao
7 Sri J L N Chowdri
8 Sri P V Siviah
9 Sri P Ranganayakulu
10 Sri V Visweswara Rao
11 Sri M Lashmanaswamy
12 Sri Vanka Satyanarayana
13 Sri A Sarveswara Rao
14 Sri P Shyamasunder Rao
15 Sri K Babu Rao
16 Sri Panasa Ramanna.
17 Sri K Govinda Rao
18 Sri P.V Ramana.
19 Sri S.Vemayya
20 Sri K.Guruswamy Reddy
21 Sri V.K Adinarayana Reddy
22 Sri A Ramachandra Reddy
23 Smt A Kamala Devi
24 Sri B Dharmabhiksham
25 Sri K Ramachandra Reddy
26 Sri P Parvatha Reddy.
27 Sri Y Peddiah
28 Sri C Vithal Reddy
29 Smt K Ananda Devi
30 Sri N Mohan Rao
31 Sri N Giri Prasad Rao
32 Sri Mohammed Tahseel.
33 Sri Poola Subbaih.

34 Sri T Nagi Reddy
35 Sri P Sundarayya
36 Sri M Pitchayya
37 Sri S R Datla
38 Sri T Potha Raju
39 Sri G Bapaniah
40 Sri G Rama Rao
41 Sri K Satyanarayana
42 Sri E Subba Rao
43 Sri K Venkateswara Rao
44 Sri N Venkataswamy
45 Sri S Singaiah
46 Sri T Chenchiah
47 Sri A P Vajrevelu Chetty.
48 Sri C K Narayena Reddy
49 Sri K.L Narsimha Rao
50 Sri P Satyanarayana
51 Sri K Butchiah
52 Sri A Venkateswara Rao
53 Sri K Raghavalu
54 Sri U Malsoor
55 Sri N Srinivasa Reddy
56 Sri G Latchanna
57 Sri P Rajagopal Naidu
58 Sri Y C Veerabhadra Gowd
59 Sri S Appala Naidu
60 Sri N Penchalaiah
61 Sri P Narayana Reddy.
62 Sri R.Latchapatrudu
63 Sri C D Naidu
64 Sri Tenneti Viswanatham.
65 Sri M.Vecraraghava Rao
66 Sri T K.R Sarma
67 Sri Vavilala Gopalakrishnayya
68 Sri D Seetaramaiah
69 Sri B V L Narayana.

Now, there is one motion under Rule 74 of which Sri Bhattam Srirama murthy and Sri K Applaa Naidu have given notice.

Dr T V S Chalapathi Rao — One point of information, Sir. In the letters of resignation, have these members mentioned any reasons for their resignation ?

Mr Speaker — They have mentioned reasons. But those reasons are not admissible. There is a form prescribed in the rules, which says " I resign my membership of the Assembly from such and such a date " That is all They have written a number of things with which we are not concerned

Dr T.V.S Chalapathi Rao — Were they not expunged from the record ?

Mr Speaker — No question of record. They were not admitted Only one sentence of resignation is admitted, the rest of what has been stated in their letters is disallowed,

CALLING ATTENTION TO A MATTER OF URGENT PUBLIC IMPORTANCE

re — Serious famine situation prevailing in Visakhapatnam district in general and Vijayanagarm, Srungavarapukota, Bhimunipatnam and Yelamanchali Taluks in particular and also the agency areas and Anakapalli–Chodavaram dry areas

శ్రీ బి శ్రీరామ్మూర్తి (విజయనగరం)–అధ్యక్షా, విశాఖజిల్లాలో ఏర్పడిన దుర్భర గ్రామపరిస్థితి గురించి మనవిచేస్తాను గత సంవత్సరం యీ జిల్లాలో పంట పూర్తిగా పోయింది ఈ సంవత్సరం కూడా తిరిగి అదే పరిస్థితి ఏర్పడింది. ప్రతి సంవత్సరం పంటలు పోతున్నటువంటి పరిస్థితి– దురదృష్టవశాత్తు విశాఖ జిల్లాకే పెచ్చుగా వాపురించినట్లు మనకు అనిపిస్తున్నది మూడు సంవత్సరాలక్రితం అక్కడ పంటలు బాగా పండినపుడు ఆ పంట ఆ జిల్లాకు మూడు మాసాలకే సరి పోతుందని అంచనా అంటే ఇపుడు పంట పూర్తిగా పోయినపుడు, అక్కడ ఒక మాసానికి సరిపోయే ఆహార ధాన్యాలు కూడ లభించని పరిస్థితి ఉన్నదన్న మాట మొత్తం విశాఖజిల్లాలో విజయనగరం తాలూకా, శృంగవరపుకోట తాలూకా, భీమునిపట్నం తాలూకా, అనకాపల్లి, చోడవరం తాలూకాలాంటి మెరకు ప్రాంతాలలో, ఎలమంచిలి తాలూకాలో పంటలు పూర్తిగాపోయాయి. ప్రభుత్వం యొక్క ఉజ్జాయింపు లెక్కలే యీ విషయాన్ని స్పష్టంగా చాటి చెబుతున్నవి. నేను కొన్ని గ్రామాలు తిరిగి చూశాను. ఎక్కడ చూసినా ఎండిపోయిన పొలాలే కనబడుతున్నవి. కాలిపోయిన ఇండ్లు ఉన్న మాదిరిగా, పొలాలు కనబడుతున్నవి పశువులకు మేతకుకూడ పనికిరాని పరిస్థితిలో పొలాల మీద పంట కనబడుతున్నది అక్కడ పెద్ద బీభత్సమైన దృశ్యం మనకు కనబడుతున్నది కొన్ని ప్రాంతాలలో కొద్దో గొప్పో నీరు ఉన్న పరిస్థితిలో పంట పొట్టవరకు వచ్చింది చిన్న వర్షం పడితే, ఒక్క తడికి సరిపోయేటట్లు పడితే కొంత అయినా పండుతుంది అనుకొనే పరిస్థితిలో— పొలాలు అలా నిలువునా మాడిపోతున్న పరిస్థితి కనబడుతున్నది. తల్లి కడుపులో బిడ్డ ఉండగా హఠాత్తుగా ప్రాణం పోతే ఎంత బాధ అనిపిస్తుందో, కడుపునిండా పొట్ట ఉన్నటు వంటి చేను ఈనలేక మాడిపోతుంటే, అంత బాధగాఉన్నదని–అక్కడి రైతుఒకరు వర్ణించటం జరిగింది. అక్కడ వర్షాభావం వల్ల ఏర్పడిన దుస్థితి ఇది ప్రతి సంవత్సరం అక్కడ కరువు పరిస్థితి ఉంది. విజయనగరం తాలూకాలో నూటికి 4 వంతులు అసలు ఊడ్పులే జరగలేదు. ఊడ్చిన ప్రాంతాలలో కూడ 100 కి 70 వంతులు పంట పూర్తిగా పోయింది. ఉన్నదానిలో 4 అణాల కంటె పెచ్చు పంట పండిన పొలం కనబడదు. ఎక్కడో జలాధారం ఉన్న కొద్ది ప్రాంతంలో తప్పితే, మొత్తం పంట పోయింది. గుండె పగిలిపోతున్నదన్నట్లు– అక్కడ పగిలిపోయిన పొలం మాత్రం కనబడుతున్నది అక్కడి ప్రజలను ఏరకంగా మనం యీ పరిస్థితి నుండి బయటపడవేయాలి, యీ కరువు పరిస్థితి నుండి ఏరకంగా మనం దాటుకపోవాలి? దీనికి దారితెన్ను లేకుండా, దిక్కు మొక్కు లేకుండా గోడు పెడుతున్న ప్రజలమొర మనవిచేయటానికి ప్రయత్నం చేస్తున్నాను అక్కడి ప్రజలకు చేయటానికి పనులు లేవు చేతులు విరుచుకొన్నా అక్కడ పనిపుట్టదు. పల్లెగ్రామాలలో పొలం ఎండిపోయింది. వ్యవసాయం లేదు. వారు ఏ విధంగా

బ్రతకాలి? వారికి రోజులు ఎట్లా గడవాలి? ప్రభుత్వం వారికి పనులు కల్పించవలసిన అవసరం ఉంది, వారికి ఉపాధికల్పించవలసిన అవసరం ఉంది వారికి రోజుకు చిల్లి గవ్వ దొరికి ఒ పూట బత్తెంఅయినా లభించగలిగిన పరిస్థితి రావాలి. దీనికి ప్రభుత్వం పూనుకోవాలి కొన్ని కరువు పనులు చేయాలి అక్కడ కరువు పనులు చేయవలసిన పూచీని యీనాడు ప్రభుత్వం విస్మరించటానికి వీలులేదు. ఫేమినీకోడ్ సవరిస్తామని చాలా కాలం నుండి మనం అనుకొంటున్నాము కాని అది జరగలేదు అది వెనక్కుపోయింది అక్కడ కరువు పరిస్థితి ఉన్నదని మీరు పిలిచినా, పిలవకపోయినా ఉన్న పరిస్థితి మూలం అది కాబట్టి ప్రభుత్వం వెంటనే వారికి కరువు పనులు, వృత్తులు కల్పించాలి. కిస్తు రెమిషన్ ఇవ్వాలనేది వారి సామాన్యమైన కోరిక. వారు ముప్పాం పంటపోయి గోడుచేస్తుంటే, కొన్ని లక్షల రూపాయల రెమిషన్ ఇవ్వటానికి ప్రభుత్వానికి ఏమి కష్టం? కాబట్టి కిస్తు రెమిషన్ ఇవ్వాలి. అంతేకాదు వారికి గతంలో ఉన్న బాకీలు వసూలు చేయకుండా వసూళ్ళు వాయిదా వేయాలి గత సంవత్సరం కూడ పంటపోయి వారు బాధపడుతుంటే, ఇపుడు గతంలో ఉన్న అప్పులు వసూలు చేయటానికి రెవిన్యూ డిపార్టుమెంట్ వాడు రైతుల మీద కూర్చుంటున్నాడు. మీదనుండి వస్తున్న ఉత్తరువులలాంటివి — వారు కాదని ఏరకంగా అంటారు? కాబట్టి పాత బాకీల వసూళ్ళు వాయిదా వేయండి రుణం పెంచుకు కూర్చోవాలని కోరిక ఎవరికి లేదు. ఏనాటికైనా చెల్లించవలసిందే కాని వారికి ఇవ్వగలిగిన పరిస్థితి యీనాడు లేదు అందువల్ల వారికి గతంలో ఉన్న రుణాలు వారినుండి వసూలు చేయటం వాయిదా వేయాలి అక్కడ చెరువులలో నీరులేదు పశువులకు, మానవులకు కూడ త్రాగటానికి నీరులేదు. మనిషికి తిండిలేదు, పశువులకు మేత లేదు. పశువులకు అక్కడ మేత ఏవిధంగా సప్లయి చేస్తాము? లేదు అక్కడ సప్లయి చేయాలంటే — అసలు విత్తనాలు ఎక్కడనుండి వస్తాయి? అక్కడ అసలు విత్తనాలే దొరకనటువంటి పరిస్థితి ఉంది. వారు విత్తనాలు కావాలని కోరుతున్నప్పటికి, దొరకనటువంటి పరిస్థితి ఉంది. డిపార్టుమెంట్ ద్వారా ఇచ్చింది కూడ సరిపోవటం లేదు. కలెక్టరు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని, పొరుగునఉన్న జిల్లా కలెక్టరుతో సంప్రతించి అక్కడినుండి కొంత సరఫరా చేసుకోవటానికి అవకాశం కల్పించినపుడు కొంతవరకు తెప్పించుకోగలిగాము. మెట్టపంటకు, వల్లపు పంటకు విత్తనాలు యీ సంవత్సరం సమృద్ధిగా సప్లయి చేయవలసిన పూచీ ప్రభుత్వం తీసుకోవలసి ఉన్నది. అక్కడ ప్రజలు ప్రతి సంవత్సరం నీరులేక ఎందుకు గోలపెట్టాలి? మనం అక్కడ కావలసిన నీటి వనరులు అభివృద్ధి చేయాలి. కొన్ని కొన్ని ఆనకట్టలు అక్కడ నిర్మాణం చేయవలసిన అవసరంఉంది. దురదృష్టవశాత్తు ఆ జిల్లాలో కొత్తగా జరిగిన పనులు— చెప్పుకోతగిన పనులు ఏమీ లేవు ఎన్నో దఫాలు మేము మొరపెట్టటం జరిగింది. అభివృద్ధిలో అడుగున పడిఉన్న యీ

ప్రాంతాలను ప్రత్యేకంగా ఒక డెవలప్‌మెంట్ బోర్డు వేయాలని, విశాఖ శ్రీకాకుళం జిల్లాల ప్రజలు, శాసన సభ్యులు గోల పెట్టటం జరిగింది. ఎక్కడ యీ రోజు ప్రధాన సమస్య నీటి వనరుల సమస్య నిన్న యీ టేబుల్ మీద పెట్టిన కాగితంలో విశాఖ జిల్లాలో రెండు స్కీములు మాత్రమే మంజూరు అయినట్లు ఉంది పొలాలలో నీరు కనబడదు గాని, అక్కడి నదులలో నీరు ప్రవహిస్తూ ఉంటుంది. అక్కడ ఆ నీరు పొలాలకు వచ్చేదారి లేకపోవటంవంటి పరిస్థితి కనబడుతున్నది. అక్కడ ఉన్న నీటి వనరులను మరమ్మత్తు చేయటానికి, కొత్త నీటి వనరులను ఏర్పాటు చేయటానికి, కొత్తగా ఆనకట్టలు నిర్మాణం చేయటానికి ప్రభుత్వం సత్వరం పూనుకోవలసిన అవసరం ఉన్నదని మనవి చేస్తున్నాను కరువు నివారణకు ప్రత్యేకంగా పథకాలు వేయటానికి ముఖ్యమంత్రిగారు గట్టిగా కట్ట దిట్టంగా పనిచేస్తున్న పరిస్థితి అందరికి తెలుసు. రాయలసీమలో ఉన్న కరువు గురించి మాత్రమే కాదు మొత్తం మనరాష్ట్రంలో కరువుకు గురౌతున్న అన్ని ప్రాంతాలు ఆ పథకం క్రిందకు వచ్చేటట్లు చేయాలని కోరుతున్నాను విశాఖజిల్లా విధిగా దానిక్రిందకు రావాలని అందుకు ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. కరువు ప్రాంతాలలో శాశ్వతంగా కరువు రాకుండా ఉండటానికి శాశ్వత కరువు నివారణ పథకాలు మీరు ఆలోచించేటప్పుడు సమగ్రంగా అన్నికరువు ప్రాంతాలను దృష్టిలో పెట్టుకొని మాత్రమే నిర్ణయాలు చేయాలి ఇపుడు ఉన్నటువంటి పరిస్థితిలో అన్ని ప్రాంతాలు అభివృద్ధి కావాలి అని, అభ్యుదయం కావాలి అనే అనుకొంటున్నాము. అన్ని ప్రాంతాలు ముందుకు పోవాలని, అందరు బాగు పడాలని అనుకొంటున్నాము. కేంద్రం మన రాష్ట్రాన్ని వెనక్కు నెట్టిందని, మనలను న్యాయంగా చూడటం లేదని మనం గోడు పెడుతున్నాము అదే సూత్రాన్ని మన రాష్ట్రంలో ఉన్నటువంటి వివిధ జిల్లాలకు మనం వర్తింపజేయవలసిన అవసరం ఉన్నది. వెనుకబడిన జిల్లాలను అభివృద్ధిలోకి తీసుకురావటానికి రీజినల్ ఇంబాలెన్స్ తొలగించటానికి మనం ప్రయత్నం చేయవలసిఉంది 4వ ప్రణాళిక డ్రాఫ్ట్ అవుట్ లైన్ చేసినపుడు మన రాష్ట్రంలో ఉన్నటువంటి వెనుకబడ్డ తగ్గులు సరిచేసి సమానమైన అభివృద్ధి అందరికి అందజేయవలెననే కోరిక. అశయం అందులో రూపొందించటం జరిగింది. మన ఆశయం సరైనది. అది మీరు చేపట్టటంకూడ జరిగింది అది అమలు చేయాలి అన్ని ప్రాంతాలలో ఉన్నట్లు యీ అభివృద్ధి కార్యక్రమాలు విశాఖజిల్లాలో కూడ ఉండేటట్లు ప్రభుత్వం పూనుకోవాలని, అక్కడ కరువు నివారణకు శాశ్వతమైన పనులు చేయాలని కోరుతున్నాను అక్కడి ప్రజలకు తక్షణ సదుపాయాలు జరగాలి. వారు యీ కరువు పరిస్థితినుండి తట్టుకొనే అవకాశం కల్పించాలని నేను వినయపూర్వకంగా కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

 Calling attention to a matter of urgent public importance.

re Serious famine situation prevailing in Visakhapatnam district in general and Vijayanagaram, Srungavarapukota, Bhimunipatnam and Yelamanchili Taluks in particular and also the agency areas and Anakapalli-Chodavaram dry areas

శ్రీ సి. హెచ్. అప్పలనాయుడు — అధ్యక్షా, విశాఖపట్నం జిల్లా కరువు గురించి ప్రతి సంవత్సరం మేము చెపుతూ ఉండడం చాల విచారకరము ఈ సంవత్సరమే కాదు. గత సంవత్సరంకూడ పంటలు పోయినాయి. గత సంవత్సరం కాలక్షేపము చేయడమే కష్టమైన పరిస్థితులలో ఈ సంవత్సరం చాల పెద్ద పెట్టుబడులతో చాల విపరీతమైన కూలితో అక్కడ వ్యవసాయం చేయడం, వ్యవసాయం చేసిన తరువాత చేను చేతికివచ్చి, పొట్టతోఉన్న పరిస్థితిలో పెన్ను విప్పినటువంటి పరిస్థితిలో ఎండిపోయి కనీసం పశువులకు మేయడానికికూడ పనికి రానటువంటి పరిస్థితులు కనబడుతున్నాయి. ఏ గ్రామం వెళ్ళినా, ఏ రైతు ముఖం చూచినా భవిష్యత్తులో పిల్ల పాపలను పెంచుకొనే సావకాశం గురించి చాల ఆతురత, ఆందోళన కనబడుతున్నది. ముఖ్యంగా ఈ సంవత్సరం చాల విపరీత మైన పరిస్థితి విశాఖ జిల్లాలో ఉన్న ప్రజలు అనుభవించవలసి వస్తుంది ఇంతకు ముందు పంటలు పోయినప్పటికీ కనీసం విత్తనాలకైనా 10 బస్తాలు, 4 బస్తాలు ధాన్యం అవడం జరిగేది. కాని ఈ సంవత్సరం పంటలు సర్వనాశనం అయిపోవడంవల్ల వచ్చేసంవత్సరం విత్తనానికికూడ చాలగడ్డుపరిస్థితి లాడుతున్నారు. అక్కడ జిల్లాలో సుమారు 1,50,000 ఎకరాలవరకు పంటలు పూర్తిగా పాడై పోయిన పరిస్థితులు పురస్కరించుకొని ఆ గ్రామాలలో ఉన్న రైతులందరికి ఉచితంగా వరి విత్తనాలను supply చేయడానికి ప్రయత్నం చేయాలని నేను వినయ పూర్వకంగా ప్రార్థిస్తున్నాను. ప్రతి సంవత్సరం యిటువంటి కరువు కాటకాలకు గురికాకుండా చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నది అనేక కొండవాగులు ఈ జిల్లాలో ఉన్నాయి. అనేక రకాలైన వాగులు ఉన్నాయి. ఈ వాగులు అన్నిటికి చిన్నచిన్న ఆనకట్టలు కట్టినట్లయితే ప్రతి సంవత్సరం యిటువంటి కరువు కాటకాలకు గురికాకుండా కొంతవరకు ఉపయోగపడి అక్కడ వ్యవసాయం చేసుకోడానికి అవకాశం ఉంటుంది. ప్రతి పంచాయితి సమితిలో ఎక్కెడెక్కడ bore wells వేయడానికి అవకాశం ఉంటుందో ఒక కమిటి వేసి పరిశీలన చేయించి bore wells ను, pumping sets, power drill ను ఏర్పాటు చేయించినట్లయితే అక్కడి వారికి నీరు అందజేయడానికి అవకాశం ఉంటుంది. అటువంటి ప్రయత్నాలు చేయవలసిందని కోరుతున్నాను. ఆహార దినుసులకు చాల తీవ్రమైన పరిస్థితి ఉన్నది. క్వింటాలు బియ్యము ఖరీదు 120, 130 రూపాయలు ఉన్నది. దానివల్ల చాలజనాభా వాటిని కొనుక్కోలేని స్థితిలో ఉన్నారు. ఈ జనాభా కంతకు ఏదైనా ఉపాధి కల్పించాలి. పని కల్పించాలి. పనిలేనట్లయితే మరొక నెల రెండు నెలలు పోయినట్లయితే చాల తీవ్రమైన పరిస్థితులు ఏర్పడి ఆకలి చావులు వచ్చే స్థితి ఏర్పడుతుందని భావిస్తున్నారు. అందుకని తక్షణం ఆలోచించి ఒక కార్యక్రమం ఏర్పాటుచేసి కరువు పనులు కల్పించాలని ప్రభుత్వా

re: Serious famine situation prevailing in Visakhapatnam district in general and Vijayanagaram, Srungavarapukota, Bhimunipatnam and Yelamanchili Taluks in particular and also the agency area and Anakapalli-Chodavaram dry areas

నికి విజ్ఞప్తి చేస్తున్నాను ముఖ్యంగా పశువులకు చాల శీఘ్రమైన పరిస్థితి ఏర్పడుతున్నది తినడానికి మేత, త్రాగడానికి కూడ నీళ్ళు లేనటువంటి పరిస్థితి ఏర్పడుతున్నది తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలనుండి ఉచితంగా గాని, సగం ఖరీదుకు గాని ఎండుగడ్డిని తెప్పించి యిప్పించే ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. మరొక రెండు మాసాలు అక్కడ వర్షాలు లేకపోయినట్లయితే పశువులు, మనుష్యులకే కాకుండా పశులకు కూడ నీళ్ళు దొరకనటువంటి పరిస్థితి ఏర్పడుతుందని విజ్ఞప్తి చేస్తున్నాను రైతులకు ఎక్కువగా తక్కువ ఋణాలు మంజూరుచేయించాలని అక్కడ ఉన్న చిన్న చిన్న ఆనకట్టలు, గడ్డలు వెంటనే మరమ్మతు చేయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రోజున పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాలలో procurement చేసిన ధాన్యాన్ని supplyచేస్తున్నారు Food Corporation వారు బంగారు తీగెలు ధాన్యాన్ని చాల ఎక్కువ ధరతో పల్లెగ్రామాలకు supply చేస్తున్నారు. పల్లె గ్రామాలలోనివారు బంగారు తీగెల ధాన్యాన్ని చాల అసంతృప్తితో వాడుకోవడం జరుగుతున్నది ఆవి తిన్నట్లయితే కష్టపడి పనిచేసే రైతాంగానికి గాని, కార్మికులకుగాని బలాన్ని యివ్వకుండా, ఆరోగ్యానికి భంగకరము అని అక్కడ ఉన్న ప్రజలు చెప్పడం నేను వింటున్నాను ఏవైనా ముతక రకం ధాన్యాన్ని అక్కడ రైతులకు supply చేయించాలి. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని తక్షణ చర్యలు తీసుకొని అక్కడ ప్రజలకు మార్గాన్ని చూపించాలని కోరుతున్నాను.

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి :— అధ్యక్షా, ఇప్పుడే మిత్రులు శ్రీరామమూర్తిగారు, అప్పలనాయుడుగారు చెప్పినట్లు విశాఖపట్టణం జిల్లాలో పరిస్థితులు కొంతవరకు విషమిస్తున్నాయి పోయిన సంవత్సరం మీకు తెలుసు. Drought వల్ల బాధపడినటువంటి జిల్లాలలో యిది ఒకటి పోయిన సంవత్సరం ప్రభుత్వం అన్ని విషయాలు గమనించి సుమారు 28,50,557 లు రెమిషన్ 1137 గ్రామాలలో యివ్వడం జరిగింది అని నేను మనవి చేస్తున్నాను Relief works వగైరాలకు రు. 12,60,000 వైచిల్లర sanction చేయడం జరిగింది. Relief కలిగించడానికి యింకా sanction చేసిన వాటిలో 95 కార్యక్రమాలు progress లో ఉన్నాయి, అవి పూర్తిచేయవలసిన అవసరం ఉన్నది Free gift articles, gratuitons relief తీసుకుంటున్నటువంటి వాళ్ళు సుమారు 12 వేలమంది ఉన్నారు ఏమి ఉన్నప్పటికీ వర్షాభావంవల్ల ఏర్పడిన పరిస్థితి చాల దుర్భరంగా ఉంటుందనే సంగతి అందరికీ తెలుసు. ప్రభుత్వం ఏ కార్యక్రమాలు చేసినప్పటికీ కరువే అనిపించుకుంటుంది. ఇవ్వాళ ఉదయమే యిదివరకు report తో పాటు P A. to the Collector దగ్గరనుంచి మాకు telegram వచ్చింది. ఇప్పటివరకు

normal rain fall లో below 60% మాత్రమే ఉన్నది అని ము ఖ్యంగా timely rain 15th October తరువాత ఇంతవరకు వర్షంలేదు అది ముఖ్యంగా ఈ పరిస్థితి ఏర్పడడానికి కారణం అయింది. కరీఫ్ crops చాల తక్కువ yield నేసినది. ఆరణాలు అర్థరూపాయిలోపు. Standing wet crops వర్షాలు లేనందువల్ల దెబ్బ తిన్నాయి. 3 లక్షల 88 వేల ఎకరాల మాగాణిలో పాడి వేస్తే దాదాపు టుథర్డ్స్. సబ్ స్టాన్సియల్ పోర్షన్, 2 లక్షల 57 ఎకరాలు దెబ్బతిన్నవని మాకు రిపోర్టు వస్తున్నది లక్షా పదివేల ఎకరాలలో పంట సుమారుగా వున్నదని తెలుస్తున్నది. రెయిన్ దెడ్ టాంక్స్, ఇరిగేషన్ వెల్స్ డై ఫ్ అయినవని. డ్రింకింగ్ వాటర్ సేర్సిటీ కూడా అనుభవంలోకి వస్తున్నదని వున్నది. రిలీఫ్ వర్క్స్‌కు ఎలాట్ మెంట్ అధికం చేయాలని కూడా కోరారు. ఇటువంటి సందర్భాలలో ప్రభుత్వం తప్పకుండా శ్రద్ధతీసుకుని రైతులకు సహాయం చేస్తుంది కష్టకాలంలో వారిని యిబ్బంది పెట్టే చర్యలేవీ తీసుకోవద్దని మనవి చేస్తున్నాను గౌరవనీయులైన సభ్యులకు, తద్వారా విశాఖపట్నం జిల్లా ప్రజలకు ప్రభుత్వం వారిని ఎంతవరకు ఆదుకొనడానికి ఆస్కారం వుంటుందో అంతవరకూ ఆదుకంటుందని యీ సందర్భంలో తమద్వారా మనవి జేస్తున్నాను.

PRESENTATION OF SUPPLEMENTARY ESTIMATES OF EXPENDITURE FOR THE YEAR 1966-67

Dr. M Chenna Reddy :— I beg to present the statement showing the Supplementary Estimates of Expenditure for the year 1966-67

Mr Speaker — Supplementary Estimates of Expenditure for the year 1966-67 presented

PRESENTATION OF THE DEMANDS FOR GRANTS FOR EXCESS EXPENDITURE FOR THE YEAR 1961-62 and 1962-63

Dr M Chenna Reddy — I beg to present the Demands for Grants for Excess Expenditure for the year 1961-62 and 1962-63.

Mr Speaker — Demands for Grants for Excess Expenditure for the year 1961-62 and 1962-63 presented

GOVERNMENT BILLS

THE OSMANIA UNIVERSITY (THIRD AMENDMENT) BILL, 1966

The Minister for Education (Sri A Balarami Reddy) : I beg to move .

" That leave be granted to introduce the Osmania University (Third Amendment) Bill, 1966 "

Mr. Speaker — Motion moved

(Pause)

Mr Speaker . The questio , is :

" That leave be granted to introduce the Osmania University (Third Amendment) Bill, 1966."

The motion was adopted.

THE SRI VENKATESWARA UNIVERSITY (THIRD AMENDMENT) BILL, 1966

Sri A Balarami Reddy — I beg to move

"That leave be granted to introduce the Sri Venkateswara University (Third Amendment) Bill, 1966"

Mr Speaker — Motion moved
(Pause)

Mr Speaker The question is.

"That leave be granted to introduce the Sri Venkateswara University (Third Amendment) Bill, 1966"

The motion was adopted

THE ANDHRA PRADESH FOREST BILL, 1966

(As reported by the Joint Select Committee)

The Minister for Municipal Administration and Forests (Sri N. Chenchurama Naidu) — I beg to move

"That the Andhra Pradesh Forest Bill, 1966 (as reported by the Joint Select Committee) be read a second time"

Mr Speaker — Motion moved

శ్రీ ఎన్ చెంచురామనాయుడు — అధ్యక్షా, ఈ బిల్లును జాయింట్ సెలెక్టు కమిటీ క్షుణ్ణంగా పరిశీలించినది అవసరమనుకున్న కొన్ని ప్రదేశాలకు కూడా వెళ్లి అక్కడి అడవులను చూసి, యిందులో కొన్ని మార్పులు చేయడం జరిగిందని మనవి జేస్తున్నాను ఇందులో ముఖ్యమైన మార్పులు కొన్నింటి గూర్చి క్లుప్తంగా నేను తమకు తెలియ జేస్తాను 'లాండ్ ఎట్ ది డిస్పోజల్ ఆఫ్ ది గవర్నమెంట్' అనడానికి బదులు 'ఎనీ లాండ్' గా దానిని మార్పు చేశారు. ఈ విధంగా చేయడంవలన రిజర్వు చేయదలచుకున్న అడవులకు సంబంధించి చెదురు బదురుగా వున్న యితర భూములకుగాను కాంపెన్ సేషన్ యిచ్చి తీసుకొనడానికి వీలు వుంటుంది. అందువలన యీ మార్పు చేయడం జరిగింది. అందుకు అనుగుణంగానే క్లాజులు మూడు, నాలుగులు కూడా మార్చడం జరిగింది. ఫారెస్టు సెటిల్ మెంట్ ఆఫీసర్ అడవులను రిజర్వు చేసే విషయంలో ప్రతి పంచాయితీ ఏరియాలోను యితరులకు చక్కగా ప్రకటించి చేయడానికి యిప్పుడు వీలుంటుంది. అలాగే డిస్ట్రిక్టు కోర్టుకు అపీలు చేసుకొనడానికి కూడా అవకాశం యివ్వడం జరిగింది. ఇంతకుముందు ట్రిబ్యునల్స్ వుండేవి అదిగాక, జ్యుడిషియల్ వారికి కూడా దీనిని యివ్వవలయుననే ఉద్దేశంతో యీ మార్పు చేయడం జరిగింది. అగ్ని ప్రమాదాలకు గురిఅయిన అడవులకు సంబంధించి పశువులు దానిలోపలికి వెళ్లకుండా నిషేధించడం జరుగుతుంది శాండల్ ఉడ్‌కు సంబంధించి కొద్ది మార్పులు చేయడం జరిగింది. శాండల్ ఉడ్‌ను అక్రమంగా, దొంగతనంగా ఎత్తుకుపోయే వారిని పట్టుకుని,

కఠినంగా శిక్షించడానికిగాను ప్రొవిజన్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇంక క్లాజు 86 ప్రకారం డి.ఎఫ్.ఒ లైసెన్సెస్ రిజెక్ట్ చేస్తే కన్సర్వేటర్‌కు అపీలు వుండేది ఇప్పుడు సి.సి.ఎఫ్ కు కూడా అపీలు పెట్టుకొనడానికి అవకాశం యివ్వబడింది అలాగే వరదలలో కట్టుబడిన కలప చెడిపోయేదిగా వున్నచో దానిని డి.ఎఫ్.ఒ. అమ్మి ఆ డబ్బును డిపాజిట్ చేసి దానికి సంబంధించిన వారికి యిచ్చే ప్రొవిజన్ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే క్లాజు 59, 66 లలో కూడా కొద్ది మార్పులు చేయడం జరిగింది. చిన్న చిన్న అఫెన్సెస్ కు 50 రూపాయిల కంటె ఎక్కువ కాంపౌండ్ చేయకూడదని అలాగే ప్రతి విషయంలో గవర్నమెంటుకు రిజర్వేషన్ వుంటాయని చెప్పడం జరిగింది. ఇదివరకు రాష్ట్రంలో రెండు ప్రాంతాలకు రెండు రూల్స్ వుండేవి. ఇప్పుడు వాటిని ఇంటిగ్రేట్ చేసి, యీ అవసరమైన కొద్ది మార్పులతో (జాయింట్ సెలెక్టు కమిటీలో) యీ బిల్లు సభముందకు వస్తున్నది. సభవారు వీటిని పరిశీలించి ఏకగ్రీవంగా పాస్ చేయవలసినదిగా కోరుతూ విరమిస్తున్నాను.

(శ్రీ పి. గున్నయ్య :— అధ్యక్షా, ఈ ఫారెస్టు బిల్లును నేను బలపరుస్తూ కొన్ని విషయాలు తమద్వారా ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను. గౌ. మంత్రిగారు జాయింటు సెలక్టు కమిటీలో యీ బిల్లులో ఏమి మార్పులు తెచ్చారో తెలియ జేశారు. ఫారెస్టులను రిజర్వు చేయడంలో అన్యాయం జరుగుతున్నది. రిజర్వు చేయవచ్చు, మేము వద్దనడం లేదు.

(Mr. Deputy Speaker in the Chair)

ఒక ప్రాంతమును రిజర్వు చేస్తున్నప్పుడు అక్కడ వున్న గ్రామాలను కూడా అందులో కలిపి రిజర్వు చేయడం బాగా లేదు. గ్రామానికి రెండు మూడు మైళ్లు దూరం వదలి అయినా రిజర్వు చేస్తే బాగుంటుంది ఒక మైలు విస్తీర్ణం అయినా విడిచి పెట్టకుండా గ్రామాలలో యిళ్లు కూడా కలిపి రిజర్వు చేయడం బాగాలేదు. మదరాసునుండి కూడా యీ విషయం చెప్పుకుంటూ వస్తున్నాము. ప్రభుత్వంవారు ఫారెస్టు డిపార్టుమెంటు అధికారులు చెబుతున్న మాటలు అంగీకరిస్తున్నారు కాని శాసన సభ్యులు చెబుతున్న మాటలు అంగీకరించడం లేదని విచారపడుతున్నాను. గ్రామం వున్న సరియా కూడా ఫారెస్టుగా రిజర్వు చేయాలంటే ఆ గ్రామమును అక్కడనుంచి తీసి యింకొక్కడో ఏర్పాటు చేసి, వారికి జీవనోపాధికి కావలసిన సదుపాయాలు కల్పించాలి. అట్లా చేస్తే సంతోషం. ఫారెస్టు ప్రాంతాలలో వుండేవారు అడవులలో దొరికే తీగ, దుంప, ఆకు అలము వంటివి తెచ్చుకొని — ఏ చింతకాయలో తెచ్చుకొని — జీవనం గడుపుకుంటున్నారు. ఈనాడు 10-20 మైళ్ల దూరం కూడా వెళ్లి ఉప్పువంటివి కూడా కొనుక్కోవలసి వుంటున్నది. అడవులలోనే వుంటున్నవారికి యీ విధమైన అన్యాయం చేయడం విచారకరము. గ్రామానికి రెండు మైళ్ల దూరం అయినా ఎడలిగాని ఫారెస్టుకు రిజర్వు చేయ కూడదని ప్రభుత్వం అందుకు తగిన చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నాము. ఆ రిజర్వు ప్రాంతములో కొన్ని లక్షల రూపాయలు ఖర్చుపెట్టి మొక్కలు వేయాలంటున్నారు. మొక్కలు కొనినట్లు బిల్లులు తీసుకోవడం తప్ప, నిజంగా మొక్కలు

నాటడం జరగడంలేదు మా జిల్లాలోని అడవులకు సంబంధించి నేను కొన్ని విషయాలు చెబుతున్నాను ప్రతి సంవత్సరం కూడా ఫారెస్టు ప్రాంతములో మొక్కలు వేయాలని వేల కొలది రూపాయలు యిస్తున్నారు. మొక్కలు కొనినట్లు లెక్కలు చెబుతున్నారు కాని ఎందుకూ పనికిరాని మొక్కలు వేస్తున్నారు. ఒక్కటి కూడా పైకి రాకుండా పోతున్నది ఈ విషయం పదేపదేగా ప్రభుత్వదృష్టికి, జిల్లా కలెక్టరు దృష్టికి, అధికారుల దృష్టికి తెస్తున్న ప్పటికీ కూడా ఏమీ చర్యలు తీసుకోవడంలేదు అక్కడ జిల్లా ఫారెస్టు ఆఫీసరు దగ్గరనుంచి, గార్డు వరకు పర్సనల్ జస్ వుంటున్నాయి. అడవులలో మొక్కలు వేసినది, లేనిది చూచేది ఎవరు? పూజ్యులు యీ మంత్రిగారు మంత్రివర్గంలోచేరి రెండు సంవత్సరాలు అవుతోంది. ఏ అడవికి అయినా వెళ్ళి ప్లాంటేషను చేశారా? అక్కడ వేసిన మొక్కలు ప్రజలకు పళ్లు తినడానికి పనికివస్తున్నాయా లేక అక్కడ పులులు, సింహాలు తినడానికి పనికివస్తున్నాయా లేక ఫారెస్టు గార్డులు మన్నగు వారికి పనికి వస్తున్నాయా అనేది మంత్రిగారు ఎక్కడైనా చూచారేమో చెప్పమనండి వారికివున్న అధికారాన్ని సద్వినియోగం చేయడానికి—అక్కడి ప్రజలు అనుభవిస్తున్న కష్టసుఖాలను చూచారా మంత్రిగారు? కడపజిల్లాలో వీణలు తయారుచేసే కలపవుంది, చందనం అడవులున్నాయి మదరాసు ఓడరేవుకు వెడితే ఒకటన్నుకు లక్షవేల రూపాయలధర యిక్కడే వస్తున్నది జపానుదేశం వేళ్లేటప్పటికి యింకా ఎక్కువఖరీదు చేస్తుందని వింటున్నాము ఈ కలప వంద చెట్లు కొట్టితే మదరాసుకు చేరేది 20—21 చెట్లు తేలుతాయట, మిగతా దంతా బ్లాకు మార్కెట్టులోపోతోందిట మంత్రిగారెప్పుడైనా యీవిషయం విచారించారా? ఆ అడవులను ఆనుకొనివున్న రాజంపేట, బద్వేలు తాలూకాల నుంచి ప్రజలసొత్తుఅయిన యీ కలపను ఆఫీసరులు యిట్లా తీసుక పోతున్నారు. మంత్రిగారు ఎప్పుడైనా పరిశీలించారా? కడప జిల్లాలో వీణల కలపను ఎగుమతి చేసిన ఆఫీసరు గారిని ప్రభుత్వంవారు మాజిల్లాలో వేశారు. మా జిల్లాలో ఆయనకు వీణల కర్రలులేవు అందుచేత, ఇండ్లకు పనికివచ్చే టంగిని కర్రలు వంటివి ముందుగా గార్డులకుచెప్పి పగలు కొట్టించేస్తున్నారు, రాత్రిళ్లు అక్కడవున్న సిబ్బందిద్వారా అది విశాఖ పట్టణమో, రాజమండ్రో వెళ్లి పోతున్నది, ఈ విషయమై నేను స్వయంగా చెప్పినా ఎవరూ చూడలేదు, అక్కడ కాయిల్లు రోడ్డు ప్రక్కనేవుంది, ఆ బళ్ళుచూచి నేను ఫారెస్టు ఆఫీసరుకు చెబితే వారు అవి కలెక్టరు ఆఫీసుకు పంపుతున్నాము అన్నారు, కలెక్టరును అడిగితే నాకు పందిరికైనా ఒక కర్ర యివ్వలేదు అన్నారు, అక్కడ వి. చంద్రమౌళిగారు కలెక్టరుగా వుండేవారు, వారిప్పుడు సెక్రటేరియట్‌లో వున్నారు ఆయన అక్కడ ఆదర్శముగా పనిచేసి. మంచి బిల్డింగులు కట్టించారు పల్లికుకు సంబంధించిన పనులు చేశారు. కొండ అడవి-రిజర్వు చేసినచాంట్లో ప్రభుత్వం ఎన్ని మొక్కలు వేసింది ఇప్పుడు ఎన్ని మొక్కలు వున్నాయి చూచారా? మేము చెప్పేదికూడ ప్రభుత్వం వినిపించుకుంటే బాగుంటుంది. మంత్రిగారు మాజిల్లాకు దయచేయ లేదు. అడవిప్రాంతాలలోవుండే మంచి కలప లక్షలకొలదీ రూపాయల

విలువగలది వారి యిష్టం వచ్చినట్లు అమ్మేస్తున్నారు ఆసలు ఆ ఫారెస్టు ఎట్లా వుంటుందో కాకినాడ డి ఎఫ్. ఓ గారుగాని, ఇక్కడ ఆఫీసరుగారుగాని ఎప్పుడైనా వెళ్ళి చూచారా? అడవి ప్రాంతములో చాల అన్యాయం జరుగుతోంది ప్రతి గ్రామంలోను ఖాదీబోర్డు ఇండస్ట్రీ అని పెట్టుతున్నారు అట్లాగే విప్ప, ఆయిలు మున్నగునవి వున్నాయి, పధ్యనిషేదమనే మహోత్తరమైన కార్యక్రమాన్ని యిస్తున్నాము. సారా తయారుచేయడానికి ఉపయోగపడే ఇప్పపువ్వు లారీలమీద బయటకు వెళ్ళిపోతోంది, హైదరాబాదుకు కూడ వస్తోంది మరి అది ఎవరైనా చూచి ఇప్పమొక్క కంట్రోలుచేసి లైసెన్సు ఇచ్చినట్లు అయితే బాగుంటుంది. అయుర్వేదబోర్డులో ఏమందునుచూచినా కరక్కాయలేనిదే ఉండదు, అటువంటి కరక్కాయలు హైదరాబాదు, బొంబాయి మొదలైన చోట్లకు వెడుతున్నాయి, వాటివల్ల ప్రభుత్వానికి ఎంతో ఆదాయంవస్తుంది, అడవిశాఖకు సంబధించిన విలువైన కలప. ఖనిజ పదార్థాలు ఈ విధంగాచేసి ప్రజలడబ్బును వారు కాజేసుకుని పెద్దభవనాలు కడుతున్నారు. చాలామంది ఆఫీసర్లు అడవిలోని ప్రజలతోనే భవనాలు కడుతున్నారు ఇటువంటి అన్యాయాలు లేకుండా చూడాలని వినయ పూర్వకంగా ప్రార్థిస్తున్నాను. అక్కడ కంట్రాక్టులలో ఒక్క ఎకరం కంట్రాక్టు ఇస్తే 50 ఎకరాలలో కలప కొడుతున్నారు. రెండు ఎకరాలు కంట్రాక్టును తీసుకున్న కంట్రాక్టరు రెండులక్షలు సంపాదించాడు, రెండుఎకరాలకు వేలంపాట రూ. 500 లు. రెండులక్షలు సంపాదించాడు. రెండు లారీలు, ఒక కారు కొన్నాడు ఎట్లా జరిగింది? అక్కడఉన్న ఉన్నతాధికారులు, ప్రభుత్వ సిబ్బంది ఎంత ఆదర్శమైన వారో చూడండి, ఇచ్చినడబ్బువారు తినడమే కాని ఫలసాయానికి మాత్రంరాదు, అడవిలోని ముఖ్యమైన ఫలసాయం వృథాగా పోతోంది. ప్రభుత్వానికి ప్రస్తుతం వచ్చే ఆదాయం కంటే మరొక పదిరెట్లు ఆదాయం వస్తుంది. జమీందారులుండే రోజులలో అడవులు గురించి ప్రచారం చేసే వాళ్ళము అడవులు మనవి, కొండలు మనవి అని చేప్పేవారము, వ్యవసాయదారు అడవుల నుంచి నాగలి, పళువులు తోలుకోడానికి కర్ర, కాడి కర్ర తెచ్చుకోడానికి హక్కు ఉండాలనే వారము. ఇప్పుడు ఒక్కముల కాడి కర్రతెచ్చుకుంటే రెండణాలు పన్ను వేస్తున్నారు నాగలికి అసలే లాభంలేదు, వ్యవసాయ దారునికి వచ్చే సంవత్సరానికి నాలుగు నాగళ్ళకు కర్ర ఇప్పిస్తే ఏమి పోతుంది? ఊరికే బ్లాకు మార్కెట్‌కు పోతున్నదే కదా! మనశాసనసభ వ్యవసాయ కూలీల మీద ఆధారపడి ఉన్నది. ప్రజల ముందుకు వెళ్ళి ఓట్లు అడుగ బోతున్నాము. ఏమయ్యా, ఓటు అడుగుతున్నావు, ఒక నాగలి కట్టుకోడానికి కావలిసిన అవకాశం ఇవ్వడం లేదంటున్నారు. మరొక విచిత్రం, ఫారెస్టు గ్రామాలలోని రైతు ఇన జిరాయతీ భూములలో వేసుకున్న చెట్టును కొట్టుకోడానికి హక్కులేదట, ఫారెస్టర్ గార్డు వచ్చి క్రమాను విలువనబట్టి రు. 25 లో రు 30 లో చెల్లించుకుంటే పర్మిషన్ ఇస్తారుట, నాభూమి, నా స్వంతం, నేను వేసుకున్న చెట్లు-ఇది కొట్ట కూడదంటే ఇది ఎక్కడి ధర్మం? ఇటువంటి కట్టుదిట్టాలు చేసినవారు ప్రభుత్వ ఫారెస్టు విషయంలో కూడా కట్టుదిట్టం చేస్తే బాగుంటుంది.

మనం మనచెట్లు కొట్టుకోడానికి కూడా పర్మిషన్ అవసరమా ఇదేమియాస్ పంట గ్రామాలకు రెండు మైళ్ళ దూరంలో ఫారెస్టు మినహాయించాలి, తరువాత ఆ ఫారెస్టు మధ్యలో ఉన్న భూములలో చెట్లు, ఇంటికి ఉపయోగించే పరికరాలు తెచ్చుకోడానికి పర్మిషన్ ఇచ్చే ఏర్పాట్లు చేస్తారని ఆశిస్తున్నాను. వూ జ్యూలు మంత్రిగారు పశువులను మేపుకోవచ్చును అన్నారు సంతోషం. ఎవరికో కొద్ది మందికి కాకుండా అందరికిఇస్తే బాగుంటుంది మధ్య మేకలు మేయకూడదు అన్నారు దీని విషయమై చానా తగవులు పడ్డాము, మేకలు మేస్తే ఫారెస్టు అంతా పోతుంది అన్నారు, చిత్తూరుజిల్లాలో ఈమధ్య చూచాను. అక్కడ ఎక్కడ చూచినా మేకలే అదిలాబాదులో కూడా ఎక్కడ చూచినా మేకలే చిత్తూరు, నెల్లూరుజిల్లాలలో ఎక్కడ చూచినా మేకలే కదా! ఆ మేకలన్నీ ఎట్లా బ్రతుకుతున్నాయి? ఎటువంటి బ్లాకు మార్కెటు లేకుండా అయితే 50 మేకలున్నా సంవత్సరానికి రెండు వందలో ఎంతో కట్టాలి, మేకలు మేపుకోడానికి తగిన ఏర్పాట్లు వేరేచేస్తే బాగుంటుందని వినయపూర్వకంగా ప్రార్థిస్తున్నాను. కూలివాడు నెత్తిమీద మోపు పెట్టుకుని తెచ్చుకున్నా ఆఫీసర్లు వదలడంలేదు. శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలో పుల్లలకు సొసైటీ ఉంటే ఆఫీసర్లకు అసంతృప్తి వారికి మదుపు ఇవ్వాలి కదా. 15 మైళ్ళ దూరం నుంచి మోపులు కట్టుకుని తెచ్చుకుంటే రూపాయి, అర్థ రూపాయివారి నుంచి వసూలు చేస్తారు. కూలివాడు రూపాయ అక్కడ కట్టి ఏపాలకొండో మోపు తెస్తే ఏ రెండు రూపాయిలో వస్తుంది. 15 మైళ్ళ దూరం నుంచి ఎండు కట్టెలు తెచ్చుకుంటే వచ్చే ప్రతిఫలం ఇది. మా జిల్లాలో అటవీ ప్రాంతంలోని ప్రజానీక మంతా అప్పోజిషన్ పార్టీ వారి ప్రధాన శిష్యులైపోతున్నారు అక్కడ నిర్బంధ విధానం బ్రిటిషువారి కాలంలో కూడాలేదు. ఫారెస్టు ఏరియా అయిన భద్రగిరి, పాతపట్నంలోను ఏమీ జరగడం లేదని చెప్పడానికిలేదు ఆది పర్లాకిమిడి బోర్డరు. ఇది అంతా విచారణ చేయడానికి జిల్లాల లెవెలులో జిల్లాకలెక్టరు అధ్యక్షత క్రింద, ఆఫీషియల్, నాన్ ఆఫీషియల్ మెంబర్స్‌తో ఒక కమిటీ వేస్తే బాగుంటుంది జిల్లా ఫారెస్టు ఆఫీసరు, అక్కడ శాసనసభ్యులు మెంబర్లుగా ఉండాలి వారి సలహాలపై జిల్లా కలెక్టరు ఫారెస్టు రక్షణకు తగిన ఏర్పాట్లు కావించాలి. అదేమాదిరి రాష్ట్ర కమిటీ ఉండాలి. కర్నూలులో ప్రభుత్వం ఉండగా అటువంటి కమిటీ ఉండేది ఇప్పుడు అది కూడ లేదు ఫారెస్టుల వల్ల రావలసిన ఆదాయం రావాలంటే జిల్లాకమిటీలు రాష్ట్ర కమిటీ ఉండాలి. తాలూకాకు ఒక్క మెంబరు చొప్పున జిల్లా కమిటీలో వేస్తే బాగా నడుస్తుందని మనవి చేస్తున్నాను ఇక ఫారెస్టు రోడ్లు వేయడమనే సంగతి ఉంది P W D వారు ప్రతి సంవత్సరం silt clearance క్రింద కొంత డబ్బు ఖర్చు చేస్తారు. కె సి కెనాల్ గురించి ఎగ్మోర్ చీఫ్ ఇంజనీరుగారిపోర్టు వచ్చింది కదా! మీద నుంచి నీరు పోతూంటే క్రింద నుంచి మరమ్మతు! ఇంజనీరు వెళ్ళనక్కరలేదు! కంట్రాక్టరు వెళ్ళనక్కరలేదు! లక్షా ఏభై వేలకు పోయిగా బంగారాపట్టి చిన్న కారు కొనుక్కో వచ్చును ఫారెస్టు డిపార్టు మెంటులో రోడ్లు వేయడమనేది P W D లో silt clearace లాంటిదే. ఆకులు. మన్ను ఏదో వేసి 10 వేల రూపాయలు draw చేస్తున్నారు ఇందుకు సంబంధించిన మంత్రిగారు ఆ రోడ్లలో కారు

వెళ్ళగలదో లేదో, రోడ్డు బాగున్నదో లేదో రాళ్లు వేసారో లేదో చూడాలి. ఫిబ్రవరి వరకు మనజాతకాలు బాగుంటాయి. తరువాత ప్రజలముందుకు వెడుతాము. వస్తాం అనుకుంటే లాభంలేదు. ఈ విషయం మంత్రిగారు దృష్టికించవలసింది కాదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకరు:— ఈ దినం మీరు అపోజిషన్‌లో ఉండి మాట్లాడుతున్నారు

శ్రీ పి. గున్నయ్య — అపోజిషను వారికి తృప్తి కలిగడానికి మాట్లాడుతున్నాను. silt clearance మాదిరిగా రోడ్లు వేయడమనేది ప్రతి జిల్లాలోను జరుగుతోంది. రోడ్లు వేయడంలో జిల్లా కలెక్టరుగారికి, సబుకలెక్టరుగారికి ముడిపెట్టి రోడ్డు బాగుందో లేదో చూసే ఏర్పాటు చేయాలి. ఇనీసం సబుకలెక్టరు లెవెలులో నైనా చూడాలి తహసీల్దారు లెవలు పనికిరాదు. తహసీల్దారుకూడా ఫారెస్టువాడితో కలుస్తున్నారు ఏవో నాలుగు కావడలు కర్రలు కట్టిస్తే ఊరుకుంటున్నారు. అందుచేత యిలాంటివి రోడ్లు వేయడం విషయంలో సబుకలెక్టరుకో జిల్లా కలెక్టరుకో అప్పచెప్పి ఆ డబ్బు ఖర్చు అయినదో, లేదో రోడ్డు వేశారో లేదో చూడాలి ఎన్నో విషయాలు జరుగుతున్నవి. మా భద్రగిరి డివిజియాలో 11 లక్షల రూపాయలకు రోడ్డు చూపించారు. ఇప్పుడు మూడు సంవత్సరాలవుతుంది, ఒక కానాకూడా యెక్కడ ఉందిరో కంట్రాక్టరు లారీలు రోజూ తిరుగుతూనే ఉన్నాయి, ఎక్కడయినా ఒక మంచి రోడ్డు నల్లమల అడవులలోగాని అనంతగిరి అడవులలోగాని వేసినప్పుడు ఆ డివిజియాకు సంబంధించిన ఎం. ఎల్ ఏ ద్వారాగాని మంత్రిగారి ద్వారాగాని ప్రారంభోత్సవం చేయించడం లేదు. ఫారెస్టు ఆఫీసరు ఏమిచేస్తారంటే అక్కడ లోకల్‌గా కార్యకర్తగా ఉన్న కోయవానిచేత నాలాంటి తెలియని వానిచేత ఓపెన్ చేయించుతున్నారు. కలెక్టరుగారినైనా పిలవరు వారిలో వారే ఓపెన్ చేస్తున్నారు. మనం స్కూలు దగ్గరనుంచి పెద్దవారిచేత ఓపెన్ చేయించుతున్నాము. కాబట్టి ఇనీసం ఎం. ఎల్. ఏ గారిచేతనో లేక పూజ్యులైన మంత్రిగారిచేతనో ఓపెన్ చేయించడానికి యేర్పాట్లు చేస్తే గుట్టు బయటపడుతుందని వినయపూర్వకంగా ప్రార్థిస్తున్నాను ఫారెస్టుకి సంబంధించినంతవరకు కార్పొరేషను ఉన్నది. కొండవారికి సంబంధించిన కార్పొరేషను వారు కొండవారి సరుకును కోమటి కొట్లలో రూపాయికి తీసుకున్న వస్తువును కొండవారి దగ్గరనుంచి అర్ధ రూపాయకు, ఆరణాలకు తీసుకుంటున్నారు. ఇది చాలా అన్యాయం కార్పొరేషను అక్కడ పెట్టినందువల్ల కొండవారికి కావలసిన ఉప్పు, పప్పు కొనడానికి తమ డబ్బును సద్వినియోగం చేయడానికి సులువుగా వీలుంది గాని వారు పండించిన పంటను యేజెన్సీ డివిజియాలో కాజేసుకొని ఆఫీసర్సు గూడుపఠాణివల్ల తహసీల్దారు భద్రగిరి ఏజెన్సీలో కరక్కాయి, బీడిపప్పు, యిప్పపూవు మొదలగు పదార్థాలను బ్లాకు మార్కెట్టుచేసే సాహుకార్లకు అమ్మేస్తున్నారు. రూపాయ విలువచేసేదానిని అర్ధరూపాయకు తీసుకుంటున్నారు. అలాంటివి లేకుండా వారికి న్యాయంకలుగచేయాలని కోరుతున్నాను గౌరవసభ్యులు శ్రీ ఘాట్టం శ్రీరామమూర్తిగారు విశాఖపట్టణంలో వర్షంలేదని అన్నారు. విశాఖపట్టణంలో ఉన్న

అడవిని కొట్టి సముద్రంలో స్టీమర్లలోకి యెక్కించి, షుగరు ఫ్యాక్టరికి వేసేస్తే అక్కడ వర్షం యెలా కురుస్తుందిో మీకు తెలియనిది యేముంది. అడవులు యెక్కడైతే పెచ్చుగా ఉంటాయో ఆ ప్రాంతంలో వర్షంపడుతుంది సస్య శ్యామలంగా పండుతుంది అందుకని అడవులను రక్షించడమే గవర్నమెంటు యొక్క పాలసి. విశాఖపట్టణంలో వర్షం పడకపోవడానికి కారణం అడవి సంపదను అక్కడ ఆఫీసర్లు అన్యాయంచేసి సముద్రప్రాంతానికి తీసుకుని వెళ్లి బ్లాకుమార్కెట్టులో అమ్ముకొన్నందువల్లనే అందువల్లనే అక్కడ వర్షము పడలేదని నేను రూఢిగా చెప్పగలను. దానికి దృష్టాంతం మాజిల్లాలో సాలూరు తాలూకా, పార్వతీపురం తాలూకా, బొబ్బిలి తాలూకా ఉన్నవి అక్కడ ఫారెస్టు ఉంది కాబట్టి వర్షాలు పడుతున్నాయి సస్యశ్యామలంగా పండుతున్నది విశాఖపట్టణమే కరువు అక్కడ ఫారెస్టును వచ్చని ఆకుతో సహా అమ్ముకుంటున్నారు ఇలాంటి అన్యాయం జరుగకుండా ప్రతి జిల్లాలోను కమిటీ యేర్పాటుచేసి ఫారెస్టు డిపార్టమెంటులో ఉన్న కళ్లను అరంగృప్తిని తొలగించాలి. చూస్తుండగానే చేను క్రింద భవనాలకోసమని కొట్టేస్తున్నందువల్ల నష్టంవస్తున్నది అధ్యక్షా అడవులలో మంచి భూములున్నాయి. హరిజనులు, గిరిజనులు పోడు కట్టివేసుకు యిబ్బందులంటున్నారు మూడు నాలుగు సంవత్సరాలు పండించుకొనడానికి యేర్పాట్లు చేయాలంటున్నారు మంచిభూములు కూడా ఫారెస్టు యేరియాస్ క్రింద చేస్తున్నారు. అలా చేయకుండా ఫారెస్టులో ఉన్న మంచి భూమిని అధికోత్పత్తికి వారికి లీజుకు యిచ్చి 10 సంవత్సరాల వరకు కావలసిన మొక్కలు వేసి తరువాత అడవిగా మార్చవచ్చును ఫారెస్టు యేరియాలో అరటి, జూమి పండే అవకాశం ఉంది. అలాంటి భూములను ప్రభుత్వంవారు అక్కడ ఉన్నటువంటి హరిజనులకు గిరిజనులకు యిచ్చి, కావలసిన మదుపు యిచ్చి, లోన్సు యిచ్చి, వారికి కావలసిన పనులు చేయాలని వినయపూర్వకంగా మనవి చేస్తున్నాను. సంగవలస ఫారెస్టులో కొత్తవలస అనే గ్రామం ఉంది అక్కడ పూర్వం 15 యిండ్లు వుండేవి. ఫారెస్టువారి పులిభయంవల్ల, వారి నిర్బంధం వల్ల ఆ 15 యిండ్లవారిలో 10 యిండ్లవారు యెక్కడికి పారిపోయినారో తెలియదు గాని యిప్పుడు అక్కడ 5 యిండ్ల వారే ఉన్నారు అక్కడ 20–30 ఎకరాల మంచి భూమి ఉన్నది. ఇంటి ఒక్కంటికి రెండు యెకరాల చొప్పున యిచ్చి కొత్తవలస గ్రామాన్ని నిలబెట్టవలసినదిగా సబుకలెక్టరుగారికి చెప్పాను. ఫారెస్టు ఆఫీసర్సుకు చెప్పాను. కనీసం ఒక సంవత్సరంనుంచి నివేదిస్తున్నాను. ఇప్పటికి కూడా దానిని వారు పరిశీలించడంలేదు 15 ఎకరాల భూమిని ఆ గ్రామంలోని 5 యిండ్లవారికి యిప్పించి కొత్తవలస గ్రామాన్ని పునరుద్ధరించడానికి ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేయాలని నేను ప్రార్థిస్తూ, యీ అవకాశం యిచ్చిన తమకు కృతజ్ఞతా పూర్వకమైన హృదయపూర్వక ధన్యవాదాలు సమర్పిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి శ్రీరామమూర్తి —అధ్యక్షా, మంత్రిగారు ప్రతిపాదించిన బిల్లును support చేస్తూ కొద్దిపాటి మాటలు మనవిచేయాలని అనుకొంటున్నాను. ఇది చాల ముఖ్యమైన చట్టము. ఇది ఒక పార్టీ, పక్షము అన్న విచక్షణతో సంబంధము

లేకుండా అందరికి సంబంధించిన ఒక సమగ్ర చట్టముగావుందని మనవిచేస్తున్నాను. సామాన్యముగా అడవి సంపద అనేది జాతీయ సంపద అని, దీనిని అభివృద్ధిచేయడము మనదేశ అభివృద్ధి కోసము, సిరిసంపదలకోసము ప్రధానము అనే ముఖ్య సూత్రాన్ని అన్ని దేశాలు, అన్ని పదాలు, అన్ని కాలములలో అంగీకరించిన ప్రధాన విషయమని ఈ సందర్భములో ప్రత్యేకించి చెప్పవలసిన అవసరంలేదు. ఈ బిల్లును చేసినపుడు మన ముందున్న ఒక ప్రధానమైన ఒక జాతీయ విధానము అని మాత్రమే ఈ సందర్భములో జ్ఞాపకము చేస్తున్నాను మనకు Indian Forest Act వుంది. దాని ననుసరించి అది ఒక model act క్రింద అందులోని ప్రధానమైన సూత్రాలను మిళితముచేసిన ఒక ముఖ్యమైన చట్టము క్రిందవున్నపుడు, అందులోవున్న అంశాల ప్రాతికదిగా తీసుకొని బిల్లును రూపొందించాలనే నిర్ణయము అన్ని పక్షాలు కూర్చుని, సెలక్టు కమిటీలో అయితే నేమి లేక ప్రజల మధ్యకుపోయి పబ్లిక్‌ను విచారణచేసి, వారి అభిప్రాయాలు సేకరణచేసినపుడుగాని, అభిప్రాయాలను దృఢపరచుకొనడం, బలపరచుకొవడము, దానిని రెండవ వారికి చెప్పడము జరుగుతూవచ్చినది.

Food and Agricultural organisation రోములోవున్నది. వారు ఒక model forest policy ని తయారుచేయడము జరిగింది. అది దక్షిణ్యంగాని చెకోస్లోవేకియాకుగాని పరమైన రాజకీయ, రంగు అభిప్రాయము, పదానికిచెందిన ప్రభుత్వము పరిపాలనచేసే పరిస్థితి కానివ్వండి, అందరూ ఆమోదించిన, అంగీకరించిన ప్రధానమైన ఆంతర్జాతీయ సూత్రాలను forest policy లో వారు ఇమిడ్చడము జరిగింది. అందులో కలవడము జరిగింది అవే అన్ని ప్రాంతాలు universal applicationకు అవసరమని నిర్ణయము తీసుకొని ఏర్పాటుచేశారు. ఏ Food and Agricultural organisation రోములోవుందో, అంతర్జాతీయముగా అమలుచేయడానికి అది విశ్వజనీనమైన ప్రధాన సూత్రాన్ని అందించి, అన్ని దేశాలకు వారు మార్గదర్శకులయ్యారు దానిని ఆధారము చేసుకొన్న Indian Forestకు సంబంధించి వారు సూచించిన ముఖ్య సూత్రాలను ప్రాతిపదికగాచేసుకొన్న చట్టము మాత్రమే ఇది అని ముందుగా జ్ఞాపకముచేసుకోవలసిన అవసరము వుంటుంది. అడవులు పెంచడం అనేది, అడవులు అభివృద్ధిచేయడమనేది. అడవి సంపద దేశముయొక్క సంపద అనేది ప్రధాన సూత్రము కాబట్టి వున్న అడవులు పోకూడదు లేనిచోట పిలైన జాగాలో సాధ్యమైనంత త్వరలో పెంచడానికి ప్రయత్నముచేయాలి. దీనికి అవరోధము, ఆటంకము కల్పించిన శక్తులను తొలగించడానికి అవసరమైనపుడు గట్టి చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వానికి అధికారము వుండాలి అనేరకముగా రూపొందించబడినది.

ఇది చాల ముఖ్య చట్టముగా భావిస్తూ అనేక ప్రాంతాలలో సంచారము చేసి, వివిధ వర్గాల, పక్షాల దగ్గరకు పోయినపుడు-కొండజాతివారుగాని, కలప వ్యాపారస్థులుగాని అందరిని సంప్రతించి వారి అభిప్రాయాలు తీసుకుని మొత్తము దేశానికి మంచిదైన మార్గములో రూపొందించబడిన చట్టమని మనవిచేస్తున్నాను.

ఏదైనా భూమిని ప్రభుత్వము ఫారెస్టు క్రింద నిర్ణయము చేయవచ్చు. దాన్ని గురించి వాదవివాదాలు జరిగినవి చర్చలు జరిగినవి ఏదైనా భూమి ఫారెస్టు చేయవచ్చును. ప్రస్తుతము ఫారెస్టులో చేర్చబడని భూమి వుంది నిజమే ఈ భూమిని ఫారెస్టులో చేరుస్తూ జి.ఓ ను జారీచేయడం జరిగింది. పూర్వము అనేక ఆర్డినెన్సులు ప్రకటనలుచేయడం జరిగింది. కాని నిజానికి అందులో వేలమంది కుటుంబీకులు వ్యవసాయము చేస్తున్నారు వారి కుటుంబాలు నివాసము వుంటున్నవి వారిమాట ఏమిటి వారిని ఏరకముగా తప్పించాలి. ఫారెస్టు విస్తీర్ణమును పెంచాలని అనుకొన్నపుడు, అదనముగా కొత్త ప్రాంతము ఫారెస్టులో చేర్చాలని అనుకొన్నపుడు ఏభూమి చేర్చాలి, ఏరకముగా చేర్చాలి అనేవి ప్రధానవిషయాలు అయినవి ఫారెస్టు అభివృద్ధి కావాలన్నపుడు, విస్తీర్ణము పెరగాలన్నపుడు ప్రభుత్వము చేతిలో వున్న భూమినే పైవారికి వదిలిపెట్టి సట్లయితే, లేని భూమిని ఏరకముగా తీసుకోగలుగుతారు ప్రభుత్వము క్రింద వున్న భూమిని ప్రభుత్వము స్వాధీనము చేసుకొని ఫారెస్టు పెంచవలసిన పూచి ప్రభుత్వముమీద వుంది ప్రభుత్వము స్వాధీనములో లేకపోయినా, అవసరమైతే ఫారెస్టు పెంచేదానికి, ఫారెస్టునుధ్వ కొంత భాగము వ్యవసాయము క్రింద వున్నపుడు, ఆ సాగుదారుకు ఆటంకము కలుగుతుంది కాబట్టి ఆ భూమికి compensation చెల్లించి ఆ భూమిని తీసుకోడానికి అవకాశము వుండాలని ముఖ్య మార్గాలలో రూపొందించడం జరిగింది. పూర్వపు చట్టముప్రకారం ప్రభుత్వ స్వాధీనములో వున్న భూములే ఫారెస్టుక్రింద చేయడానికి వీలుండేది ఇప్పుడు ప్రభుత్వానికి సంబంధించని భూమి, అవసరమైన సందర్భాలలో, రెండవ పక్షానికి ఇబ్బంది కలుగకుండా పరిహారము చెల్లించి, తగిన కారణాలను పురస్కరించుకొని ప్రభుత్వం తీసుకోడానికి కావలసిన మార్పు దీనిలో చేర్చబడినది అనేకమైన కొండగ్రామాలు సమముగా అడవిమధ్య వున్నవి. ఆగ్రామముచుట్టూ అడవి వుంది ఆ అడవికి, గ్రామానికి మధ్య హద్దు కొంత కావాలి మనిషి తిరిగేదానికి పశువులు తిరిగేదానికి అడవికి సంబంధించని చోటు చూపించడానికి భూమి లేదు. సవముగా ఊరి మధ్యనుంచి ఈ హద్దు పోతున్నది ఆ గ్రామ ప్రజలు పరకముగా బ్రతకాలి తెల్లవారితే ఫారెస్టు ఉద్యోగి వచ్చి ఏఅపకారము, అపచారము చేస్తారో అనే భయముతో శాశ్వతముగా మెలగాలి అంటే సాధ్యమయ్యే మాట కాదు. ఆందుచేత మాకు అనిపించినది అనేకమంది పెద్దలు చెప్పిన విషయమే ఇది. గ్రామానికి reasonable distance లో నుంచి ఫారెస్టు హద్దులు తీసుకుని వెళ్లండి. ఆ రకముగా లేకపోతే ఆ గ్రామ ప్రజలు స్వేచ్ఛగా జీవించడము దుస్సాధ్యమవుతుంది. ఇది ఫారెస్టు అని నిర్ణయము చేసినతరువాత ఫారెస్టు హద్దు వేసుకొన్న తరువాత ఎక్కడో ఇంకోగ్రామములో వున్న కొండ జాతివారు ఆ గ్రామమును వదలిపెట్టి ఈ ఫారెస్టు మధ్యకు వచ్చి ఇళ్లు వేసుకొన్న పరిస్థితి వుంది. లేదని చెప్పడములేదు నేను చెప్పే పరిస్థితి అటువంటి కేసులకు సంబంధించినది కాదు. కొన్నివందల సంవత్సరాలనుంచి ఇళ్లు ఏర్పడివున్నవి సమముగా గ్రామము మధ్య నుంచి ఫారెస్టు హద్దు పోతూవుంటుంది. అప్పుడు ఏమి చేయాలి. ఈ సందర్భములో నే ప్రభుత్వము ఆలోచన చేయవలసిన అవసరము వుందని అనుకొంటాను.

ఈ చట్టమువల్ల వారికి నష్టము వస్తుందని అనుకొనడములేదు దీనితోపాటు కొన్ని రూల్సు చేయవలసిన అవసరము వుంటుంది. ఆ చేస్తున్న rules కి కొన్ని guidelines ఏర్పాటు చేయాలి ఏరకమైన పద్ధతులలో ఈ చట్టము అమలు చేయాలనేదానికి సూత్రాలను ఏర్పాటు చేసేటపుడు దానిని స్పష్టపరచి చేయాలి. గ్రామములో వున్న జనాభా ఎంత? అక్కడున్న పశుసంపద ఎంత? ఆ గ్రామము విస్తీర్ణము ఎంత? ఈ పశుగ్రాసానికి కావలసిన విస్తీర్ణము విడిచిపెట్టామా, లేదా విడిచి పెట్టకపోతే ఏరకముగా బ్రతుకుతారు ఈ రకమైన స్థిరమైన సూత్రాలను ముందుంచుకొని దానిని ఖాయం చేయాలి అమలు చేయాలి లేకపోతే నష్టము వస్తుందని ఈ రూపములో మనవిచేస్తున్నాను ఎందరైనవారే ఫారెస్టును అభివృద్ధి చేస్తున్నాము అని చెప్పినందువల్ల ఆ అభివృద్ధి శాలూకు ఫలితాలు బొ. దాలిగప్ప అభివృద్ధి అంటూ నష్టపోతున్న పరిస్థితి వుంటే అది సరియైనవని గాదని మనవి చేస్తున్నాను ఒకప్రక్క అభివృద్ధి వుండాలి రెండవప్రక్క కష్టము లేని పరిస్థితిని ఏర్పాటు చేయాలి గ్రామానికి 2 ఫర్లాంగులో 4 ఫర్లాంగులో దూరములో ఇది forest అని నిర్ణయము చేయాలి ఆమధ్య అయితే కష్టమవుతుంది. జనము మసలడానికి కష్టమవుతుంది. ఒకభూమిని forest క్రింద constitute చేస్తున్నామని ప్రభుత్వము నిర్ణయము చేసేటపుడు ఏభూమి అయినా చేయవచ్చునా? ఎవరి భూమిని అయినా ఫారెస్టుక్రింద చేయవచ్చునా? ఏమి చేసినా మాట్లాడడానికి వీలు లేదా. వారు ఇది అడవిభూమి అంటే అయిపోవలసినదేనా. ఈరకమైన సందేహాలు కల్గిన సందర్భాలు అనేకము వున్నవి. దానికోసము సభాధ్యక్షము ఒక కమిటీని ఏర్పాటు చేసేవారు. అందులో జిల్లాపరిషత్తు చైర్మన్, జిల్లా కలెక్టరు, జిల్లా ఫారెస్టు ఆఫీసరు మరి కొంతమంది ప్రజాప్రతినిధులు వుండేవారు. వారు ఇది forest క్రింద ఏర్పాటు చేయటంసబబా లేదా అది అవసరమా కాదా దానిలో ప్రజలకు వున్న ఇబ్బందులేమిటి, దానివల్ల వారికి కల్గుతున్న కష్టం ఎంత అని అవన్నీ ఆలోచించి చేయగల్గిన పరిస్థితి వుండేది కొన్నిగ్రామాలలో ఎడ్మినిస్ట్రేటివ్ ఇబ్బందులవల్ల అసలు సమావేశాలు జరుగుట లేదు సమావేశాలు జరుగని కమిటీలు ఎందుకు? 60 మందిని తీసేశాం అన్నారు. కమిటీమీద వ్యామోహం వుండి మాట్లాడడం లేదు కాని ఆ స్పిరిట్ వుండాలి. కాని ప్రజల వాణిని వినబడి చిన్నించుకొని, ప్రజల శాలూకు కోర్కెలను గుర్తు పెట్టుకొని, మనస్సులోకి తీసికొని, ప్రజల కష్టనిష్టూరాలను, సదుపాయలను దృష్టిలో పెట్టుకొని అప్పుడు మాత్రమే తుదినిర్ణయం చేయాలని తప్ప లేకపోతే చాలా ఇబ్బంది అవుతుందని, సరైన నిర్ణయం కాదని మనవి చేస్తున్నాను. అంగుదేశ ప్రజా ప్రతినిధులు, వారిశాలూకుగోడు విన్న తరువాతనే forest లో చేర్చటమా మానటమా అనే నిర్ణయంచేయాలి తప్ప యిందుకురకమైన నిర్ణయంచేయటం బాగుండదు. ఈ రకమైన అభిప్రాయాన్ని చట్టం కూడా తృణీకరించిన పరిస్థితి వుందని నేను చెప్పటానికి ప్రయత్నించటంలేదు ఫారెస్టు సెటిల్‌మెంట్ ఆఫీసరు అనే మనిషి ఏదైనా ఒక ప్రతిపాదన తీసుకొన్నప్పుడు వైశ్ పబ్లిసిటి ఇవ్వాలని, ఏదైనా భూమి forest క్రింది ఏర్పాటు చేస్తున్నప్పుడు విపరీతమైన, విశాలమైన ప్రచారం చేసి, అందరి అభిప్రాయాన్ని దృష్టిలో పెట్టుకొన్న తరువాతనే నిర్ణయంచేయాలి

అనేది ఇప్పుడు కొత్తగా చేయబడింది. ఇదివరకు ఇటువంటి క్లాజులేదు. ఇప్పుడు ఈ క్లాజును దీనిలో చేర్చటం జరిగింది ఈ క్లాజున చేర్చటంవల్ల కొంత సదుపాయం వుంటుందను కొంటాను కాని కేవలం చేర్చినంత మాత్రమే సదుపాయం వుంటుందని నా ఉద్దేశం కాదు. ఇది అమలు చేస్తే నే, ఆ spirit ను అమలులో పెడితేనే దాని ప్రయోజనం వుంటుంది. దానిని దృష్టిలో పెట్టుకొని ఫారెస్టు ఉద్యోగస్తులు అమలు చేయటానికి పూనుకోవాలని మనవి చేస్తున్నాను. ఏ భూమి నైనా forest క్రింద చేర్చే అధికారం వారిచేతుల్లో పెట్టారు. ఉన్న ఏ భూమినైనా చేస్తారన్న దృష్టిలో లెకుండా ప్రజల కష్టనిష్టురాలను దృష్టిలో పెట్టుకొని, వారి అభిప్రాయాన్ని తీసుకొని మాత్రమే - వారు చెడుచేస్తున్నారనే మాటరాకుండా నిర్ణయాలు చేయవలసిందని సిబ్బందికి ప్రభుత్వం చెప్పవలసిన అవసరం వుంటుందని మనవి చేస్తున్నాను ఇది forest భూమి అని ఏనాడో declare చేసి వున్నాము. ఆ భూములను జనం సాగుచేసుకొంటే ఆ పొలం నీది, నా స్వంతం అంటే ఏమి జరుగుతుంది? ఇది మీదికాదు, మీ పట్టాకాదు, మీరు బైటకు పొండి అనిచెప్పికల్ గా చెప్పటానికి ప్రభుత్వానికిపూర్తి హక్కువుంది. లీగల్ గా correct అయిన position వుంది. కాని ఈ దేశంలో కొంతమంది వ్యక్తుల స్వాధీనంలో వుండి కొన్ని సంవత్సరాల నుండి ఎన్నో వేల ఎకరాలు సేద్యం వుంటే చట్టంవుంది కాబట్టి ప్రభుత్వం స్వాధీనం చేసుకొంటుందంటే అదిన్యాయమైన మాటేనా? ఈ రెండూ ఆలోచించ వలసిన అవసరం వుంది. మనం forest అభివృద్ధి కావాలనుకొన్నప్పుడు, అడవి ఏరియాను పెంచాలనుకొంటున్నప్పుడు మన చేతి క్రింద వున్న భూమి వదులు కొంటే మనకిక భూమి ఎక్కడున్నించివస్తుంది? ఇవన్నీ ఆలోచించటానికి ఒక కమీషన్ను ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది ఎన్ని సంవత్సరాల నుంచి సాగుచేస్తున్నా వారిని పొండని నిర్దాక్షిణ్యంగా ఖరి ఆచరించకూడదు. ఒక వేళ ఫారెస్ట్ ఎక్స్టెన్షన్కు అది అవసరం అనుకొన్నప్పుడు రిహాబిలిటేట్ చేయవలసిన పూచి చట్టరీత్యాలేకపోయినా నైతికంగా ఈ బాధ్యత ప్రభుత్వం మీద వుంది కాబట్టి దానిని దృష్టిలో పెట్టుకొని అమలు చేయాలని కోరుతున్నాను. వారి నందరిని వెళ్ళకొట్టుతారని నేను ఆరోపించటం లేదు. అది సాధ్యమయ్యే మాట కూడా కాదు. కాని అది క్రమేపీ క్రమేపీ చేసేపని. కాని అలా చేసేటప్పుడు రిహాబిలిటేట్ చేశామనే బాధ్యతతీసుకోకుండావుంటే ఒకవైపు జాతీయసంపద పెంచుతున్నారు, అడవులను పెంచుతున్నాము అని అన్నప్పటికీ రెండో ప్రక్క బ్రతుకుతున్న మనిషిని కళ్ళారా చూస్తూనే తిండిలేని పరిస్థితిలో మాలపారేసే పరిస్థితి వుంటుంది. కనుక ఇవన్నీ ఆలోచించి చట్ట బద్ధమైన నిర్ణయాలు, సీయ మాలను దానిలో ఏర్పాటు చేయాలని మాత్రమే నేనుకోరుతున్నాను. ఈ రోజు ప్రధానంగా గ్రామాలలో కొండజాతి ప్రజలకు ఇబ్బందికల్గని రీతిగా అడవి సరిహద్దులో గ్రామానికి reasonable distance లో వుంటారు. వారు తర తరాలుగా ఏ భూమి మీద బ్రతుకు తున్నారో ఆ భూమి నుండి మీరు చెడి యింకో చోటికి పొండి అనే పరిస్థితి కాకుండా హ్యుమన్ ఎప్రోచ్లో ఈ ప్రాబ్లెమ్ను సాల్వ్ చేయవలసిందని కోరుతున్నాను.

గున్నయ్య గారు కరప్షన్ గురించి మాట్లాడారు. కరప్షన్ ఎక్కడవున్నప్పటికీ ఏ రూపంలో వున్నప్పటికీ ఖండించవలసిందే. పోయెట్లు చేయటానికి కావలసిన చర్యలు తీసికోవలసిందే, ఇది మొదటి చర్య, కాని ఇక్కడ నిర్ణయించటం ఎవరికైనా కష్టం. విశాలమైన వందల ఎకరాల అడవి మనిషి తిరగలేని ప్రాంతం పట్టపగలే చూడలేని పరిస్థితుల్లో కొంతమంది సేవకులు తీసుకుపోవటం జరుగుతుంది. అక్కడ లుటుక్కులుటకు మంటు అట్టడుగుమనిషి పుంటాడు. అతను ఏరకంగా నిరోధించగల్గుతాడు ? నిర్బంధించగలుగుతాడు ? ఎలా అరికట్టగల్గుతాడు? సిబ్బందిని పెంచాలన్నప్పుడు ఎంత మందిని పెంచగల్గుతాము? సైన్యం మాదిరి పెంచుతామా అన్నదికూడా ఆలోచించాలి. ఈ రెంటికి మధ్యపద్ధతి చూడాలి. దానిగురించి ప్రభుత్వం ఆలోచించాలి. ఫారెస్టు ఉద్యోగస్థులు వారిలో కలసిపోకుండా చర్యలు తీసుకోవాలి ఈ విషయంలో గున్నయ్యగారి పాయింటును నేను సమర్థిస్తున్నాను. ఎవరైనా దొంగతనంగా కలప కోసుకొని పోతుంటే ఏమి చేయాలి అన్నప్పుడు దానిలో రకరకాల అభిప్రాయాలు వున్నాయి. సరకు పట్టుకు పోతున్న వారిని పట్టుకొన్నప్పుడు వారిపై చర్యతీసికోవడానికి ఎవరికి అక్కర ఇవ్వాలి. ఎక్కడో జిల్లాలో వుండే జిల్లా ఆఫీసరుకు ఇవ్వాలా ? తాలూకాలో వుండే రేంజ్ ఆఫీసరుకు ఇవ్వాలా? హైదరాబాదులో వుండే పెద్ద ఉద్యోగస్తునికి ఇవ్వాలా లేక అక్కడవుండే ఫారస్టు గార్డుకు ఇవ్వాలా. అక్కడ వున్న ఫారెస్ట్‌గార్డుకి ఇవ్వకపోతే ఎలాఅరికట్ట గలడు? ఇస్తే వీడికి ఇంత పెద్ద పవర్ ఇస్తే ఎలా? అనుకొని జిల్లా అధికారికి ఇస్తే అతని నుడి అరెస్టు చేయమని order వచ్చేంత వరకు ఎలా పట్టుకొనివుంచాలి? అది సాధ్యమయ్యేదేనా అసి ఆలోచించాలి. దానిలో తర్జన భర్జనలు పడకుండా చేసినచెడ్డ ఇక చేయకుండా, జరిగిన చెడు ఇక జరగకుండా వుండే పరిస్థితి కల్పించటానికి తక్షణం అక్కడ వుండే మనిషికి ఆ అధికారం ఇవ్వాలి. ఎక్కడో వుండే అధికారులకు ఇస్తే ప్రయోజనం లేదు. అరెస్టు చేయవచ్చునని దానిలోవున్న దానిలోకూడా కారిన్యం వద్దు. సంసార పక్షంగా పోవాలి. కష్ట సుఖాలు చూసుకోవాలి బండి పోతూ వుంటుంది అందులో స్మగుల్డ్ గుడ్సువున్నాయి కాబట్టి సీజ్ చేయటం, కాన్‌ఫిక్వేట్ చేయటం జరుగుతుంది. బండ్లు పోయి ఎద్దు పోయి వాని బ్రతుకు పోయేది వుంది, ఈ రకంగా వద్దు అందుచేత దానినిఖురించి వాదన చేయటం జరిగింది. దానిని అంగీకరించటం కూడా జరిగింది. ఏమి అయినా బండి దొరికినట్లయితే చర్య తీసుకోండి. కాని బండినిమాత్రం వదిలిపెట్టండి. ఏమి అయినా పశువులు దొరికినట్లయితే చర్య తీసుకోండి. పశువులనుమాత్రం వదిలిపెట్టండి. ఇంకా లారీగాని, ట్రక్కుగాని దొరికితే లేక, machine మీద తీసుకుపోయే వాహనం దొరికితే, దానినిమాత్రం వదిలిపెట్టకండి. దానిని confiscate చేయవలసిందే. డబ్బు ఉన్న మనిషిఅయితే సరే పట్టుకోండి. వ్యాపారస్థుడు, లతాధికారి వ్యాపార దృష్టితో అదే పనిగా చేస్తున్నటువంటి పని అది. ఎవడో పొలంకోసం, కడుపుకోసం, ఏదో పొయ్యిలో పుల్లకోసం బండిమీద తీసుకుపోయేదానినిమాత్రం పూర్తిగా confiscate చేయవద్దు. వానిని కొంచెం ఉదారంగా చూడండి. పెద్దవాడికి పెద్దశిక్ష, చిన్నవాడికి

చిన్నశిక్ష. ఈ పద్ధతిలో మీరు చూడవలసిన అవసరం ఉంది. దీనినికూడా ప్రభుత్వం అంగీకరించడం జరిగింది అటువంటి సూత్రాన్నే ఇందులో ఇమిడ్చటం జరిగింది. అందుచేత ఈ సూత్రాన్ని కాదని, లోపం చేయవద్దని మనవి. ఇది అమలు చేయవలసిన పట్టుదల, దీక్ష మన శాలూకు కోరిక. ఏ అభిప్రాయంతో ఈ చట్టం చేయబడిందో, ఆ అభిప్రాయంతోటే దీన్ని అమలుచేయవలసిన అవసరం ఉంది. పూర్వం ఏది అయినా compound చేసేటప్పుడు, ఏది అయినా కానీ జరిగేటప్పుడు, ఏదిఅయినా case ఉపసంహరించుకోవాలనుకొన్నప్పుడు మీరు penalty వేయాలంటే ఎంత అయినా వేయవచ్చు ఏదిఅయినా వస్తువు దొరికినప్పుడు 5 రెట్లు, 20 రెట్లు ఎంతఅయినా వేయవచ్చు విలువకి మించి ఎంత అయినా వేయవచ్చు. ఇంత అంత అని లెక్కలేదు 100 రెట్లు కూడా వేయవచ్చు. ఉద్యోగస్తులకు unlimited powers ఉన్నాయి కాని యిప్పుడు మీ చేతిలో unlimited powers లో పెట్టడానికి వీలులేదు 50 రూపాయలు విలువ అయితే, లక్ష రూపాయలువేస్తే అర్థం ఉందా? అందుకని 5 రెట్లు penalty కంటె ఎక్కువ విధించడానికి వీలులేదని నిషేధం పెట్టటం జరిగింది. అందుచేత శిక్ష వేసేటప్పుడు అందుకు ఒక limit వుంది రెండవ ప్రక్కనుంచి ఒక firmness వుంది. మూడవ ప్రక్కనుంచి ఒక detterent క్రింద act చేయాలి. ఈ మూడింటిని combine చేస్తున్నటువంటి సూత్రాన్ని ఇందులో పెట్టటం జరిగింది. ఇది అతిముఖ్యమైన విషయమని మనవిచేస్తున్నాను అదీగాక ఇంకో ప్రధానమైనటువంటి విషయాన్ని దృష్టిలో పెట్టుకొని మనవిచేస్తున్నాను ఇది forest కు సంబంధించిన చట్టం. పాశ్చికమైనటువంటి చట్టం కాదు. ఏ ఒకరి స్వార్థ ప్రయోజనాలకు సంబంధించిన చట్టంకాదు. మొత్తం జాతీయ సంపదను అభివృద్ధిచేసే చట్టం మనకు వానలు పడాలన్నా, వర్షాలు కావాలన్నా అడవుల సంపద పెరగాలి Sandal wood పెంచటంద్వారా, విదేశీమారక ద్రవ్యాన్ని ఆర్జించవచ్చు. ఇది చాలా ప్రధానమైనటువంటిది. ఇందులో ఇంకో విషయం ఉంది. ఈ పని చేస్తున్నప్పుడు ప్రత్యేకించి co-operative లు కూడా పెట్టాలని, మా మిత్రులు కాళ్ళ అప్పల నాయుడుగారు ఒక memorandum కూడా ఇవ్వటం జరిగింది. ఆయన మంత్రిగారికి కొన్ని మాసాల క్రిందటనే దాఖలు చేశాడు. ఏది అయినా ఒక గ్రామానికి అనుకొని ఉన్నటువంటి చిన్న అడవి ప్రాంతం. మీరు coup లకి ఇస్తున్నారు. లేకపోతే కంట్రాక్టర్లు వేలం పాడుతున్నారు. Marketing Society వంటి పంచాయితీ ఉన్నట్లయితే, ప్రజలనే సక్రమంగా నిర్వహించబడుతున్న ప్రజాహిత సంస్థల వారికి 4, 5 సంవత్సరాలు average rental కి ఎందుకు ఇవ్వరాదని అడగటం జరిగింది. దీన్ని గురించికూడా ఆలోచన చేయాలని మనవి చేస్తున్నాను. Private Contractors 2, 3 కలసి ఈ విలువను పెంచటమో, లేక తగ్గించటమో చేయటం జరుగుతోంది. వ్యాపారస్థుల చేతుల్లో ఈ అడవి సంపదను పెట్టకుండా, ప్రజాహిత సంస్థ చేతుల్లో పెట్టడానికి ఎందుకు ప్రయత్నం చేయకూడదని co-operative ఏది అయినా ముందుకు వచ్చినట్లయితే, average rental basis మీద ఎందుకు అప్పగించకూడదని అడుగుతున్నాను. అందుచేత దీన్ని అందరూ

గమనించవలసి ఉంది. ఈ అడవి అనేది ఎక్కడో కొండమీద ఉండేది కాదు. ప్రతి గ్రామంలోను ఉండేది. వీలు అయిన చోటల్లా చెట్లు వేయండి పెరిగిన ప్రతి చెట్లు దేశానికి ఒక కల్పతరువుగా మారుతుందని department వారు వారి కరపత్రంలో పేర్కొన్నారు. అందుచేత ఈ తత్వాన్ని ప్రబోధం చేసేందుకు ప్రతి పంచాయితీ పూనుకోవాలి ఒక్క డిపార్టుమెంటు, ప్రభుత్వం దీన్ని సాధించలేవు. సమితులు, పరిషత్తులుకూడా అడవి సంపదను పెంచటంకోసం పూనుకోవాలి. వీరంతా సహకరించవలసిన అవసరం ఉంది. ఈ ప్రధానం అయినటువంటి విషయాన్ని మంత్రిగారు దృష్టిలో పెట్టుకోవాలని, అక్కడ నివసించే కొండ ప్రజలకు ఇబ్బంది కల్పించరని, అందరి అవసరాలకు అనువుగా ఈ అటవీ సంపద అభివృద్ధి కావాలని కోరుతున్నాను. ఈ అడవినుంచి 2, 3 సంవత్సరములనుండి వస్తున్నటువంటి ఆదాయం ఎంత? 10 సంవత్సరములు నుంచి వచ్చిన ఆదాయం ఎంత? ఈ సంవత్సరం ఆదాయం తగ్గిందా? దీనిపైన ఖర్చు ఎంత? ఆదాయం ఎంత? ఈ లెక్కలన్నీ ఎక్కడ ఉన్నాయి? అందుచేత ఈ అటవీ సంపద సంవత్సరం, సంవత్సరం ఏ మేరకు పెరిగింది అన్నప్పుడు—విస్తీర్ణం అయితే పెరిగింది. అట్లాగే ఆదాయం పెరగడానికి సరిఅయిన చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. సంపద పెరిగింది అంటే—ఆదాయం పెరిగిందని అర్థంకాదు ఎంతో ఓపికతో అన్ని ప్రాంతాలు తిరిగి, దీనిని rehabilitate చేయడానికి ప్రయత్నం చేసినందుకు—సమగ్రమైన చట్టం రూపొందించినందుకు—మంత్రిగారిని అభినందిస్తూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ వి. వి. కృష్ణంరాజబహదూర్ (తుని) :— అధ్యక్షా, ఇప్పుడు సభా వేదిక మీద ప్రభుత్వం సమర్పించినటు వంటి సమగ్రమైనటు వంటి Forest Bill విషయంలో కొన్ని విషయాలు తమ ద్వారా ప్రభుత్వానికి మనవి చేయాలని అను కొంటున్నాను, ఇంతవరకు నా ముందు మాట్లాడిన శ్రీ రామమూర్తి మొదలగు వారు చాలా మాట్లాడారు. ఈ బిల్లు, ఇప్పుడు ఈ రూపంలో వచ్చిందంటే, ఇందు గురించి, ప్రాచీనంగా అటవీ సంపద గురించి — మన దేశానికి ప్రధానం అయినటువంటి ఆశయాన్ని దృక్పథంలో పెట్టుకొని వర్తమానంలో అడవి యొక్క పరిస్థితి భవిషత్తులో ఈ అడవి సంపద ఏ విధంగా పెంచాలి, తద్వారా దేశానికి ఉండే అటవీ సంపదేగాకుండా వర్షా పాతం తద్వారా వ్యవసాయ రంగంలో దానివల్ల ఉండే ఉపయోగాలు—దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తప్పని సరిగా ఈ అడవిని పెంచేందుకు సమగ్రమైన బిల్లును చేయటం జరిగింది. సాధారణంగా ఏ దేశానికి అయినా, అడవి అనేది 1/3rd of the area ఉంటుంది అప్పుడు దేశంలో నక్రమంగా వర్షాలు పడి, వ్యవసాయానికి అను కూలంగా ఉంటుంది. అటవీ సంపద దేశంలో పునరాభివృద్ధి కోసం, అనేక కట్టడాలకు ప్రధానం అయినటువంటి సంపద అనే ఉద్దేశ్యంతోనే—ప్రభుత్వం ఎంతో శ్రద్ధతో వేరు వేరు ప్రాంతాలకు వెళ్లి అక్కడ ఉండే ప్రాంతీయ దృక్పథాన్ని దృష్టిలో పెట్టుకొని దీన్ని చేయటం జరిగింది. ఇప్పుడు నేను చెప్పదలచింది ఏమిటంటే — ఎప్పుడో జమీందారీ ప్రాంతంలో ఉన్నటువంటి అడవిని—జమీందారీ abolition దృష్ట్యా ఇది

చేయటం అవసరం ఇది వరకు ఉన్నటు వంటి—ప్రభుత్వం యొక్క అడివిని బ్రిటిష్ వారి కాలంలో కూడా—Reserved Forest and unreserved Forest అని వర్గాటు చేయటం జరిగింది దానిలో వ్యత్యాసాలు తగాదాలు ఉండవు. కాని వర్తమానంలో ఎప్పుడు అయితే ఈ జమీందారి విధానం ప్రభుత్వ పరం అయిందో—జమీందారీ పరిపాలన ఉన్నప్పుడు కూడా ఏది అయినా అడవికి, కొండ ప్రక్కన ఉండే గ్రామాలు ఉన్నప్పుడు, ఆ గ్రామాల సౌకర్యార్థం, కొండలు, మెట్టలు ఉండి, మంచి చెట్లు పెరగకుండా తుప్పలతో ఉన్నప్పుడు దానిని unreservedగాఉంచి ఆ గ్రామ ప్రజల ఉపయోగార్థం విడిచి పెట్టటం జరిగింది కాని ఎప్పుడైతే Take over అయిపోయిందో, as a wholeగా Reserve Forestగా declare చేయటం జరిగింది దీనిని ప్రభుత్వ దృష్టికి అనేక పార్లు తీసుకువచ్చాం, అడవికి దగ్గరగా ఉండే గ్రామాలను ఒక beet areaని declare చేసి ఆ area ఆ గ్రామ ప్రజలకు నిత్యకృత్యంగా ఉండేట్లు విడిచి పెట్టవలసిందని పదే పదే ప్రభుత్వాన్ని కోరటం జరిగింది. అంతేగాకుండా, పూర్వం జమీందారీ areaలో ఉన్నప్పుడు, పశు గ్రాసం క్రిందనేగాకుండా, వ్యవసాయానికి ఉపయోగించే పరికరాలకు, రైతుకు పచ్చి రొట్ట, చిన్న చిన్న బరిసెలు, కంచె వగైరాలు తెచ్చ కొవటం జరుగుతూ ఉండేది ఎప్పుడు అయితే అది ప్రభుత్వ పరం అయిందో, దానికి ఖచ్చితమైన వర్గాటు చేస్తూ, అటువంటి సదవకాశాలు రైతుకు లేకుండా చేశారు సాధారణంగా, కొండ అడివి ప్రాంతాల్లో ఉండే రైతులు, బీద రైతులు అయి ఉంటారు. వారు మెట్ట భూమిని సాగు చేసుకొంటూ, దానినే జీవనాధారంగా చేసుక బ్రతికేవారు వాళ్ల సౌకర్యార్థం జమీందారులు కొన్ని కొన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు, వీరో వ్యవసాయానికి ఉపయోగించేనాగలి వగైరాలు తెచ్చుకోడానికి, పచ్చి రొట్ట తెచ్చుకొని, పశువులను మేపుకోడానికి అవకాశం ఇచ్చేవారు. ఎందు చేతనంటే, దిగువన ఉండే పట్టణ ప్రాంతాల్లో, ఇతర delta areaలోను, మధ్య తీరంలోను సారవంతమైన భూములు ఉండే రైతులకు, వీరికి, కొన్ని తేడాలు ఉన్నాయి కాబట్టి, వారికి ఆ సౌకర్యం ఏర్పాటు చేయటం జరిగింది.

ఇప్పుడు మనవి చేసేది ఏమిటంటే ప్రత్యేకంగా జమీందారీ ఏరియాలో వుండేటటువంటి గ్రామాలు తప్పని సరిగా దగ్గరగా వుంటాయి. ఊరికి దగ్గరగా కొండ వుంటే దానికి ఊరకొండ అని చెపుతూ వుంటారు. ఇదే స్థితిలో చాలా చోట్ల వున్నాయి. అయితే నేను మనవి చేసేది, class one forest area వుంది, చింత వల్లి Seeleru లాంటివి తీసుకొండి మెఖాసా ప్రాంతాలలో బ్రహ్మాండమైన చెట్లను నరికేయడం, కాల్చడం జరుగుతోంది. పోడు cultivation చేసుకోవడం జరుగుతోంది. ఇలాంటి చోట్ల అడవులు పెంచితే అటవీ సంపద పెరగడం. తద్వారా వర్షపాతానికి అవకాశాలు కల్గివుంటాయి Trunk road ప్రక్కన వున్నతుని, పిఠాపురం estate వుంది కోస్టల్ ఏరియా, సముద్రానికి 10, 15 మైళ్ళ దూరంలో వుంటుంది సముద్రం దగ్గర వుంటే చాలా చోట్ల పెద్ద అడవులు పెరగవు. పెద్ద పెద్ద తుప్పలు వుంటాయి అట్లాగే ప్రతి గ్రామానికి ఒక కొండ, గుట్ట తుప్ప వుంటూనే వుంటాయి. అది

పెద్ద ఫారెస్టు కాదు. ఆలాంటి ప్రాంతాన్ని un-reserved forest పెట్టుతుంటే ప్రజానీకానికి ఎట్టి సౌకర్యము వుండదు. పిఠాపురం forest area నాకు తెలుసు. సముద్రప్రాంతంలో మహారాజుల కాలములో చిన్న అడవులు పెంచడం జరిగింది చిన్నపురి తేనె-తేనెలో చాలా ప్రసక్తమైనది. తేనెకు పనికి వచ్చే ఉద్దేశ్యంతో వారు అటువంటి అడవులను పెంచారు ఫారెస్టు ఏరియా అయినా దాన్ని కోనా ఫారెస్టు area అన్నారు. అక్కడ వున్న ఇసుక దిబ్బలు దీన్ని ఫారెస్టు క్రింద డిక్లేరు చేస్తే అక్కడ వుండేటటువంటి ప్రజానీకం బాధపడతారు అది చాలా అన్యాయం అది ప్రభుత్వ దృష్టిలో వుండి ఎక్కడైతే సుంపి ప్రకృతి వుంటుందో అక్కడ ప్రకృతి పెరుగుతుంది. అక్కడే వర్షాలు కురుస్తాయి. ఆ విషయం ప్రకృతి చూపిస్తుంది ఎక్కడైతే పెద్ద వృక్షాలు పెరుగుతాయో అక్కడ class one forest వుంటుంది. అటువంటి class one forest వల్ల దేశసంపద చేకూరడం జరుగుతుంది. చిన్న చిన్న మెట్టలు, గుప్పలు, తుప్పలు వుంటే అది ప్రకృతికాదు, వికృతి ఔతుంది. అటువంటి చోట్ల ఉన్నటువంటి forest ను రిజర్వు చేస్తే ప్రజానీకం యిబ్బందులు పడుతుందని ప్రభుత్వం గుర్తించ వలసిన విషయం. ప్రత్యేకంగా ఎందుకోసం చెప్పానంటే పక్కా జమీందారు ఏరియాలో ఉన్నటువంటి ఫారెస్టును అమూలాగ్రంగా అంతా కలిపి రిజర్వు ఫారెస్టు అని చెప్పడం చాలా అన్యాయం కనుక, ప్రభుత్వం ఈ విషయాలు దృష్టిలో పెట్టుకొని జమీందారు area లో వుండే కోస్టల్ area లో వుండేటటువంటి వాటిని తప్పని సరిగా un-reserved forest అని చెప్పి అట్లా చెయ్యడం అవసరం ఆ ప్రాంతంలో వుండే రైతులకు అనాదిగా వుంటూ వుండిన హక్కులకు భంగం కల్పించడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చెయ్యకూడదని వాళ్ళకోసం కోరడానికి మాత్రమే చెపుతున్నాను ఇక శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. సుబ్బారెడ్డి.— అధ్యక్షా! ఫారెస్టు మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లును హృదయ పూర్వకంగా సమర్థిస్తూ అటవీ సంపద ఈ దేశానికి, వ్యవసాయానికికాదు, సర్వ విధాల వుండతగిన విషయం దానికి ఒక ప్రభుత్వమేకాదు ఫారెస్టు అధికారులు ప్రజలు అందరూ కాపాడాలని మనవి చేస్తూ కొన్ని అంశాలు మాత్రం మంత్రిగారికి, ప్రభుత్వ దృష్టికి, తమ ద్వారా తెలియజేస్తున్నాను. మహాశయా! ఇదివరలో దేశంతో ఎక్కువ ఫారెస్టు వుంటూ వచ్చింది. రానురాను అవుసరాల ఎక్కువ అవడంవల్ల వ్యవసాయ పనులు ఎక్కువ అవడంవల్ల ప్రజలు ఎక్కువ అవడంవల్ల ఫారెస్టు చాలా తీయిస్తోంది. తీయించడంలో సద్వినియోగమా, దుర్వినియోగమా అన్న విషయం వస్తే వాస్తవంగా చూస్తే ఫారెస్టు వినియోగంలో సద్వినియోగం కాదు కొంత దుర్వినియోగం కూడా సాగుతోంది. గొప్ప దొంగతనం పెద్ద అధికారులు చెయ్యడానికి వీలు వుంటుంది. చిన్న అధికారులు చిన్న చిన్న గ్రామాలలో వుండే రైతులు మాత్రం చిన్న దొంగతనాలు చెయ్యడం జరుగుతూ వుంటుంది. అలా చిన్న దొంగతనాలు చిన్న అధికారులు చేసిన సందర్భంలో అది న్యాయంగా అవుసరం వుంది కాబట్టి దాన్ని ఎవరూ ఆపడానికి సాధ్యం కాదు. Un-reserved వున్నటువంటి forests ను reserved గా మార్చడం కొన్నిచోట్ల మాత్రమే అవుసరంగా వుంది.

un-reserved అయినటువంటి పెద్ద forest లుగా వుంటే ఫారెస్టులలో, బొగ్గులు కట్టెలు అక్కడ స్థానికంగా వుండి పలుకుబడి వుండే అధికారులకు పెద్ద రైతులకు వినియోగిస్తూ వుంటాయి. వారే వినియోగించుకుంటున్నారు. కొన్నిచోట్ల అది అవుసరం. కానీ, ఉదాహరణకు, మా ప్రాంతం విషయం మంత్రిగారు జ్ఞాపకం వుంచుకోవడం అవుసరం బద్వేలు– పరిసరాలలో ఉర్లకొండ వుంది. అది పది పంచాయితీలు కలిగి, 40 వేల జనాభా గలిగిన వ్యవసాయ ప్రాంతం. ఉర్లకొండ పెద్దవృక్షాలతో కూడిన, సంపద అధికంగా గలది కాదు. సామాన్యమైన, చిన్న చిన్న చెట్లు వగైరాలు వున్నాయి యింతవరకు Un-reserved గా వుంటున్నది దాన్ని Reserved చెయ్యడంవల్ల గ్రామాల సమీపమునకు వచ్చింది. పశువులు పోవడానికి, కంప అది తెచ్చుకోడానికి యిబ్బందికరంగా వుంది. రాళ్ళు తెచ్చుకొంటూవుంటే నిష్కారణంగా 150 రూపాయలు వసూలుచేశారు. అడవి సమీపంలో తుపాకి పుచ్చుకొని పోతూ వుంటే రు. 150/– లు తీసుకొన్నారు– అది గవర్నమెంటుకు వచ్చిందో ఎవరికి వచ్చిందో నాకు తెలియదు ఇట్లా జరుగుతున్నాయి. అటువంటి దారుణాలు జరుగుతున్నాయి. ఉర్లకొండ పరిసర ప్రాంతాలకు తప్పనిసరిగా మంత్రిగారు వచ్చి చూడాలి. బద్వేలు రోడ్డు సమీపంలోనే వుంది రోడ్డుమీదనుంచి చూచినా వారికి అర్థం కౌతుంది. ఈ ఫారెస్టు unreserved గా వుంటూవుండేదాన్ని reserved గా చేశారు. కావున unreserved గా వున్నదాన్ని reserved గా మార్చ వద్దని మనవి చేస్తున్నాను. అడవులను రిజర్వు పేరుతో సారవంతమైన భూములు వ్యవసాయానికి ఉపయోగించకుండా అట్లాగే వున్నాయి ఈ సారవంతమైన భూములను ఎవరైనా సాగుచేసుకునేట్లు తే ఆహారోత్పత్తికి ఉపయోగపడేట్లు వీలు కల్పించాలని నేను వారి దృష్టికి తీసుకువస్తూ మనవి చేస్తున్నాను మహాశయా ! లంకమల్లు అనే ఒక కొండ వుంది. ఆ కొండలో లంక మల్లేశ్వరుని దేవాలయం వుంది. ఈ దేవాలయానికి రెండు మూడు జిల్లాలనుంచి యాత్రికులు వస్తారు. దీనికి రాజీ ఖాయివద్దనుంచి కొంపవరకు రోడ్డు ఫారెస్టురోడ్డు మాత్రం వుంది. ఆ ఫారెస్టు రోడ్డుకు సరిగా డబ్బు యివ్వనందున ఆరోడ్డుకూడా ఉపయోగంలోకి లేకుండా పోయింది. అది వాస్తవంగా ఫారెస్టు అధికారులకు యిబ్బందే. ఆ రోడ్డును లంక మల్లేశ్వరుని దేవాలయం వరకు ఆ రోడ్డును పొడిగించడం చాలా అవుసరం. అందువల్ల ఫారెస్టు సంపద పెంచడానికి వీలౌతుంది కాబట్టి అది చెయ్యవలసిన అవుసరం వుందని మనవి చేస్తున్నాను. ఈ ఫారెస్టులను un-reserved గా వున్నటువంటివాటిని reserved చెయ్యడంలో వున్నటువంటి యిబ్బందులను శ్రీ గున్నయ్యగారు చెప్పారు. శ్రీ రామమూర్తిగారు ఎన్నో విషయాలు చెప్పారు శ్రీరాజుగారుకూడా చాలా విషయాలు చెప్పారు కూడా.

కాబట్టి, ఈ మధ్యను 5,000 మంది సంతకాలు చేసి నాచేతికి రెండు కాపీలుగా ఇస్తే నేను కలెక్టరుకు, అక్కడ Forest Special Officer కు కూడా అంద జేశాను. ఇంతవరకు పరిశోధన జరిగినట్లు లేదు. అది వాస్తవంగా పరిశోధన జరిపి నేను చెప్పింది న్యాయమని తోస్తే మంత్రిగారు దానిని మార్చవలసిందని మనవి చేస్తూ, Forest ను పెంచడంలో సర్వవిధాలా అందరు తోడ్పడాలని

మనవి చేస్తున్నాను, forest అధికారులు ముఖ్యంగా పెద్ద అధికారులు హృదయ పూర్వకంగా ఆదృష్టి పెట్టుకొని చేస్తేగాని forest సంపద క్రమంగా ఉన్నది పోకుండా వేసేదారికి వీలులేని పరిస్థితి ఉంటున్నది కాబట్టి ఈ విషయాలు మాత్రం మంత్రిగారు దృష్టిలో పెట్టుకొని ఆవిధంగా సవరించాలని మనవి చేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు కృతజ్ఞతాభినందనములు అర్పిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

(శ్రీ) జి. సి వెంకన్న :— అధ్యక్షా, గౌరవనీయ మంత్రిగారు ప్రవేశ పెట్టిన బిల్లును నేను హృదయ పూర్వకంగా బలపరుస్తున్నాను వారు చాలా శ్రమ తీసుకొని అన్ని వర్గాలను విచారిస్తూ సాధ్యమైనంత వరకు సవరణలు Integrated Act లో చాలా అనుకూలంగా ఉన్నాయని మంత్రిగారికి మనవి చేస్తున్నాను. అయితే ముఖ్యంగా ఈ అడవులు యొక్క లాభము ఏమిటి అనేది, ప్రత్యేకంగా ఈ శాశ్వితమైన కరువుకు గురి అయిన రాయలసీమలాంటి జిల్లాలలో ఈ అడవులు ఏదో కొద్దిగా అభివృద్ధి జరుగుతున్నాయి గాని కావలసిన అభివృద్ధి జరగడంలేదు అని మాత్రం మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను ప్రత్యే ంగా అనంతపురం జిల్లాలో ఈ అడవిని చూస్తే అడ ి అనిపించుకొనేస్థితిలో లేదు. అడవిలో ఏమి ఉన్నదంటె ఈ కంపచెట్లు తప్పితే అంటె ముండ్లుచెట్లు, అవి ఏమిటికి ఉపయోగపడవు. ఆ చెట్లు తప్పితే వేరే ప్రత్యేకంగా ఉపయోగానికి వచ్చేచెట్లుగాని, కలపకు ఉపయోగించే చెట్లుగాని, లేకపోతే commercial గా లాభము వచ్చేచెట్లుగాని లేవు. ఈ forest అధికారుల యొక్క జీతాలు, ఆ establishment జీతాలు అంత లెక్కవేస్తే, ఆ forest అంతా కొట్టి అమ్మవేసిన కూడా అంతఖరీదుకు పోదు, కాబట్టి ఆ Department వృథా అనిపిస్తుంది. అనంతపురం జిల్లాలో. ప్రత్యేకంగా అనంతపురం జిల్లాలో ఒక సంవత్సరం వర్షంవస్తే, 3, 4 సంవత్సరాలు వరుసగా వర్షాలు రాకుండా పోతున్నాయి. ఇప్పుడు అనంతపురం జిల్లాలో రామాపురం forest అనేది ఉన్నది. ఆ రామాపురం forest లో సాధారణంగా ఒక వెయ్యి ఎకరాలు ఈ మధ్య 14, 15, ఏళ్ల క్రింద forest క్రింద Declare చేసినారు. ఆ రైతులు సాగుచేస్తూ ఉండే Unassesed waste land చేసుకొనేదానికి గాని, అక్కడ plantationగాని ఏమీలేదు. ఇప్పుడు, 7, 8 ఏళ్ల క్రిందట ఒక plantation వేశారు. ఏమిటి అంటె, ఈ కంప పెట్టుకొనే దానికి పనికివచ్చే చెట్లు వాటినే మాపైపు reserve చెట్లు అంటారు. ఆreserve చెట్లు పెంచడం తప్పితే ఇంక ఏ plantation అక్కడలేదు కాబట్టి మంత్రిగారిని కోరేది అనంతపురం జిల్లాలో ఇప్పుడు వర్షం లేనిదాని వలన ప్రత్యేకంగా అటువంటి జిల్లాలలో అన్నిజిల్లాలలో కంటె ఎక్కువ శ్రద్ధతీసుకొని ఎక్కువ డబ్బు కేటాయింపుచేస్తే, ఈ plantation ఎక్కువగా అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేస్తారని అశిస్తున్నాను. పోతె, plantation చేయకుండా ఊరికే Forest area క్రింద declare చేస్తూ ఏళ్ల బట్టి అట్లాగె పెట్టేదానికంటె ఆplantation వేసేవరకు cultivable lands చాలా ఉన్నాయి, ఆ lands కనీసం lease క్రింద ఇవ్వడానికి ప్రయత్నం చేయాలని నేను ప్రత్యేకంగా మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ నుధ్య Forest Department Officials అంతాను

Minister తో కూడా ఒక Conference జరిగింది. ఆ Conference లో ఏమిటి, ఈ lease కు అటువంటి lands ఇవ్వకూడదు. అక్కడ cultivable lease కు ఇవ్వకూడదు, plantation వేయడంలేదు, కాబట్టి ఆవిధంగా వృధాగాపెట్టతే ఎంత నష్టమో మంత్రిగారిని ఆలోచించమని కోరుతున్నాను, lease కైనాఇవ్వాలి, లేకపోతే plantation అయిన వేయాలి ఆవిధంగా లేకపోతే cultivable lands లో Grow More Food Campaign successful గా జరగడానికి lease క్రింద ఇచ్చేదానికి మంత్రిగారు provision create చేయాలని కోరుతున్నాను. ఇప్పుడు అనంతపురం జిల్లాలలో or Forest areas క్రింద ప్రతి సంవత్సరం ఈ plantation క్రింద ఎంత ఖర్చు పెడుతున్నారు? ఎన్నిచోట్ల అభివృద్ధి అయినాయి! అసలు చెట్లు ఉన్నాయో? అవేమీలేదు. కాబట్టి ఈ Department లో ఉన్నవారు అక్కడ చేస్తూఉండే పని ఏమిటి? అక్కడ ఏదో పెరిగిన చెట్లుఉంటె వాటిని ఎవరో తీసుకొని పోతూఉంటారు. దాని అడగడానికి కూడా ఎవరూ లేరు. కాబట్టి ఈవిధంగా ఉంటె forest పెంచడం అనేది ఏట్లా జరుగుతుంది? ఆ District Forest Officer ను నేను అడిగాను. ఆయన అంటాడు, అయ్యా నేను ఏమి చేయను! నేను forest ఆఫీసరే గాని నాకు ఇక్కడ 8 నెలల నుంచి, 8 నెలల నుంచి జీపు కూడా లేదు, ఏమీచేయాలి అన్నాడు. కాబట్టి, ఒక పంచాయితీ సమితిలో ఒక B. D. O. కు కూడా జీపు ఉంటె, D. F. O జీపు లేకుండా పోయినట్లయితే ఏవిధంగా inspect చేస్తారు? కాబట్టి District Forest Officer కు chack చేయడానికైనా ఒక జీపు ప్రతి Forest Officer కు ఉండేటట్లు ప్రయత్నంచేయాలని కోరుతున్నాను. వారికి జీపులు ఉన్నాయనిచెప్పారు కాని ఆయనకు ఇదివరకు రాలేదని చెప్పారు. తరువాత ఈ Central Government ఒక మారు అడిగింది పూర్వం అడవులలో గ్రామాలు ఉంటె, అక్కడ బ్రతకడానికి అవకాశాలు లేక ఆ గ్రామాలను విడిచి పెట్టి వెళ్లిపోయినటువంటి గ్రామాలను పునరుద్ధరణ చేస్తూ, అక్కడ ఉండే భూములను సాగుచేస్తాము అని కొంతమంది ప్రభుత్వానికి తెలుపుకొంటె అక్కడ ఆ గ్రామాలను తిరిగి స్థాపించడానికి ఏర్పాట్లు చేయడానికి అవకాశాలు ఉన్నాయా అని. ఆ విధంగా చేసేదానికి దాన్ని గురించి representations పంపించ మంటె, Central Government ఆ విధంగా చాలా గ్రామాల,నుంచి పంపించడం జరిగింది. కనుక అటువంటి issue take up చేసి మంత్రిగారు ఆంధ్రదేశంలో పూర్వం ఉండే గ్రామాలు శిధలం అయిపోయి అక్కడ ఉండే నైశాంగం ఎక్కడో వెళ్లి పోయి, ఉంటె, ఇప్పుడు landless poor అటువంటి గ్రామాలు ఉంటె, అక్కడ భూములను cultivate చేసి ఆ గ్రామాలను అభివృద్ధి చేసుకొంటాము అనుకొంటె, అట్లా అవకాశం కలుగచేయడానికి ఈ చట్టములో ఒక provision చేయాలని కోరుతున్నాను. ఇకపోతే, కొన్ని కొండ గ్రామాలలో, forests గ్రామాలకు సమీపంలో ఉన్నాయి మనము ఏమో policy matters గా ఒక వైపు ఏమో forest పెంచాలని అంటున్నాము, రెండవవైపు గ్రామాలు ప్రక్కన తీసివేయాలంటున్నారు. ఇది ఎట్లున్నదంటె, లారీలలో బ్రహ్మాండంగా ఈ foodgrains పోతూ ఉంటె మాట్లాడేవారు లేరు. అయితే పెళ్లిళ్లు చేసుకొని వడిబియ్యం తీసుకొని

పోతూఉంటె, వారిని పట్టుకొంటారు. ఈ విధానం కూడా ఆ విధంగానే ఉన్నది. ఎందుకంటె గ్రామాల సమీపంలో పశువులు స్వేచ్ఛగా తిరగడానికి అవకాశం ఉండాలి. Forest గ్రామానికి అనుకొనే ఉంటె పశువులు సహజంగా ఆ అడవి లోకి వెళ్లి మేత మేస్తాయి. కనుక అది నేరము క్రింద పరిగణింపబడుతుంది. ఆవిధంగా నిత్యము అటువంటి నేరాలు జరగడము, ఆ రైతులకు నిత్యం శిక్ష విధించడము పశువులకు స్వేచ్ఛ లేకపోవడమూ జరుగుతుంటె, దీనివలన అటు forest ఉద్యోగులకు కూడా చాలా కష్టంగా ఉంటుంది, ఇటు అక్కడ గ్రామాలలోని రైతులకు, పశువులకు కూడా చాలా కష్టంగా ఉంటుంది కాబట్టి అటువంటి పరిస్థితి కలగకుండా కనీసం గ్రామానికి ఒక మైలు దూరములోపల forest అనేది ఉంటె దానిని తీసివేయాలని, మంత్రిగారు రైతాంగానికి సంబంధించినవారు గనుక ఈ ఇబ్బంది రైతాంగానికి లేకుండా, అక్కడ ఉండే forest ఉద్యోగులకు కూడా కష్టంలేకుండా, అక్కడ పశువులనుంచి నష్టం లేకుండా, ఆ పసులు, రైతులు స్వేచ్ఛగా జీవించే విధంగా కనీసం గ్రామానికి ఆరమైలు లోపల అయినా ఈ forest areas తొలగించాలని, అటువంటి clause ను add చేయాలని కోరుతున్నాను. గ్రేజింగ్ లాండ్స్ పెట్టే సందర్భంలో, ఫారెస్టు గ్రామాలకు సమీపంలో ఉంటే గ్రేజింగ్ లాండ్స్‌కు ఎట్లా వీలవుతుంది? గ్రేజింగ్ లాండ్స్ లేకపోతే పశుసంపద అభివృద్ధికాదు, పశుసంపద లేకపోతే రైతాంగం అభివృద్ధికాదు, పంటలు అభివృద్ధికావు. కనీసం ప్రతి గ్రామానికి పశువులకు కావలసిన గ్రేజింగ్ లేండ్స్ వాస్చర్ లాండ్స్ కేటాయించడానికి యీ బిల్లుద్వారా అవకాశం కల్పించాలని మంత్రిగారిని కోరుతున్నాను—ఇటువంటి ఏర్పాట్లుచేయడానికి ఫారెస్టు కమిటీలు తేవాలి. ఇదివరకు వేసిన డిస్ట్రిక్టు ఫారెస్టుకమిటీలు పనిచేయడంలేదు. వాటిని పునరుద్ధరించి అందులో పంచాయితీసమితి ప్రెసిడెంట్సు, రైతుల తరపున కొంత మందిని, ఫారెస్టు ఆఫీసర్సు, జిల్లా కలెక్టరుతో కమిటీవేస్తే రైతుల ఇబ్బందులు తెలుసుకొని, ఎటువంటి ప్లాంటేషను లేకుండా ఉన్న భూములు కొలుకుయివ్వడానికి ఉన్న అవకాశాలు పరిశీలించడానికి, ఇటువంటి ఏర్పాట్లు, సిఫారసుచేయడానికి, యీ కమిటీలను effective గా పనిచేయించాలని కోరుతున్నాను—ఫారెస్టు పెంచాలనుకున్నప్పుడు గవర్నమెంటు స్వాధీనంలో ఉండే భూములు, un-assessed waste lands బంజర్ లాండ్స్, తీసుకుంటూండేవారు. ఇప్పుడు ప్రైవేటు లాండ్సుకూడ తీసుకోవాలని యిందులో ఒక క్లాజు చేర్చారు. ఇంతవరకు లాండ్సు తీసుకునే వ్యవహారాలకు సంబంధించి, కాంపెన్సేషన్ యివ్వడానికి— Tribunal is the final. ఇప్పుడు జుడీషియల్ కోర్టుకు అధికారం యిచ్చారు. ఎక్కువ రావలసిన కాంపెన్ సేషన్‌లో అన్యాయం జరిగిందనుకుంటే కోర్టుకువెళ్లే అవకాశం కల్పించారు. అందుకు వందనములు భూములు తీసుకునే విషయంలో గ్రామ పంచాయితీలద్వారా పబ్లిసిటీ ఏర్పాటుచేసి ఎవరికైనా objections ఉంటే call for చేయడానికి అవకాశాలు కల్పించడం జాగుందని మనవిచేస్తున్నాను.

మనకు వర్షాలురాకుండపోవడానికి ముఖ్యకారణం—అడవులు తగ్గిపోవడం కొన్నిచోట్ల వృక్షాలేలేవు. వర్షాలులేక శాశ్వతంగా కరువువచ్చేచోట్ల యీ ఫారెస్టును ఎక్కువగా పెంచడానికి తగినబడ్జు కేటాయించి వర్షపాతమునకు

తోడ్పడాలని కోరుతున్నాను, వర్షాలుకురిస్తే పశువులమేతకూడ బాగా పెరుగుతుంది ఇప్పుడు రాయలసీమలో రెండు మూడేళ్ల నుంచి పశువులమేతకుకూడ చాల ఇబ్బందిగాఉన్నది. ఈ ఫారెస్టులో గడ్డిపెంచి చవకగా రైతాంగానికి అందిస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది రైతుకు కావలసిన పనిముట్లు చేసుకోవాలన్నా కట్టె దొరకక ఇబ్బందిగా ఉన్నది. కనీసం రైతుకు కావలసిన కొరమాట్లకు సంబంధించి కట్టెతెచ్చుకొనుటకు ఫారెస్టు ఆఫీసరుకు అప్లైచేస్తే వారి అవసరాలనుబట్టి అడవి నుంచి కట్టె తీసుకుపోవడానికి అవకాశం కల్పిస్తారని ఆశిస్తూ ఈ ఇంట్రడ్యూస్డ్ బిల్లు తీసుకొని అన్ని విషయాలు విచారించి రూపొందించినందుకు మంత్రిగారిని అభినందిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ బి. హెచ్. నాగభూషణరావు (వరంగల్) :—అధ్యక్షా, ఈ ఫారెస్టు ఇంట్రడ్యూస్డ్ బిల్లు మంత్రిగారు ప్రవేశపెట్టినందుకు అభినందిస్తూ కొన్ని ముఖ్యాంశాలపై వీలుంటే మార్పుచేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. వరంగల్‌కు యీ జాయింట్ సెలెక్టుకమిటీ వచ్చినప్పుడు కొన్ని విషయాలు వారి ముందు సాక్ష్యంకూడ యిచ్చాను. ఈ బిల్లులో ముఖ్యంగా క్లాజు 18 (8)లో- పట్టేదార్ల నుంచి ఫారెస్టు భూమి స్వాధీనంచేసుకోవాలను కొన్నప్పుడు ట్రిబ్యునల్ చివరి సంస్థగా ఏర్పాటుచేయబడింది-అక్కడ అన్యాయం జరిగితే పట్టేదారు డెమాక్రసీలో న్యాయం కలుగజేసే హైకోర్టుకుగాని, అంతకన్న పెద కోర్టుకుగాని పోవడానికి వీలులేకుండ ఉన్నది ట్రిబ్యునల్‌లో ఫారెస్టు డిపార్టుమెంటు అధికారులుకూడ ఉంటారు, వారు న్యాయం కలుగజేస్తారని అనుకోవడానికి వీలు లేదనే సంశయం పట్టేదార్లకు కలుగుతోంది. ప్రతిపోటవారు ఇదే evidence యిచ్చారు. ట్రిబ్యునల్స్‌చేసిన నిర్ణయాలపై హైకోర్టుకు పోవాలనుకుంటే అట్టి అవకాశం ఏర్పాటుచేస్తే బాగుంటుందని అనుకొంటున్నాను. ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో వ్యక్తులకు ప్రజాస్వామ్య పద్ధతిపైన న్యాయంకోరే అధికారం ఉంది కాబట్టి ఆ అధికారం ప్రజలకు కలుగజేయాలని మనవిచేస్తున్నాను.

సెక్షన్ 63లో ట్రెస్‌పాస్ చేసిన వారిని అరెస్టుచేసే హక్కుయిచ్చారు. వారంట్ లేకుండ, విచారణలేకుండ, అరెస్టుచేయడం చాల రోజులు వారికి బాధించడం జరుగుతుంది. నేరంచేసిన వారిని శిక్షించవలసినదేగాని రెగ్యులర్ ప్రొసీజర్ ఉండాలి వారంట్ ఆర్డర్సు లేకుండా అరెస్టుచేయడం, బాధించడం వల్ల, చిన్న ఆఫీసర్లలో అవినీతి పెరుగుతుంది. సక్రమమైన పద్ధతిలో ఏర్పాటు చేయాలి. ఈ క్లాజు క్లియర్ గాలేదు.

ప్రైవేటు పట్టాభూములనుంచి తెచ్చుకునే టింబరుకు చేయవలసిన ట్రాన్సిట్ మార్కుల గురించి ఉన్న నిబంధనలు చాల ఇబ్బంది కలిగించేదిగా ఉన్నవి. అవి కూడ సడలింపు చేయాలి. రూల్సులో అయినా అవకాశాలు కలుగజేయాలి. ప్రైవేటు పట్టాదార్లు అడవి మధ్యలో, తమ పట్టా భూములనుంచి ఏ చెట్టో కొట్టుకొని బయటకు తెచ్చుకొనేటప్పుడు చౌకలో తెచ్చుకోవాలనుకుంటారు. కాని ఈ ప్రొసీజరు ప్రకారం, బజారులో కొనుక్కునే దానికన్న ఎక్కువ డబ్బు అయ్యేట్లున్నది. కనుక స్వంత పట్టేదార్ల విషయంలో యీ ట్రాన్సిట్ కు సంబంధించి రూల్సు సడలింపు చేయాలి.

క్లాజు 47లో – ఫారెస్టు ప్రొడ్యూస్ తీసుకుపోయేటప్పుడు లారీను, బళ్లు పట్టుబడినప్పుడు ఇవ్వు చేయడం ఉన్నది. ఇందులో ఒకరికిచ్చి ఉన్నది. ఆ లారీలు బళ్లు యజమానులు ఒక రైతే వాటిల్లో తీసుకు పోయే కలప మరియొకరిది. ఆ వెహికిల్స్ hire కు పోశాయి. కాని అక్కడ అటవీశాఖవారు కలప చాటి వేసేవారిని వదిలిపెట్టి ఆ లారీలను జట్టుకొంటున్నారు. ఆ విషయంలో ఈ క్లాజు క్లియర్‌గా లేదు దానివల్ల వచ్చే నష్టం లారీ యజమాని అనుభవిస్తున్నాడు. ఇది పరిస్థితులను రూల్సులో అయినా సరైన instruction అటవీశాఖావారికి ఇవ్వాలి ఆ లారీని ఎవరు ఎంగేజ్ చేశారో, ఆ కలప యజమాని ఎవరో వారిమీద చర్య తీసుకుంటే బాగుంటుంది. ఆ విధంగా మార్పు చేయాలి. వరంగల్ ఫారెస్టు కంట్రాక్టర్స్ సెలక్ట్ కమిటీముందు కొన్ని విషయాలు చెప్పారు. చాంట్లో కొన్ని వాస్తవంగా ఉన్నవి. సాల్వేన్సీ సర్టిఫికేట్ గురించి నేనుకూడ చెప్పాను. సాల్వేన్సీ సర్టిఫికేట్ ఒకసారి ప్రొడ్యూస్ చేసినపుడు-దానికి మూడు నెలలు టైమ్ దాటితే కొత్త సాల్వేన్సీ సర్టిఫికేట్ తీసుకొనిరావాలని చెప్పారు. దానిలో కొంత సడలింపు కావాలి. సాల్వేన్సీ సర్టిఫికేట్ అంత సులభంగా దొరకదు. కొన్నివందల రు. లు ఖర్చుపెట్టి, కొన్ని రోజులు తిరిగితే గాని దొరకదు. వారికి సాల్వేన్సీ ఉన్నప్పటికీ, కొత్త సాల్వేన్సీ సర్టిఫికేట్ తేవాలంటే ఇబ్బందిగా ఉంటుంది. దానికి సంబంధించి రూల్సులో కొన్ని మార్పులు చేయాలి 69 వ క్లాజులో తుపాకులు లైసెన్సు లేకుండా ఫారెస్టులోకి తీసుకుపోకూడదని ఫారెస్టులోకి పోయేటపుడు అధికారుల పర్మిషన్ తీసుకోవాలని ఉన్నది దానికి ఎపుడూ అవకాశం కలగదు. కంట్రాక్టర్స్ వంద, నూట ఏభయి మైళ్లు ఫారెస్టులోకి పోవలసి వచ్చినపుడు సాధారణంగా తుపాకుల లైసెన్సు ఉంటుంది. కాని, ఎప్పటికప్పుడు వారు అధికారులకు తెలపాలంటే కష్టము. అధికారులు ఎక్కడో ఉంటారు. తుపాకులు తీసుకు పోకపోతే జంతువుల అపాయం ఉంటుంది. రాత్రి ప్రయాణం జరుగుతూ ఉంటుంది. రిజర్వు ఫారెస్టులో, జంతువులు తిరిగే ఫారెస్టులో వారు పోయేటప్పుడు అటువంటి అవకాశాలు వారికి ఉండాలి. అసలు ఎందుకు ఆ క్లాజు పెట్టారంటే-ఎవరైనా అడవి జంతువులను చంపుతారనే ఉద్దేశ్యంతో పెట్టారు. దానితో బాటు కొంత సడలింపు కూడ ఉండాలి. వారు పెద్దపెద్ద అడవులలో జంతువులు తిరిగేచోట్ల ప్రాణాపాయంతో ఎట్లాపోగలుగుతారు? అందువల్ల మనం దానికి రూల్సులో కేరక్టర్ అండ్ కాండక్ట్ మీదనో-ఏదో దానిమీద ఒక నిబంధన ఏర్పాటు చేసి, అటువంటి అవకాశం ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఫారెస్టు అధికారులు యీరూల్సు ఎప్పటికప్పుడు మార్పుతూ ఉంటారు. అవి ఎప్పటికప్పుడు ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు తెలిసే అవకాశం కలుగజేయాలి. అసలు రూల్సు ఫ్రేమ్ చేసేటప్పుడు కూడ ఒక సెలక్ట్ కమిటీవేసి, ఆ కమిటీ ఫారెస్టులు ఎక్కువ ఉన్నచోట్ల తిరిగి, అక్కడ ఉన్న కంట్రాక్టర్స్, పట్టేదార్లు, ప్రజా ప్రతినిధుల అభిప్రాయం తెలుసుకొని దానిప్రకారం రూల్సు ఫ్రేమ్‌చేసే పద్ధతి ఆచరణలో పెడితే బాగుంటుంది. మొత్తం యీ బిల్లులో, పట్టేదారులను ట్రాస్‌పాస్ చేసే వారిని, కంట్రాక్టర్స్‌ను శిక్షించేదానికి అవకాశం ఉన్నదిగాని, అక్రమాలు చేసే ఫారెస్ట్ ఆఫీసర్స్‌ను శిక్షించటానికి అవకాశం లేదు. ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌లో

ఆఫీసర్స్‌వల్ల జరిగే అన్యాయాలు చాలా అధికంగా ఉన్నవి. అక్కడ ఏదైనా ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం అవుతున్నదంటే, ఆఫీసర్స్‌వల్లనే అవుతున్నదని కాని, కంట్రాక్టర్స్‌వల్ల కాదు. ఆఫీసర్స్ అవకాశం ఇస్తేనే జరుగుతున్నది. కాబట్టి యీ బిల్లులో ఆఫీసర్స్‌కుకూడ కఠినశిక్ష విధించే ఒక క్లాజుకూడా వుండాలి. మాజిల్లాలో ఫారెస్టు డిపార్టుమెంటులో వుద్యోగానికిపోతె తొందరగా లక్షాధికారి కావచ్చుననే ఉద్దేశంతో, ఎంప్లాయిమెంట్ ఎక్స్‌చేంజ్ ఆఫీసర్స్‌కు లంచం ఇచ్చి ఫారెస్టు డిపార్ట్‌మెంట్‌లో ఎల్ డి సి ఉద్యోగమో, గార్డ్ ఉద్యోగమో సంపాదించటానికి ప్రయత్నం చేస్తారు. ఎంతో ఆదాయం అక్కడి ఫారెస్టు గుమాస్తాలకు గార్డ్స్‌కు ఉంటుంది అసలు అక్కడ అవినీతి మొదటినుండే ప్రారంభం అవుతుంది దానికి తగిన కట్టుదిట్టాలు లేవు డిపార్ట్‌మెంట్‌లోని ఆఫీసర్స్‌మీద చకింగ్ ఎక్కువగా ఉండాలి. ఈ బిల్లులోనే—ఫారెస్టు ఆఫీసర్స్ ఏమాత్రం తప్పుచేసినా, వారికి కఠినమైన శిక్ష ఉంటుంది అని చెప్పకపోతే, యీ ప్రజాస్వామ్యంలో ఫారెస్టును కాపాడతామనిగాని, దానివల్ల ప్రభుత్వానికి డబ్బు ఎక్కువ వస్తుందని గాని అనుకొనటానికి వీలులేదు లేబర్ కాంట్రాక్ట్ కోపరేటివ్ సొసైటీలను గురించి నేను సెలక్ట్‌కమిటీ ముందుకూడా చెప్పాను. ఫారెస్టు ఉన్నచోట ఎవరైనా లేబర్ కాంట్రాక్ట్ కోపరేటివ్ సొసైటీలు పెట్టుకొంటే — వేలం లేకుండా ఒక యావరేజ్ రేటుమీద వారికి కలప, ఆకులు, ఇతర ప్రొడ్యూస్ ఇచ్చే ఏర్పాటు ఇచ్చే ఏర్పాటు చేయాలి, అందుకు అవకాశం తప్పకుండా రూల్సులో రూపొందించాలని కోరుచున్నాను. మీరు వరంగల్ వచ్చినపుడు యీ పాయింట్ మీద చర్చ చేశారు కొంతవరకు అంగీకరించారు దీనిలో మికు విలువ తక్కువ వస్తుంది కదా అని సందేహం ఉండవచ్చును. విలువ తక్కువ వచ్చే పరిస్థితి లేకుండా గత రెండు సంవత్సరాల యావరేజ్, ఇపుడు పెరుగుతున్న ధరలనుబట్టి మీరు ఒక యావరేజ్ ఫిక్స్ చేసి, యీ లేబర్ కాంట్రాక్ట్ కోపరేటివ్ సొసైటీలకు పొయ్యిలోకి కట్టెలు, బొగ్గులు కాల్చుకోటానికి, ఆకులు కలప కలెక్ట్ చేసుకోవటానికి అవకాశం కలుగజేస్తే, పేదవారు, వెనుకబడిన వర్గాలవారు అటువంటి సొసైటీలు ఏర్పాటు చేసుకొని వ్యవహారం చేసుకోటానికి అవకాశం కలుగుతుంది. ఆ అవకాశం కలుగజేస్తే, యీ సోషలిస్టిక్ పేట్రన్ ఆఫ్ సొసైటీలో పేదవారి అభివృద్ధికి కూడ కొంత మనం అవకాశం కలుగ జేసినవారం అవుతాం, లేకపోతే ధనికులే యీ ఫారెస్టు వల్ల ఎక్కువ లాభ పడతారని చెబుతున్నాను.

ప్రభుత్వం యీ కలప విలువ చాలా అధికంగా పెంచుతున్నారు. 1955లో 15వేల రు.ల ఖరీదుగల ఇల్లుకట్టుకొంటే, 800రు.ల కలపతో ఆ ఇల్లుపూర్తి అయ్యేది. ఈరోజు 4 వేల రూ. ల కలప కొంటేగాని ఆయిల్లు పూర్తి కావటంలేదు 1955లో అడుగు 4 రు,లకు కొన్నది, 65లో అది 20 రు, చాకా వచ్చింది.ఇది కంట్రాక్టర్స్ పెంచుతున్నారా? ప్రభుత్వం పెంచుతున్నారా? కలపకూడ కన్‌జూమర్స్‌గుడ్సే. ఇవాళ ప్రతివాడికి ఉండటానికి ఇల్లు ఉండాలనేది మనయొక్క మూలసిద్ధాంతం ఇల్లు కట్టుకోవాలంటే—యీ కలపతో బాధవస్తున్నది జిల్లా కేంద్రంలో ప్రభుత్వం వారు డిపోలు పెట్టి, వాటిద్వారా యీ కలపను చౌక ధరలకు అమ్మటానికి అవకాశం కలుగజేయకపోతే, మనం కొన్ని లక్షల రు, ఆదాయం కొరకే యీ

డిపార్ట్‌మెంట్ పెట్టినట్లు కనబడుతుంది. ప్రజల సౌకర్యంకోసం ప్రభుత్వం యీ డిపార్ట్‌మెంట్‌పై డబ్బు ఖర్చు పెడుతున్నట్లు కనపడదు. కాబట్టి ఆ ఏర్పాట్లు యీ డిపార్ట్‌మెంట్‌లో చేసి, ప్రజలకు సౌకర్యం కలుగజేయాలని కోరుతున్నాను. సెలక్ట్ కమిటీముందు, ప్రజా ప్రతినిధులు కంట్రాక్టర్స్ తెలిపిన అభ్యంతరాలను, సలహాలను మంత్రిగారు విచారించాలని కోరుతున్నాను. వారు చెప్పిన మాటిలో కొంత సత్యం ఉన్నది. బొగ్గు కాల్చే విషయంలో గాలుగు రకాల రూల్సు ఉన్నవి. కొన్నిచోట్ల అడవిమధ్య కాల్చేట్లు ఏర్పాట్లుచేస్తారు. కొన్నిచోట్ల అడవికి రెండు మూడు మైళ్లు తీసుకుపోవాలని అన్నారు. కొన్నిచోట్ల అసలు కాల్చడానికి వీలులేదు అన్నారు. ఈ రకంగా వివిధరకాల రూల్సు ఉండటంవల్ల కంట్రాక్టర్స్ ఎంతో నష్టపడుతున్నారని-కంట్రాక్టర్స్ మీకు మనవి చేసుకొన్నారు. ప్రభుత్వానికి కంట్రాక్టర్స్‌కు, ప్రజలకు నష్టంలేని పద్ధతిలో రూల్సుతో ఇవ్వాలని కోరుతున్నాను. గొఱ్ఱెల కాపరులు, పశువుల కాపరులు తమ పశువులు, గొఱ్ఱెలు మేపుకోటానికి కొంత గ్రేజింగ్ లాండ్ ఆగ్రామాలకు దగ్గరగాఉన్న ఫారెస్టులలో కొంత ప్రాంతం కేటాయింపు చేయకపోతే చాలా ఇబ్బందిగా ఉంటుంది. లేకపోతే వారు ఫైన్స్ పెచ్చుగా కట్టే పరిస్థితి ఉంటుంది అక్కడ బ్రైబ్ పాసెస్ సాధారణంగా జరుగుతూ ఉంటుంది. దానికి ఒక లిమిటేషన్ పెట్టాలి. డిమార్కేషన్ పెట్టాలి. డిమార్కేషన్ అయినతర్వాత, 100 గజాలలో, ఒక పర్లాంగు పరియా రిజర్వుచేసి, ఆ పరియా వరకు వచ్చినట్లయితే అంతవరకు కొంత తక్కువ ఫైన్ వేసే అవకాశం కలుగ జేయాలి లేకపోతే చిన్నచిన్న ఆఫీసర్స్‌యొక్క ఇబ్బందులవల్ల గొఱ్ఱెల పశువుల కాపరులు ఇబ్బంది పడతారు. కాబట్టి అందుకు తగు అవకాశం బిల్లులో లేకపోయినా, కనీసం రూల్సులో అయిన కలుగజేసి, కొద్దిఫైన్స్‌తో వారికి అటువంటి అవకాశం కలుగజేయాలి. వారికి భుక్తి అది. లేకపోతే బీదవర్గం ఇబ్బంది పడుతుంది. ప్రభుత్వం కొన్ని సవరణలు అంగీకరించి చక్కని బిల్లును ప్రజలకు అందిస్తారని ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. జోపయ్య (తిరువూరు) :—అధ్యక్షా, Forest Bill ను Joint Select Committee లో తర్జన భర్జన చేసి సమగ్రమైన బిల్లును తీసుకువచ్చినందుకు వారిని నేను అభినందిస్తున్నాను. ఈ సందర్భంలో కొన్ని విషయాలు మీ ద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను ఇదివరకు grow more food కింద కుమ్రి పద్ధతిమీద బీద రైతులకు అక్కడ వ్యవసాయం చేసుకోవడం, కొన్ని చెట్లు ఏర్పాటు చేయడమనే condition మీద భూములు యిస్తూ ఉండేవారు. కొంత కాలం ఆ ప్రకారం జరుగుతూ వచ్చింది. కాని ఎందుచేతనో యిప్పుడు ఆ పద్ధతి లేకుండా పోయింది ఆ విధంగా కుమ్రి పద్ధతిమీద వ్యవసాయంమీద ఆధారపడే బీదవారికి అవకాశం లేకుండా పోయింది. కాని ఆ విధంగా యిస్తే కొంతవరకు అడవులను అభివృద్ధి చేసినట్లు ఉంటుంది. అటవీ సంపదను అభివృద్ధి చేసుకోడము ఎంతో పరము వర్షాలు అడవులమీద ఆధారపడి వున్నాయి. అడవులు తగ్గిపోవడంవల్లనే వరాలు తగ్గిపోతున్నాయని అందరము అనుకుంటున్నాము. కాబట్టి ఏవిధంగానైనా అటవీ సంపద అభివృద్ధి చేయాలి. ఏ ప్రాంతాలలో అడవులయొక్క growth సక్రమంగా లేకుండా తక్కువగా ఉంటుందో ఆ

ప్రాంతాలలో ఆ growth ను పెంచవలసిన అవసరం ఎంతో ఉన్నది. ఈ మధ్య సెంట్రల్ గవర్నమెంటు scheme క్రింద అక్కడక్కడ డిపార్టుమెంటువారే కొన్ని కొన్ని ప్రాంతాలలో eucalyptus oil చెట్లు, జీడి మామిడి చెట్లు వేసి పెంచడానికి ప్రయత్నం చేస్తున్నారు అయితే ప్రభుత్వమే పెంచడానికి ప్రయత్నం చేయడంవల్ల అవి successful గా జరగడంలేదు కొన్ని ప్రాంతాలలో ప్రభుత్వంవారు పెంచుతున్నవి చూశాము. యథాప్రకారంగానే ఉంటున్నాయి గాని ఆ growth ఏమి పెరగడంలేదు. వారు తగినంత శ్రద్ధ తీసుకోకపోవడం చేతనే విధంగా జరుగుతున్నది. రైతులు దానిలో వచ్చే ఆదాయం కొంత అనుభవించడానికి అవకాశం ఉంటేనే పెంచడానికి వారు ఎక్కువ శ్రద్ధ తీసుకుంటారు. చెట్లు పెంచుతారు ఆ విధంగా అయితే రెండు రకాలుగా, ఆహార పదార్థాలు పెంచడానికి, బీదవారికి సహాయం చేయడానికి అవకాశం ఉంటుంది అడవులు పెంచడానికికూడ అవకాశం ఉంటుంది కాబట్టి తిరిగి ఆ పద్ధతిని అమలులోకి తీసుకురావలసిందని మీద్వారా నేను ముఖ్యమంత్రిగారిని ప్రార్థిస్తున్నాను. అడవులలో అక్కడక్కడ, grow more food compaign జరిగినప్పుడో, లేక అంతకుముందో ఎప్పుడో కొన్ని కొన్ని ప్రాంతాలలో మంచి మంచి సారవంతమైన భూములు ఆక్రమించి రైతులు వ్యవసాయం చేసుకుంటూ ఉంటే వారు ఎంతో కాలంనుంచి వ్యవసాయం చేసుకుంటున్నప్పటికీ ఈ Forest Act క్రింద వారందరిని evict చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు ఆ విధంగా చేయకుండా ఎంతో కాలంనుంచి చేసుకుంటున్నటువంటి భూములు కనుక అవి వారికే ఉండేటట్లు ఏర్పాటు చేయవలసిందని కోరుతున్నాను. Zamindari Abolition Act వచ్చిన తరువాత జమిందారులు, మొఖాసాదారులు అందరు anti-dates వేసుకొని కరణాలతో, వారితో, పెద్ద పెద్ద అడవి ఖండాలన్నీ home lands అని, private lands అని లెక్కలు చూపించారు. దానివల్ల నష్టం వచ్చింది. దానివల్ల జమిందారీ గ్రామాలలో settlement officer రావడం పట్టాలు నిర్ణయించడం జరిగింది. మొఖాసాదారులు, జమిందారులు పెద్ద పెద్ద భూఖండాలన్నీ తమ స్వంత కబుతాలక్రింద private forests అని ఏర్పాటు చేసుకోవడంవల్ల, ఎవరూ objection చెప్పే పరిస్థితి లేకపోవడంవల్ల settlement officer పట్టాలు యిచ్చాడు. అవి forest గా కనబడుతూనే ఉన్నాయి. Government appeal చేయాలి. గవర్నమెంటు మాట్లాడకుండా ఊరుకొన్నది గవర్నమెంటు మాట్లాడకుండా ఊరుకొనడంవల్ల ఎంతో పెద్ద పెద్ద అడవులు ఈ విధంగా అయిపోయినాయి. ముఖ్యంగా నూజీవీడు, తిరువూరు తాలూకాలు ఉన్నాయి. అవన్నీ జమిందారీ గ్రామాలు. Zamindari Abolition Act కాకముందు అదంతా forest గా ఉండేది. Forest గా ఉండే పెద్ద పెద్ద భూఖండాలన్నీ నరికి వ్యవసాయయోగ్య భూములుగా చేసుకొని వారు అనుభవిస్తున్నారు. అయితే యిది ఎట్లా ఉన్నది ఎప్పటినుంచి ఉన్నదీ, ఎక్కడినుంచి వీరికి పట్టా ఉన్నది. ఎప్పటినుంచి సాగు చేస్తున్నారు అని అడిగే వారు లేక పోయారు. అందువల్ల ఆ విధంగా జరిగింది. నూజీవీడు జమిందారీలో నరసఫేట అనే గ్రామం ఉన్నది. నరసఫేటలోని

1,800 ఎకరాలు పెద్ద బ్రహ్మాండమైన forest ఉన్నది. చాల thick forest, పెద్దపులులు, జంతువులు నివసించే forest. అదంతా private forest అన్నారు. అది private forest ఎట్లా అయినదో ఎవరికీ తెలియదు. 1947 సంవత్సరంలో Rule 5 Section 26, Madras Act క్రింద notify చేశారు. Notify చేస్తే వారు, కాదు, private forest అని claim చేయడం మొదలు పెట్టారు Madras Government ఉన్నప్పటినుంచి యిప్పటివరకు ఆ విధంగానే జరుగుతూ ఉన్నది. Private forest అని వారు, కాదు అని గవర్నమెంటు డిపార్టుమెంటు ఈ విధంగా జరుగుతూ ఉన్నది అంతా జమిందారులే. ఆ జమిందారులలో నాజీవీదు జమిందారులు అంటే మన ప్రభుత్వంలోకూడ చాల ప్రధానమైనటువంటి పలుకుబడి కలిగి ఉన్నది ఈ రోజున పరిస్థితిలో ఉన్నది అంటే —5 లక్షల రూపాయలు compensation యిచ్చి ఆ 1,800 ఎకరాల forest తీసుకోవడం జరుగుతూ ఉన్నదని పెద్దలంతా చెప్పుకుంటున్నారు. ఎప్పటినుంచో ఉన్న forest గవర్నమెంటు notify చేసినది. ఆ జమిందారుగారు ఏప్పుడో వారి బంధువులకో ఎవరికో నజరానా యిచ్చినట్లు, వారికి పట్టాలు ఇచ్చినట్లు anti-dates వేసుకొని లెక్కలు చూపించి, ఆ లెక్క ప్రకారం అ forest జమిందారుగారి క్రింద కాకుండా ఇంకెవరి క్రిందనో ఆ forest భూములు ఉన్నట్లు, అవన్నీ స్వంతభూములు అయినట్లు స్వంత భూములు కాబట్టి forest క్రింద తీసుకోడానికి రూ. 5 లక్షలు compensation యివ్వడానికి కూడ మన ప్రభుత్వంవారు ఏర్పాటు చేస్తున్నారు అది ఆలోచనలో ఉన్నదని అక్కడ వారంతా చెప్పుకుంటున్నారు. ఇది చాల విచారకరమైన విషయం. ఈ విధంగా అనేకమైన forest lands జమీందారుల, మొఖాస్దారులయొక్క nominee ల, బంధువుల యొక్క భూములని వారియొక్క పట్టాల క్రింద చలామణి అవుతూ ఉన్నాయి. కొన్ని కోర్టులలో దావాలలో ఉన్నాయి. రైతులు కూడ దావాలు వేస్తున్నారు. ఇది కేవలం మా గ్రామానికి సంబంధించిన అడవి. మా గ్రామ పశువులు తిరిగేటటువంటిది. Waste land గా ఉన్నది. దానిని పట్టాలు యిచ్చి ఆ విధంగా స్వరిత భూమి అని చెప్పుతున్నారు. అని కొన్ని గ్రామాలలో రైతులుకూడ దావాలు వేస్తున్నారు. గవర్నమెంటు support లేకపోతే రైతులు దావాలలో సక్రమంగా claim చెయ్యడానికి అవకాశం లేని పరిస్థితులు ఉన్నాయి. కాబట్టి అటువంటివన్నీ ప్రభుత్వంవారు చూడాలి. కొన్ని, కొన్ని గ్రామాలలో గ్రామం ప్రక్కనుంచే reserve forests ఉన్నాయి. దానివల్ల రైతులకు వ్యవసాయదారులకు చాల కష్టం. వారి పశువులకు పోషణంతోటే ఆ forest లోకి పోతుంది. అందుచేత గ్రామాలకు చుట్టుపట్ల ఉన్న రెండు మూడు ఎకరాల ప్రాంతం reserve forest క్రింద లేకుండా చేస్తే పశువుల grazing కు అవకాశం ఉంటుంది. అటువంటి సౌకర్యాలు ప్రభుత్వంవారు కలుగజేయకపోతే రైతులు చాల యిబ్బందులుపడతారు, కష్టపడతారు. పశువం ఎరువులు పెంచాలి అనుకుంటున్నాము. ఎరువులతోగాని వ్యవసాయాభివృద్ధి కాదు, పంటలు పడవు అనుకుంటున్నాము. రైతులు ఎరువులకోసము అడవులలో ఉండే పుల్లలకు, రొట్ట కొచ్చి ఉపయోగించుకోడానికి ప్రతి తడవ permission అంటే చాల కష్టమైన విషయం. పాళ్ళు అడవిలోకి

వెళ్ళి నిజంగా అడవిని నష్టపరచే పని చేస్తే అటువంటిదానికి నష్టపరిహారంగాని కేవలం ఆకురొట్ట తెచ్చుకొనేదానికి అధికారులు అభ్యంతరపెట్టకుండా వాడిని allow చేసేటట్లుగా rules లో ఏర్పాటు చేయవలసి:దని నేను కోరుతున్నాను. అడవులలో నుంచి కట్టెలు తెచ్చుకొని అమ్ముకొని జీవించే బీద ప్రజానీకం ఉన్నారు. వారందరు ప్రక్కనున్న అడవులలో ఉండే కంప, చిన్న చిన్న ఎండు పుల్లలు, పెద్దచెట్లు నష్టపరచకుండా రాలిపోయిన పుల్లలు, వాళ్ళు ఏరుకొని కట్టలు కట్టి నెత్తిమీద పెట్టుకొని తీసుకువచ్చి అమ్ముకోడానికి అవకాశంలేకుండా వాటికి అధికారులు ఎన్నో అభ్యంతరాలు పెడుతున్నారు అటువంటి అభ్యంతరాలను ఏమీ పెట్టకుండా, కొద్దిగా సంవత్సరానికి యింత అని వారు కట్టెలు తెచ్చుకొని అమ్ముకొని బ్రతకడానికిగాను, లైసెన్సు యిచ్చే పద్ధతిని ఏర్పాటు చేసి ఆ అవకాశమును వారికి కల్పించవలసినదిగా, రూల్సులో దానిని పొందుపరచ వలసినదిగా నేను మీ ద్వారా మంత్రిగారిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. తవిటయ్య (శ్రీకాకుళం) :—అధ్యక్షా ! ఈ ఆటవీశాఖామాత్యులు ప్రవేశపెట్టిన బిల్లును నేను బలపరుస్తున్నాను. ఈ సందర్భంలో కొన్ని విషయాలు తమ ద్వారా వారి దృష్టికి తీసుకురావలయుననుకుంటున్నాను.

మన రాష్ట్రంలో అనేక ప్రదేశాలలో అడవులున్నాయి అయితే ఆ అడవులలో అనేకచోట్ల చాలా ఖాళీ భూములున్నాయి. వాటిని మనం సక్రమంగా వినియోగించుకోనడం లేదు. ఫారెస్టు ఆఫీసర్సు ప్రభుత్వానికి ఎప్పుడూ లెక్కలు చూపించడం తప్ప ఆ భూమినంత సక్రమంగా ఉపయోగపడే పద్ధతిలో పెట్టడానికి ఏమీ ప్రయత్నం చేయడంలేదు. కొంతమంది సోదరులు యీ ఫారెస్టు ఆఫీసర్సును మంచి చేసుకొని తమ ప్రయోజనాలకు వాటిని వాడుకుంటున్నారని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. చాలా చోట్ల ఫారెస్టు ఆఫీసర్సు వున్నారు గాని, వారు ఫారెస్టు గార్డుల ద్వారా అన్ని పనులు చేయిస్తున్నారు తప్ప తాము స్వంతంగా చేసినదేమీ నా దృష్టిలోకి రాలేదు. ఈ ఖాళీ భూములను మనం ఎంతో చక్కగా వినియోగించుకోవచ్చును. ఉదాహరణకు— నిమ్మ, అరటి, బత్తాయి వగైరాలను యీ భూములలో వేసినట్లయితే ఎంతో ఆదాయం మనకు వస్తుంది. కొండప్రదేశాలలో చిన్నచిన్న వాగులు ఎన్నో ఉన్నాయి. నేను జయపురం వెడుతున్నప్పుడు చూస్తూవుంటాము. ఆ ప్రాంతాలలో ఎల్లప్పుడూ నీళ్లు వుండే వాగులు ఎన్నో వున్నాయి. ఆ ఖాళీ భూములలో గనుక తోటలు వేస్తే ముందు లేబర్ బ్రతుకుతుంది, ప్రభుత్వానికి ఆదాయం కూడా వస్తుంది. ప్రభుత్వం ఆ విషయాన్ని తప్పకుండా ఆలోచిస్తుందని ఆశిస్తున్నాను. తరువాత మనం బేకు ఎక్కువగా కొంటున్నాం. కాని అది చాలదు. కాఫీ కూడా మనం పెంచుతున్నది చాలదు. వీటిని యింకా ఎక్కువ చేయడానికి ప్రభుత్వం పెంటనే ప్రయత్నించాలి. మనకు ఎంతో లాభదాయకంగా వుండే పనులను మనం చేయడంలేదు. మనం చాలా బద్ధకిస్తున్నాం. ఇప్పటికైనా ప్రభుత్వం యీ విషయంలో శ్రద్ధ తీసుకున్నట్లయితే ప్రభుత్వానికి ఆదాయమూ వస్తుంది, ప్రజలకూడా దానివలన ఎంతో లాభపడతారు. మంత్రిగారు ప్రదేశ

పెట్టిన యీ బిల్లును నేను బలపరుస్తున్నాను. నేను తెలియజేసిన విషయాలను దృష్టిలోకితీసుకుని వెంటనే ఆలోచిస్తారని ఆశిస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ కె. నరసయ్య (పోందూరు):—అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లును నేను బలపరుస్తూ యీ సందర్భములో కొన్ని విషయాలు వారి దృష్టికి తీసుకురావలయుననుకొంటున్నాను. నాకు ముందుమాట్లాడిన సోదరులు ఎన్నో విషయాలు చెప్పారు

మన అడవులలో—ముఖ్యంగా, శ్రీకాకుళం నుండి సోంపేటవరకు చూస్తే బాంబూ ఉత్పత్తి ఎక్కువగా చేస్తున్నట్లుగా కనబడుతుంది. అయితే జమీందారీ అబాలిషన్ తరువాత, ఫారెస్టు డిపార్టుమెంటు క్రిందకు యీ అడవులన్నీ వచ్చినతరువాత, కంట్రాక్టుమీద యీ బాంబునంతా యితరరాష్ట్రాలకు పంపించివేస్తూ వున్నారు. దీనివలన మన అడవులు మనకు ఏమీ ఉపయోగపడకుండా అయిపోతున్నాయి. ఉదాహరణకు ముందసా అడవిఉన్నది. అక్కడనుండి లక్షలటన్నులు యితరరాష్ట్రాలకు పోతున్నది. మన రాష్ట్రంలోని పేపర్ మిల్లుకు దీనివలన కొరతపర్వడుతున్నది. దీనిని వెంటనే ఆపుచేయించాలి. మన రాష్ట్రంలోని పేపరుమిల్లుకు, ఇతరత్రా అక్కడి ప్రజలు యిల్లు కట్టుకోడానికి మన అవసరాలు తీరినతరువాత మిగిలినది యితరరాష్ట్రాలకు పంపే ఏర్పాటుచేయాలి. ఈ విషయాన్ని ప్రభుత్వం వెంటనే దృష్టిలోకి తీసుకుంటుందని ఆశిస్తున్నాను. బాంబూ కొరతవలన యీనాడుమన గ్రామీణులు ఎన్నో యిబ్బందులకు గురి అవుతున్నారు. ఇక అటవీప్రాంత ప్రజలగూర్చి చెప్పాలి. వారునేద్యం చేసుకొనడానికి భూమి యీనాటి వరకూ లభించడం లేదు. నేద్యం చేసుకొనేచోట ఇంతవరకూ పట్టాలులేవు, ఇదిచాలా విచారకరమైన విషయం. రిజర్వు ఫారెస్టు పేరుతో వీరిని తొలగిస్తున్నారు. అందువలన, వారినికూడా యితర లాండ్‌లెస్‌పూర్ వలె గుర్తించి కుటుంబానికి అయిదెకరాలచొప్పున కన్‌ఫర్మ్ చేయవలసినదిగా కోరుతున్నాను. వారు బాటిని అవసరమైనప్పుడు అమ్ముకొనడానికి అవకాశం ఇవ్వాలి. ఇంతకుముందే బావనయ్యగారు కొన్నివిషయాలు చెప్పారు. ఫారెస్టుభూములలో ధనికులు ఆక్రమించుకొన్నది ఎక్కువగా ఉన్నది. ఈ అటవీప్రాంతంలో కోయవారేగాక మరొక రెండు రకాలైనవారు కూడా ఉన్నారు వారిని ఆదివాసి, వార్డి అంటారు. వారిని ట్రైబల్స్‌గా గుర్తించడంలేదు. అయినా వారిని టాక్సెస్ అని వసూలు చేస్తున్నారు. అదికూడా మంత్రిగారు ఆలోచించాలి.

ఇక పీరికిగల విద్యావకాశాలు, ఏజన్సీగా డిక్లేర్ చేసిన ప్రాంతాలతో తప్ప ఏజన్సీగా డిక్లేర్ చేయని ప్రాంతాలలోనివారికి ఎటువంటి విద్యావకాశాలు ఇంతవరకు లేవు. సోంపేట దగ్గరి మందాస అడవిప్రాంతంలో యించుమించు వంద విలేజస్ ఉన్నాయి. అక్కడివారికి ఏరకమైన సౌకర్యాలూ విద్యకు సంబంధించి లేవు. ఒక్క హాస్టల్ లేదు. ఒక్క హయ్యర్ సెకండరీ స్కూల్ కూడా లేదు. నా అభిప్రాయం. కనీసం యాభై గ్రామాలకు ఒకచోటైనా ఒక అప్పర్ ప్రైమరీ స్కూలు, హాస్టల్ అవకాశాలు కలిగించాలని,

ఇకపోతే వారికి వైద్యసహాయం ఏవిధంగా వుందో గమనించండి. ఈ నాన్–ఏజన్సీ ఏరియాస్‌లో నివసించే ప్రజలకు వైద్యసహాయం అంటూ మనం యింతవరకూ ఏమీ కల్పించలేదు. ఆ సౌకర్యమేమీలేదు కనీసం 50 గ్రామాలవారికి హాస్పిటలు సౌకర్యం చేసేటట్లుగా గవర్నమెంటు హాస్పిటలు వుండాలి. గవర్నమెంటు హాస్పిటలు పెట్టలేనిచోట హెల్త్ సెంటర్సు అయినా పెట్టడానికి ప్రయత్నం చేయాలని మనవిచేస్తూ, యీ అవకాశమిచ్చినందుకు అధ్యక్షుల వారికి అభినందనలు చెబుతూ విరమిస్తున్నాను.

(శ్రీ) కె. నారాయణస్వామి (పొదిలి):—అధ్యక్షా, గౌ. ఫారెస్టు మంత్రి గారు ప్రవేశపెట్టిన ఫారెస్టు బిల్లును సమర్థిస్తూ పూర్వం ఎస్టేటు గ్రామాలుగా వుండి, ఫారెస్టులో కలుపుకోబడిన గ్రామాలలో వుండే రైతుల యిబ్బందులకు సంబంధించి కొన్ని విషయాలు తమ దృష్టికి తీసుకువస్తున్నాను. వెంకటగిరి ఎస్టేటుకు సంబంధించి ఫారెస్టుఏరియా వుండేది 1949 లోదానిని ప్రభుత్వం తీసుకున్నతరువాత గవర్నమెంటు ఫారెస్టుక్రింద వుంటుంది అప్పటిరాజులలో రైతులకు ఏమీ యిబ్బందులులేకుండా– కట్టె, కలప రైతులు తెచ్చుకోవడం, పశువులను మేపుకోవడం జరుగుతూవుండేది ఇప్పుడు ఫారెస్టు క్రింద నిర్ణయించిన ప్రాంతమంతాకూడా– ఆ గ్రామాలలోని రైతులు టింబర్ కాకపోయినా, ఫ్యూయల్‌కు పనికివచ్చే కర్రకూడ తెచ్చుకోడానికి వీలులేక–ఫారెస్టు ఉద్యోగస్థుల వల్ల రైతులకు యెక్కువ యిబ్బందులు కలుగుతున్నాయి.

(Mr. Speaker in the Chair)

రైతులు భూములు సాగుచేసుకుంటే ఫారెస్టుభూమి తగ్గిపోతుందనే అనుమానం ఆ డిపార్టుమెంటువారికి వుండవచ్చు కాని, అది సాగుకు పనికివచ్చే భూమి కూడ కాదు. గడ్డిగూడ మొలచే భూమికాదు రైతులను యిబ్బంది పెట్టడం తప్ప ప్రభుత్వానికి లాభంవచ్చేది కూడలేదు. అటువంటి భూములన్నిటినికూడ ఫారెస్టు ఏరియానుంచి మినహాయించాలని కోరుతున్నాను. మాప్రాంతములో కొన్నికొన్ని ప్రయివేటుభూములలో చౌకచెట్లు వేయడంజరుగుతుంది ఫారెస్టు డిపార్టుమెంటువారు కూడ కొన్ని చౌకతోటలు పెంచి, వేలాలువేయడం జరుగుతోంది కాని, ప్రయివేటు భూములలో తోటలువేసుకొన్న వారుకూడ తోటలుకొట్టి అమ్ముకోవాలంటే ఫారెస్టు డిపార్టుమెంటువారి పర్మిషను కావలసి వుంటోంది. ఇప్పుడు నిర్బంధాలవల్ల, పది, ఇరవై టన్నుల చౌకతోపులున్న వారుకూడ ఫారెస్టు డిపార్టుమెంటు ఆఫీసర్సు చుట్టూ తిరిగి, వారు ఇన్‌స్పెక్షన్ చేసి, పర్మిషన్ యివ్వాలంటే దానివల్ల రైతులు యిబ్బంది పడుతున్నారు ఎవరైనాతెలిసో, తెలియకో ఒక బండి చౌక కర్ర తీసుకుపోతుంటే ఫారెస్టు డిపార్టుమెంటువారు పట్టుకొని యిబ్బంది పెట్టడం జరుగుతోంది. ఫారెస్టు డిపార్టుమెంటు వారు తమ తోపులు కాపుదల చేసుకోడానికి బదులు ప్రయివేటువారి తోపులుకూడా వారి పర్మిషను లేకుండా కొట్టకూడదు అంటున్నారు. ఫారెస్టు లాండ్స్‌కు ఆనుకొని ఇంతదూరం అని ఒకదూరం నిర్ణయించి ఆ దూరం లోపల వుండే ప్రయివేటు భూములలోకూడా కలప కొట్టినప్పుడు పర్మిషను కావాలంటే సమంజసంగా వుంటుంది కాని ఇప్పుడు పద్ధతి సబబుగా లేదు. దీనిని సవరించాలని కోరుతున్నాను.

ఫారెస్టులలో ప్లాన్టేషను పెట్టుతున్నారు. ఏ పైరుకైనా దుక్కి దున్ని చేయడం ఎంత అవసరమో అట్లాగే అడవులలో చెట్లు పెంచడానికి కూడ భూములను సరైన పద్ధతులలో చేయడం అవసరం. బీడు భూములనే సాధారణంగా అడవులలో ప్లాన్టేషనుకు పెడతారు. వాటిని బాడుగ నాగళ్లతో అడవిశాఖవారు దున్నించుతారు, బాడుగ క్రింద ఎక్కువ డబ్బు ఖర్చు అవుతోంది. చెట్లు పెట్టిన మరుసటి రోజునుంచి గడ్డి అంతా అల్లుకపోవడం. ఆ గడ్డి పీకడానికి ఎకరానికి పేల రూపాయలు ఖర్చు కావడం జరుగుతోంది. అందులోనే యీ చెట్లుకూడ పోతున్నాయి. ట్రాక్టరుల వ్యవసాయం ఎందుకు చేయడంలేదో నాకు అర్థం కావడం లేదు. బీడు భూములను దున్ని ఒక సంవత్సరము అట్టే పెట్టి మరుసటి సంవత్సరం ప్లాన్టేషను చేస్తే బాగుంటుంది. చెట్లు బాగా రావడానికి వీలుంటుంది. ఫారెస్టు డిపార్టుమెంటులో ఒక్కొక్క సర్కిలుకు ఒక ట్రాక్టరు అయినా వుంచి ప్లాన్టేషను చేయవలసిన భూమిని ముందు సంవత్సరము ట్రాక్టరు వ్యవసాయం చేసి, మరుసటి సంవత్సరము ప్లాన్టేషను చేస్తే, తక్కువ ఖర్చుతో ఎక్కువ అభివృద్ధి అవుతుంది. ఫారెస్టుడిపార్టుమెంటు స్వాధీనములోవుంది, అడవిలేని భూములు చాలా వున్నాయి. ఆటువంటి చోట డిపార్టుమెంటువారు చౌకచెట్లు వేస్తున్నారు, వారిక్రింద వుండే అధికారి ఎకరాలలో డిపార్టుమెంటువారే చేయడం సాధ్యమయ్యేది కాదు. ఏటా కొన్ని వందల ఎకరాలలో మాత్రమే పెడుతున్నారు, మిగతా భూమంతా ఖాళీగా వుంటోంది. అందువల్ల, చౌకచెట్లుగాని, జీడిమామిడిచెట్లుగాని ప్రభుత్వం ఏదీ చేయాలనుకుంటే అది వేసే పరుతుమీద రైతులకు లీజుకు ఎందుకు యివ్వకూడదో నాకు అర్థం కావడంలేదు. అట్లా యిస్తే, రైతులు ముందుకు వచ్చి ఫారెస్టు డిపార్టుమెంటుకు తోడ్పడతారు కాబట్టి అది చేయించవలసిందని కోరుతున్నాను. ప్రభుత్వానికికూడ ఎక్కువ ఖర్చు లేకుండా వుంటుంది. ఆదాయంకూడ వస్తుంది. ప్రభుత్వం దీనిని గురించి వెంటనే ఆలోచించి ఒక నిర్ణయానికి వస్తే చాలా ప్రాంతాలలో రైతులు ఫారెస్టు భూములను లీజుకు తీసుకొని చేస్తారు. కొన్ని ఫారెస్టు ప్రాంతాలలో ప్రభాస్కండమైన అడవులున్నాయి, రవాణా సౌకర్యాలు లేక పాటలు—జేయం చూడినప్పుడు యిబ్బందిగా వుంటోంది.

ఫారెస్టు కూపులు వేలం పెట్టేటపుడు చాలా తక్కువ ధరకు పెట్టడం జరుగుతోంది. Conveyance మార్గాలు లేనందువల్ల, ఫారెస్టులు ఎక్కువగా ఉండే ప్రాంతాలలో సరియైన రోడ్డు మార్గాలు నిర్మిస్తే కలప వ్యాపారం ఎక్కువగా చేసుకోడానికి ఎక్కువ ధర పెట్టి కూపులు కొనడానికి వీలుంటుంది, ఫారెస్టులు ఎక్కువగా పెరిగే అవకాశం ఉంది. ప్రతి సంవత్సరం 10 లక్షల రూపాయల వరకు ఈ ప్రాంతాలలో ఆదాయం పెరిగే అవకాశం ఉంది, ఎక్కువగా డబ్బు ఖర్చు చేసి అయినా ఫారెస్టు రోడ్లను అభివృద్ధి చేయాలని కోరుతున్నాను. వాగులు ఉన్నచోట్ల బ్రిడ్జిలు కట్టిస్తే రవాణా మార్గాలు ఏర్పడతాయి, ఫారెస్టు అభివృద్ధికి ఉపయోగపడుతుంది. వీటిని గురించి ఆలోచించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

Mr SPEAKER –I am to announce to the House that amendments in respect of the following Bills will be received upto 3 p m. on 20th November 1966 i. e tomorrow –

1 The Andhra Pradesh General Sales Tax (Second Amendment Bill,) 1966,
2 The Andhra Pradesh Sales of Motor Spirit (Taxation (Amendment) Bill, 1966,
3 The Osmania University (Third Amendment) Bill, 1966,
4 The Sri Venkateswara University (Third Amendment) Bill, 1966

(శ్రీ) జి. రామస్వామి రెడ్డి (పెద్దకూరపాడు).– అధ్యక్షా, ఈ ఫారెస్టు బిల్లును వ్యవధి లేకపోవడంవల్ల నేను పరిశీలన చేయలేక పోయాను, కాని నా అనుభవంలోని కొన్ని విషయాలు చెప్పి సెలవు తీసుకుంటాను ఈ బిల్లు చాలా సమగ్రంగా పటిష్టంగా ఎన్నో కట్టుదిట్టాలతో బందోబస్తుతో చేసిన బిల్లు ఈనాటి పరిస్థితులలో ఇంత బందోబస్తు అవసరమేమో కాని ఫారెస్టు ఆఫీసర్ల discretion కు వదలిపెట్టడం వల్ల మంచి, చెడూ కూడా చేయడానికి అవకాశం ఉంది. వారు విచక్షణాజ్ఞానాన్ని న్యాయ దృష్టితో పరిశీలిస్తే ఫారెస్టుల రక్షణకు చాలా ఉపయోగంగా ఉంటుంది, విచక్షణాజ్ఞానం సరిగా ఉపయోగించకపోయినట్లయితే రైతాంగానికి ప్రజానీకానికి కొన్ని ఇబ్బందులు కలుగుతాయి గుంటూరు జిల్లాలో నానీయోజకవర్గానికి సంబంధించి దాదాపుపనికి మాలిన ఫారెస్టులు ప్రభుత్వం వారికి రిజర్వ్ చేసింది, వైశాల్యం తెలియదు కాని 60.70 మైళ్ల పొడువునా 3,4 మైళ్ల చిల్లర ఫారెస్టు ఉన్నది దాని వల్ల ప్రభుత్వానికి ఆదాయం రావడంలేదు. వర్షాలకు చెట్లు కూడా లేవు ఇటువంటి ఫారెస్టులు వృథాగా పోతున్నాయి ప్లానింగ్ వచ్చిన తరువాత దేశంలో వర్షాలు కావాలన్నా, పశువులకు గ్రాసము కావాలన్నా ఫారెస్టులు అభివృద్ధి కావాలని చెప్పడం జరిగింది కాని మనం అనుకున్న ప్రకారం జరగడం లేదు ఫారెస్టు డిపార్టుమెంటుకు చాలా అధికారాలు ఇచ్చాము. సెంట్రల్ ఎక్సైజ్ కంటె పటిష్టమైన అధికారాలు యిచ్చాము. ఏ డిపార్టుమెంటుకు లేని అధికారాలు యిచ్చాము. అవసరమే, కాని అనుకున్నట్లు కార్యక్రమాలు మాత్రం నెరవేరడం లేదు ఒక phased programme ప్రకారం ఖచ్చితంగా అమలు చేసుకోవాలి. ఫారెస్టులన్నీ అభివృద్ధి చేసుకోవాలనే విషయమై ఎవరికి ఎటువంటి అభిప్రాయ భేదాలు లేవు. Waste lands ఎక్కువగా ఉన్నాయి గ్రామాలకు అందుబాటులో 50 గజాలులోపుగా ఫారెస్టులున్నాయి. పశువులు తిరగడానికి అనేక విధాలుగా గ్రామస్థులకు ఇబ్బందులు కలుగుతున్నాయి ఒక high power committee ని వేసి ఫారెస్టులలో కలపవలసినవి, క్రొత్తగా కలపవలసిన వాటిని, విడగొట్టవలసిన వాటిని క్షుణ్ణంగా పరిశీలన చేసి ఒక రిపోర్టు submit చేస్తే ప్రభుత్వం దానిపై నిర్ణయాలు తీసుకోవడానికి అవకాశం ఉంటుంది నాకు తెలిసిన గ్రామాలలో ఇండ్ల మధ్య forest boundaries ఉన్నాయి, ఎడారుల మాదిరి ఉన్నాయి. చెట్లు లేవు, హరిజనులు, భూములు లేని వారు అడిగినా ఇవ్వడం లేదు. స్మశానం పెట్టుకోడానికి కూడా అవకాశం ఇవ్వడం లేదు.

(Sri. P. Gunnaiah — in Chair)

గ్రామానికి కనీసం మూడు నాలుగు మైళ్ల దూరంలో ఫారెస్టును తొలగించాలని చెబుతున్నాను. రైతాంగానికి ప్రజానీకానికి ఇబ్బందిగా ఉంది కాబట్టి ప్రభుత్వం ఈ విషయమై తక్షణమే పరిశీలించాలని కోరుతున్నాను. ఫారెస్టుల అభివృద్ధికి మేకలు ఆటంకం కలిగిస్తాయనే దృష్టితో మేకలకు అవకాశం ఇవ్వడంలేదు. వాటికి, పరిస్థితులను బట్టి, separateగా కూపులను ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. అడవికట్టెను బొగ్గుగా మార్చడానికి కొన్ని కూపులను ఏ విధంగా నిర్ణయిస్తున్నామో ఆ విధంగా separate గా మేకలకు కూపులను నిర్ణయించాలని కోరుతున్నాను. ప్రవేటు వ్యక్తులైనా సంస్థలైనా పాడి పరిశ్రమలను అభివృద్ధి చేసే వ్యక్తులు ముందుకు వస్తేఅనుకూలమైన చోట్ల కొలుకు ఇచ్చి పశుసంవదను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం పాటుపడాలని కోరుతున్నాను. ఎండు కట్టెలను తలమోపులుగా తెచ్చుకోడానికి ప్రభుత్వం కొంత ఉదారంగా ఆలోచించాలని కోరుతున్నాను. నానియోజక వర్గంలో ఫారెస్టులో మూడు గ్రామాలున్నాయి. ఒక గ్రామం నుంచి మరొక గ్రామం వెళ్లాలంటే 14 మైళ్లు అడవిలో వెళ్లవలసిన పరిస్థితి కూడా ఉన్నది. ఫారెస్టు రోడ్డు తప్ప మరొక మార్గం లేదు. జిల్లా పరిషత్తు కాని highways వారు కాని రోడ్లు వేయడానికి అవకాశాలు లేవు పది సంవత్సరాల క్రితం 1956 వ సంవత్సరంలో ఫారెస్టు రోడ్లు కొద్దిగా మంచి condition లో ఉండేవి. ఎండా కాలం జీపులో నైనా పోవడానికి అవకాశం ఉండేది. ఒక గ్రామం నుంచి మరొక గ్రామం ఎడ్ల బండ్లు కూడా పోవడానికి రహదారి సౌకర్యాలు లేని చోట కొంత amount ఖర్చు అయినా అటువంటి ఏర్పాట్లు చేయాలి. వెంకటాయపాలెం నుంచి కచ్చరపాలెం రెండు మైళ్లు ఉన్నది అక్కడ బాని త్రవ్వించడానికి రెండు వేలు విరాళం ఇవ్వడానికి ముందుకు వస్తే పిటిషన్ ఫారెస్టు ఆఫీసరుకు ఇచ్చాను. ఎవరికి నష్టం ఏమీ ఉండదు. రూల్సు కూడా అనుమతిస్తున్నాయి. దానికి Chief Conservator of Forests అనుమతి కావాలన్నారు. ఇటువంటి వాటిని ప్రత్యేకమైన cases గా భావించి ఇటువంటి వసతులు కలిగించడానికి పర్మిట్లు సులువుగా ఇవ్వాలని కోరుతున్నాను. సత్తెనపల్లి తాలూకా, చోతలూరు tenants co-operative's ociety క్రింద భూములు లేని అనేక జాతులవారు బోయ, నిమ్న జాతులవారు 800 కుటుంబాల వారు వెయ్యి ఎకరాల భూమిని సాగుకు వీలుగా ఉన్న దానిని గురించి ఎన్ని సంవత్సరాలుగానో ఆందోళన చేయడం ప్రభుత్వ దృష్టిలో ఉన్నది. ఆ సందర్భంలో కమ్యూనిస్టుపార్టివారు—వారు యిక్కడలేరు కాబట్టి చెప్పుకొనవలసినవనిలేదు—వారు బంజరు సత్యాగ్రహం లేవదీశారు, లేవదీసినప్పటికిని, ధ్యేమీ ఉద్రేకానికి లోనుకాకుండా శాంతియుతమైన సక్రమమైన దరఖాస్తులు పెట్టుకుని ప్రభుత్వం ఆ దృష్టిలో ఉండి, రివిన్యూవారిదా, ఫారెస్టువారిదా, రిజర్వుడా, అన్‌రిజర్వుడా, సర్వేడా, అన్‌సర్వేడా అనేది యెవరికీ అర్థం కాకుండాఉంది. అయితే రివిన్యూబోర్డులో గుంటూరు జిల్లాపరిషత్తు చైర్మన్ గారు వీరందరుకలిసి వ్యవహారంచేస్తే కలెక్టరుగారు స్వయముగాచూసి సంతోషించి ఫిక్సాఫ్ కాలుకు యిచ్చారు 800 ఎకరాలు. దాదాపు 10

గ్రామాలకు సంబంధించి 300 కుటుంబాలు సాగుచేసుకున్నారు. ఫారెస్టు డిపార్టుమెంటుకుగాని, ఆశించినటువంటి బిల్లులో అనుకున్నటువంటి ఆదేశాలకుగాని యేమాత్రం అడ్డురాదు. అవసరమైతే చీఫ్ కన్సర్ వేటరుగారు ఒకడఫా స్వయముగావెళ్లి విధానం పరిష్కారం చేయాలని కోరుతున్నాను మాజిల్లాలో సాగుకు వీలుగాఉండి మొక్కమొలవడానికి వీలులేని ప్రదేశాలలో సహకార సంఘాలద్వారా ముందుకు వస్తున్నారు. ప్రత్యేకంగా ఒకటి రెండు రోజులలోనైనా చీఫ్ కన్సర్ వేటరుగారు ప్రత్యేక శ్రద్ధ వహించి సహకార సంఘాలకు యిచ్చే పద్ధతిన ప్రజలను ఆదుకోవలసినదని కోరుతున్నాను. మాజిల్లాకు సంబంధించినంతవరకు మాజిల్లా వైశాల్యంలో యెంతయితే అడవి ఉండాలనో అంత అడవి న్యాయంగా లేదు వారు చెప్పిన లెక్కల ప్రకారం లేనప్పటికీ నాలుగు సంవత్సరాలు, అయిదు సంవత్సరాలు, కార్యక్రమం వేసుకుని పెద ఫారెస్టును పెంచడానికి ప్రయత్నం చేయాలి ఫారెస్టుకు బ్లాకు అయి అడ్డంవస్తుందనే అడ్డంకులులేవు ఆభ్యంతరంలేదు, నిరభ్యంతరంగా డిపార్టుమెంటువారు అడవినిపెంచి బీద ప్రజానీకానికి భోధన్ కోఆపరేటివు సొసయిటీకి భూములు యిప్పించి 300 కుటుంబాలను కాపాడవలసినదని మవవి చేస్తూ తమకు ధన్యవాదాలు చెబుతున్నాను.

శ్రీ ఎన్. చిన్నఅప్పలనాయుడు (పరవడ) :—అధ్యక్షా, గౌరవ నీయులైన మంత్రిగారు యింటిగ్రేటెడ్ ఫారెస్టు బిల్లును తీసుక వచ్చినందుకు వారిని అభినందిస్తూ కొన్ని ముఖ్యమైన విషయాలు మనవిచేయ దలచుకున్నాను. మనకు అడవులు మన జీవితాలతో ముడివేసుకొని ఉన్నవి అడవులు ఎక్కడైతే యెక్కువగా ఉంటాయో అక్కడ వర్షాలు అధికంగా పడడం దానిమూలంగా ఎంతో ఆహ్లాదకరం సస్యశ్యామలంగా ఉండడం సువిదితమే. ఈనాటినుంచే కాదు, ఆనాటినుంచి జరుగుతున్న విషయము, ప్రభుత్వ ఆదాయము పెంచుకొనడానికి, తరువాత ప్రకృతివల్ల సాధించదలుచుకున్న వర్షం గురించి ఫారెస్టు రెయిజు చేస్తున్నారు. కాని ఫారెస్టుడిపార్టుమెంటు మనకు అడవులు యెంత ముఖ్యమో పశువులుకూడా అంతే ముఖ్యమని గుర్తించాలి. పశువులు మేపుకొనడానికి యిందులో ఎక్జెంప్షన్ యిస్తామని చెబుతున్నారు కాని మేకలకు యెందుచేత యివ్వరో బోధపడడంలేదు మేకలు మేస్తే అడవి నాశనం అయిపోతుందని ప్రభుత్వం అనుకుంటున్నదేమో. కాని ప్రత్యక్షంగా గ్రామాలలో రిజర్వు ఫారెస్టు యేరియాకు వెళ్ళిచూస్తే అక్కడ ఉన్నే లోకల్ ఆఫీసర్సు, విలేజర్సు కోయిన్సైడ్ అయి డబ్బు తీసుకుని అడవులలోకి విధిగా మేకలను విడచిపెడుతున్నారు. దానివల్ల యీనాటికి మేకసంపద మనకు మిగిలివుంది అంటే ఆ విధముగా ఉద్యోగస్తులను లోపుచేసుకొని ప్రజలు కొంతవరకు యీ సంతతిని నిలబెట్టారని ప్రత్యేకంగా చెబుతున్నాను. అందువల్ల మేకలవల్ల కేవలం అడవి నష్టం అయిపోతుందంటే మేకలు యీనాడు పద్ధతికి విరుద్ధముగా అడవులలో మేస్తున్నప్పటికి అడవులు పెరవలపు అవుతున్నాయి. అదే పాయింటుమీద అడవులు నాశనం అయి పోతాయని మేకలకు పల్లికుగా పర్మిషను యివ్వకపోవడం చాలా అన్యాయం

హాస్యాస్పదంకూడా అవుతుంది వసూలు చేసినడబ్బు అక్రమంగా ఉద్యోగులకు పోతుంది. అది మన స్టేటు రెవెన్యూకి కలవాలంటే దానికి పర్మిటు పద్ధతిలైన పర్మిషను యిస్తే యెక్కువనష్టం ఉండదు. ఒకవేళ నష్టం వస్తుంది అనుకుంటే యిప్పుడు చార్‌కోల్ కూపులు, వెదురు కూపులు, అనేక రకాలుగా వెడుతున్నారు, దీనికికూడా రిజర్వు యేరియాకు అరమైలు మీదను మేగలకు. పశువులకు ప్రత్యేక ప్రాంతంగా నిర్ణయించి, అవైన పనికివచ్చే గలప చేకుగాని, మద్దిగాని వేస్తే పాడవుతుందనే దిగులు ఉండదు. దానికిందర యేరియా ప్రొటెక్షన్ యిస్తుంది. ఒకవంక పశువులకు మేగలకు అవకాశం సృష్టించినట్లు అవుతుంది, రెండవ వంక మీరు చెంచే విలువైన కలపను ప్రొటెక్టు చేయడానికి యిన్సెన్టివ్‌గా పనిచేస్తుంది. అందుచేత మేగలకు పర్మిషను యివ్వాలని ప్రత్యేకంగా కోరుతున్నాను. అంతేకాకుండా ఫారెస్టు ప్రాంతంలో మనకు ఉన్న గ్రామాలు యించుమించు కొండల ప్రక్కన ఉన్న గ్రామాలుకూడా ఉన్నాయి. ఆ గ్రామాలకు వెళ్ళడానికి త్రోవలులేని పరిస్థితులున్నాయి. కమ్యూనిటీ డెవలప్‌మెంటు వచ్చిన తరువాత ప్రతిగ్రామానికి రోడ్సు వేయాలని యెంతో ముందుకు వస్తున్నారు. అయినప్పటికి యిక్కడ వచ్చిన యిబ్బందల్లా ఫారెస్టు డిపార్టుమెంటు రోడ్సు గురించి ఫార్మేషన్ చేద్దామంటే పర్మిషను యివ్వడంలేదు, ఉదాహరణకు ఆరు సంవత్సరాలక్రితం 1960 లో ఫారెస్టు డిపార్టుమెంటు విశాఖపట్టణంలో సబ్బవరం పంచాయతి సమితి నారుపాడునుంచి ఆరుపాకవరకు రోడ్డు ఫార్మేషనుకు పర్మిషను యివ్వమంటే యింతవరకు రాలేదు. 1964 తరువాత ఎలక్షను అయిన తరువాత యింకొక రిజర్వేషను చేసి పిటిషను పెట్టినప్పటికీ యీనాటికికూడా ఫారెస్టుడిపార్టుమెంటు పర్మిషను యివ్వడం లేదు. ప్రజలు యిబ్బందిపడుతున్నారు. ఇంకొక విషయం ఏమిటంటే ఫారెస్టుడిపార్టుమెంటు అఫీషియల్సుకి కూడా కొండచుట్టూ తిరగవలసిన అవసరంవుంది. డిస్ట్రిక్టు అఫీషియల్సు మాకొండ యేరియా తిరిగినట్టు బోధపడడంలేదు. కమ్యూనికేషన్సులేవు, జీప్సు వెళ్ళవు. డిపార్టుమెంటు రోడ్సు ఫార్మేషను చేయకపోయినా పంచాయతీ సమితి ముందుకు వచ్చినప్పుడు పర్మిషను అయినా యివ్వాలని కోరుతున్నాను అదే కాకుండా అనేకగ్రామాలు ఫారెస్టును ఆనుకుని ఉన్నాయి. ఫారెస్టుమధ్య గ్రామాలున్నాయి. రాయి లేకపోతే యేపనికి అవకాశం లేకుండా పోతుంది. ఫారెస్టు యేరియాలో రాయితీస్తే కేసులు పెడుతున్నారు. రాయి తీయక గత్యంతరంలేదు. పర్మిషను యివ్వడానికి ఫారెస్టు ఆఫీసర్సు మాకు అవకాశంలేదు, సి. సి. గారితోనే పవర్సు వెస్టు అయి ఉన్నాయి అక్కడ పెటిషను పెట్టుకోండి అన్నారు తొమ్మిది నెలల క్రితం చీఫ్ కన్సర్వేటరుకు పిటిషను యిచ్చారు. రమారమి సంవత్సరం అవుతోంది వారు కలెక్టరు గారికి పంపించారు. డిస్ట్రిక్టు ఆఫీసులో పోయి కనుక్కుంటే కాగితాలు గల్లంతు అయినవి. వాటికంపెంట్సు కెళియవు, మరొక పెటిషను యిమ్మన్నారు. మరొక పెటిషను యిచ్చినప్పటికి పర్మిషను యివ్వడం జరగలేదు. ఇబ్బందులు పడేది ప్రజలుగాని అఫిషయల్సు కాదు, ఫారెస్టు యేరియాలో ప్రజలు యిబ్బంది పడకుండా

ఫారెస్టు సంపదను సంరక్షించుకోవాలంటే ప్రజలకు కోఆపరేషను కూడా ఉండాలని గుర్తించాలి.

అందుచేత వారికివున్న అవసరాలు తీర్చాలని, వారి శాలూకు సహకారము ప్రభుత్వము తీసుకోవాలని మనవిచేస్తున్నాను ప్రజల శాలూకు అవసరాలు తీర్చకూడదు వారిని నిర్లక్ష్యముచేయాలి. మన సంపదకు protection జరగాలి అంటే ప్రభుత్వముపెట్టే ఉద్యోగస్థులు చాల తక్కువ గ్రామస్థుల సహకారము వున్నపుడే చాల అభివృద్ధిచెందుతుందని మనవిచేస్తున్నాను ప్రభుత్వము శాలూకు భూములను అడవుల క్రింద convert చేయడానికి అవకాశము కల్పించారు. Private lands పట్టాదారుల భూములుకూడ అవసరమువస్తే తీసుకోడానికి అవకాశము ఇందులో కల్పించారు. చాలవరకు ఫారెస్టు డిపార్టుమెంటు క్రింద వున్న భూములే vacant గా వున్నవి. అదనముగా తీసుకోవలసిన అవసరము లేదు అనుకోండి తీసుకోవలసివచ్చినప్పటికి ట్రిబ్యునల్ కి పంపడము చాల వాస్తవ్యస్పదము దీనిని జుడీషియరీకి పంపినపుడు రైతుయొక్క న్యాయము ధర్మము, హక్కునిలబడుతుందని చెప్పడానికి అవకాశము వుంటుంది. ఈ డిపార్టుమెంట్ కాము రెవెన్యూ డిపార్టుమెంటు కూడ తగాదా వచ్చినపుడు సుప్రీమ్ కోర్టుకు వెళ్లడానికి కూడ అవకాశమువుంది. కాని ఈ డిపార్టుమెంటుకు సంబంధించి ట్రిబ్యునల్స్‌తోనే సరిపెట్టవలసిన అవసరము ఎందుకు కల్గినదో నాకు బోధపడ్డము లేదు. అందువల్ల ఈ క్లాజును జుడీషియరీకి పంపడానికి వీలుగా మార్చవలయాలని కోరుతున్నాను.

ఇంతవరకు ప్రజలు సరుగుడు తోటలు అవి వంటచెరకు, కలపకు సంబంధించినవి commercial line లో తమ స్వంత భూములలో వేసుకొనడము జరుగుతున్నది మా విశాఖపట్టణము జిల్లా కరువు ప్రాంతము, మెట్టప్రాంతము అయివుంది. ప్రతి గ్రామములో సరుగుడు తోటలు లేని area వుండదు. మామిడి, చింత తోటలు పెంచుతాము. ఈ నాడు అమ్ముకోవలసి వచ్చినపుడు ఫారెస్టు డిపార్టుమెంటు దగ్గరకు పోయి transit permit తీసుకోవాలని చెబుతున్నారు అది సాధ్యము కాని పని చాలవరకు ఇంత క్రితమే cases పెట్టడం జరిగింది ఇప్పుడు ప్రభుత్వము పెంచుతున్నది అని చెబుతున్నాను. ప్రభుత్వము కొండలపైన అనేకము valuable timber పెంచుతారు. ఈ commercial crop ప్రజల దగ్గర నుంచి ప్రభుత్వము తీసుకుని business line లో చేస్తాము అంటే చాల ఇబ్బందులతో కూడుకున్న విషయము. ఈ permit Forest Department దగ్గర నుంచికాక పంచాయితీలు యిచ్చేరకముగావుంటే ఎట్టి ఆటంకములేకుండా వుంటుంది. పంచాయత్స్ బిల్లు pass చేసుకొన్నపుడు ఒక విషయము అనుకొనడము జరిగింది ఇటువంటి పోరంబోకు భూములు, forests పెంచడానికి అవకాశమువున్న భూములు పంచాయతీలకు entrust చేస్తే పంచాయతీల రెవెన్యూ ఎక్కువ అవడానికి అవకాశము వుంటుంది ప్రతిసారి పంచాయతీలకు డబ్బుకావాలని అడగవలసిన వత్తిడి తగ్గుతుందని మనవిచేస్తున్నాను. అడవి సంపదను కంట్రాక్టర్సు దొంగతనమువల్లగాని, wilful గా గాని పట్టుకొని వెళ్లినదికాదు. Official knowledge తో పట్టుకొని వెడుతున్నారవేది ఎవడా

ర్థము దొంగతనము చెప్పి చేసిన దయినా ఒకటే చెప్పకుండా పట్టుకొని పోయిన దయినా ఒకటే case పెట్టేటపుడు officials కి దీనిలో భాగముపుందని తెలిస్తే వారికికూడ చట్ట ప్రకారము శిక్షపుండాలి.

ఇక ఎండుపుల్లలను ప్రక్కనపున్న పీక ప్రజానీకము వెళ్లి తెచ్చుకొంటారు వారికి restriction పుండడానికి వీలులేదు ఏమైన charge చేయదలచుకొంటే మోపుకు ఏ అణాయో, రెండు అణాలో చార్జిపెట్టి లై సెన్సు ఇస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. ఇక private lands తీసుకొనేటపుడు ఆ భూములను తీసుకొనడానికి ముందే value కట్టించి, రైతుకు డబ్బు ముట్టిన తరువాత ఆ భూములను తీసుకోవాలని. అంతవరకు ఆ lands తీసుకొనకూడదని మనవి చేస్తున్నాను.

(శ్రీ) కీర్తి చంద్రదేవ్ :— అధ్యక్షా, నేమరు కుర్చీలో పుండడము, నాకు ఈ అవకాశము రావడము చాల ఆనందదాయకముగా పుంది. నేను పేరు ఇవ్వలేదు. ఎట్లా వా పేరు పిలిచారో ఆశ్చర్యముగా పుంది. ఈ ఫారెస్టు బిల్లును బలపరుస్తూ కొన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ఫారెస్టు సంపదలో చాల దుబారా జరుగుతున్నది. కట్టెలు సరిగా ప్రజలకు అందడము లేదు. చానికి ఆటంకాలున్నవని చెప్పవలసి పుంటుంది. Distribution of coups నరసయ్యగారు చెప్పినట్లు bamboo పేపరు ఫ్యాక్టరీకి చాల అవసరము Demarcation of coups సకాలములో జరుగకపోతే ఈ coups ను దుబారా చేసి కంట్రాక్టర్సు తీసుకొని పోవడము. కంట్రాక్టర్సు, ఉద్యోగస్థులు లాలూచీపడి ఇది అంతా చేయడము జరుగుతున్నది.

ఇక సబాయి గ్రాస్ అని పుంది. అది పేపరు ఇండస్ట్రీకి చాలాఅవసరము. చానిని develop చేయవలసిన అవసరం వున్నది. అది develop చేస్తే foreign market లో ఎక్కువ లాభము పుంటుంది. అది మంత్రిగారు పరిశీలనచేయాలని కోరుతున్నాను.

Timber కి కాల పరిమితి పుంది పాడై పోయే దశలో కొట్టి దుబారా చేస్తున్నారు. ఆ విషయములోకూడ గట్టిచర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

Tribal Corporation పుంది. చాని ద్వారా forest produce అంతా బజారుకు వచ్చి sale చేస్తారు. వారికి priority ఇవ్వవలసినదే. అన్ని materials కి priority ఇవ్వడము లేదు. మందులకు కావలసిన సామాగ్రులు చాల వున్నవి వాటిని Tribal Corporation కు ఇస్తున్నారు. కంట్రాక్టర్సు కార్పొరేషన్ వద్దకుపోయి కొనక, direct గా spot కి వెళ్ళి కొని, sale చేస్తున్నారు. అందువల్ల అటువంటి materials కార్పొరేషన్‌కు ఇవ్వకుండా direct గా కంట్రాక్టర్లకే ఇస్తే మంచిదని మనవి చేస్తున్నాను. కాజురీన ప్లాంటేషన్ పుంది. సోంపేట, బారువా ఇచ్చాపురం ప్రాంతాలలో చాలా wasteland forest area క్రింద పుంది. అక్కడ కాజురీన ప్లాంటేషన్ చేస్తున్నారు కాని సక్రమమైన శ్రద్ధ తీసుకొనడము లేదు, ఎలా చేస్తే ఎక్కువ production

వస్తుందో experts ని పెట్టి పరిశీలన చేయించాలని కోరుతూ అధ్యక్షులవారికి ధన్యవాదాలు చెబుతూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి నరసారెడ్డి (నిర్మల్).— అధ్యక్షా, అటవీశాఖామాత్యులు ప్రవేశ పెట్టిన ఈ బిల్లును బలపరుస్తున్నాను, జాయింట్ సెలక్ట్ కమిటీ మెంబరుగా నాకు ప్రతి క్లాజును పరిశీలనచేసే అవకాశం చిక్కింది రాయలసీమలో, సర్కార్స్‌లో, తెలంగాణాలో పర్యటించి, ఇక్కడ మీటింగులలోనూ ఓరల్ ఎవిడెన్సు తీసికొని సమగ్రంగా జాయింట్ సెలక్టు కమిటి రిపోర్టు తయారు చేసినందుకు మంత్రిగారికి ధన్యవాదాలు అర్పిస్తున్నాను. జాయింట్ సెలక్టు కమిటీ మీటింగులో ఎన్నో ఎమెండ్ మెంట్స్ అంగీకరించి అన్ని సెక్షన్స్‌కి సరిపోయేవిధంగా ఈబిల్లు రూపొందించ బడింది, కాని ప్రతిపక్ష సభ్యులు కొందరు డిసెంట్ నోట్ ఇచ్చారు. ముఖ్యంగా ఈ బిల్లులోని క్లాజు 2 లో రిజర్వ్ ఫారెస్ట్ చేసేకొరకు ప్రభుత్వం తరపునుండి notify చేస్తే అన్‌కల్టివబుల్ వేస్ట్ తప్ప యింకా వేరే lands తీసికొనే అవసరం లేదు. అందుకే మేము అంగీకరించము అని వారు డిసెంట్‌నోట్‌లో చెప్పారు. స్టాటిస్టిక్స్ చూస్తే 24% కంటే ఎక్కువ మన రాష్ట్రంలో అడవి లేదు. ఆలిండియా స్టాటిస్టిక్స్ చూస్తే ప్రతి రాష్ట్రంలోను 33% కు తక్కువ అడవి ఉంటే అది వ్యవసాయానికి, వర్షపాతానికి పాగుండదని నిపుణులు, ఫారెస్ట్ కౌన్సిల్ వారు చెప్పారు అందుకే reserve forest పెంచాలని వారు సూచించారు. ఈ నాడు రాజీనామా పెట్టివెళ్ళిన సభ్యులు డిసెంట్ నోట్‌లో 24% కాక 33⅓% కావాలంటే ఫుల్ ఆడినెస్ కాని లేక, అది అసంభవం అనివారు ప్రకటించారు. అడవి అనేది నేచురల్ వెల్త్ అడవిని పెంచటంవల్ల మనకు వచ్చే లాభాలను వివరించేఅవసరం లేదు. Even at the nation's cost ఆక్కడక్కడ waste land విడిచేబదులు 33% అడవిని పెంచటం అవసరం. Uncutivable waste నే reserve forest లోకి తీసికోవాలి. Cultivable waste ను తీసికోకూడదు అనేది ఒప్పుకొంటే గుట్టలు రాళ్ళుతప్ప, చెట్లు మొలిచే అవకాశమే వుండదు. అటువంటి వారిని తీసికొంటే maintain చేయటం భారం అవుతుంది కాని reserve forest మాత్రం పెరగదు Cultivable waste అయితే ఏ ఏ మొక్కలను పెంచటానికి అవకాశం వుంటుందో నిపుణులు పరిశీలించి అది పెంచటానికి ప్రయత్నిస్తారు. ప్రతిపక్ష సభ్యులు అగ్రికల్చరల్ లాండ్స్ తీసికోవద్దు అన్నారు అడవిని పెంచాలను కొన్నప్పుడు ఏచెట్టు పెరగని కొండలు గుట్టలు తీసికొంటే ఏమి ప్రయోజనమో ఆలోచించాలి. Forest area అంటే చెట్లు, చేమలు వుండే forest కావాలి కాని అవి లేకుండా కేవలం area పెంచుకొంటే లాభం వుండదు. కనుక agricultural lands తీసికోకుండా వేరే lands తీసికోవాలనే సూచనలు అమలు చేయటం వల్ల ప్రయోజనం వుండదని మనవి చేస్తున్నాను Cultivable waste వర్గ మెంటు లాండ్ అయితేనే తీసికోవాలి, లేకపోతే వర్దుఅంటే ఇబ్బందులు వస్తాయి భూమి తక్కువ వున్నప్పుడు ఇన్టెన్సివ్ ఎగ్రికల్చర్ చేసి ప్రొడక్షన్ ఎక్కువచేసి ప్రయత్నం చేయాలి Cultvable waste అంతాఎసైన్ చేసి ఒక క్రమ పద్ధతిలో waste land పంపిణిచేసి వ్యవసాయోత్పత్తి అయ్యేటట్లు దేశం లాభం అవుతుంది కాని కేవలం ఊరికే uncultivable తీసికొంటే పాగుండదని మనవి చేస్తున్నాను.

Reserved forest గురించి ఈబిల్లులో సమగ్రమైన amendment తీసుకువచ్చారు ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వమే కాబట్టి ప్రజలకు అన్యాయం జరిగేవిధంగా తీసికోరని మనంభావించాలి. ఇది Foreign Government కాదు కనుక మనమెన్ను కొన్న ప్రభుత్వమే కాబట్టి powers గవర్నమెంటుకు ఇచ్చి cultivable waste ఎక్కడ అవసరం అయితే అక్కడే తీసికొనే Power కూడా గవర్నమెంటుకు Clause 2 లో వుంది. కనుక బిల్లును మార్చే అవసరం లేదని మనవి చేస్తున్నాను. ఇక compensation big land lords కు ఇవ్వాలికాని చిన్న land lords కు ఇచ్చే అవసరం లేదన్నారు. మన constitution ప్రకారం ఒక రకమైన legislation చేయాలి కాని big lands lords ను, small land lords ను ఏలా discriminate చేస్తారో అర్థం కావటంలేదు. సీలింగ్ యాక్టు ప్రకారం పెద్ద land lords నుండి సీలింగ్ ప్రకారం స్వాధీనం చేసుకోవచ్చు. ప్రైవేటు land ఎవరినుండి తీసికొన్నా ప్రభుత్వం ఇవ్వాలికాని ఒకరికి ఇవ్వాలి, ఒకరికి ఇవ్వకూడ దని వుండటం సమంజసంగా వుండదని నేను మనవి చేస్తున్నాను.

ఇక, ఇలిసిట్ కల్టివేషన్ సమస్యవుంది. తెలంగాణా ప్రాంతంలో ఆదిలాబాద్, వరంగల్లు జిల్లాల్లో చాలా సమస్యలు వచ్చాయి. నైజాం ప్రభుత్వకాలంలో సోషల్ వేల్ ఫేర్ డిపార్టుమెంటు వారికికాని రెవెన్యూ డిపార్టుమెంటు వారికికాని ట్రైబల్ పీపుల్‌కు అప్పుడు వున్న rule ప్రకారం పట్టాలు ఇచ్చేఅధికారం వుండేది. ట్రైబల్ పీపుల్ వారి జీవనోపాధి కొరకు వారికి భూమి ఇవ్వాలని సూచించారు. ఆదిలాబాదు జిల్లాలోని ఉట్నూరు తాలూకాలో హెమెండ్రాఫ్ అనే యురోపియన్ ట్రైబల్ పీపుల్ యొక్క ఆర్థిక పరిస్థితి బాగుండాలంచే వారికి భూమి reserved forest నుండి కేటాయింపు చేయాలని సలహా ఇచ్చారు. బాబా సర్కిల్ అనేఆయన కూడా ఆ సలహా బాగుందని చెబితే గవర్నమెంటు ఒప్పుకొన్నది. ఉత్తర్వులు జారిఅయాయికాని రెవెన్యూ డిపార్టుమెంటులో, ఫారెస్టు డిపార్టుమెంటులో కాగితాలు సరిగా కదలకో, అక్కడ వుండే ట్రైబిల్ పీపుల్ దురదృష్టమో ఆ పట్టాలు ఫైనల్ కాలేదు. మహారాష్ట్ర ఏరియా నుండి కొందరు వచ్చి వీరి భూములు ఆక్రమించటం జరిగింది. మరి పట్టాలు ఇవ్వవలసివస్తే వారికి కూడా ఇవ్వాలంచే మొదట్నుంచి వున్న ట్రైబిల్ పీపుల్‌కు అన్యాయంచేసినట్లు అవుతుంది రెండు సంవత్సరాల క్రితం ట్రైబిల్ ఎం. ఎల్. ఏ. లను. హరిజన యం. ఎల్. ఏ. లను ఇతర యం. ఎల్. ఏ. లను ఆర్థిక శాఖామాత్యులు సమావేశ పరచి ఈ సమస్యలను పరిష్కరించటానికి చేసిన నిర్ణయాలు ఇంతవరకు అమలు జరగలేదు. ఇప్పటికైనా ఫలానా ఇన్ని సంవత్సరాల నుండి పొజెషన్‌లో వుంచే వారికి పైటిల్ డీడ్స్ ఇస్తే ఫర్‌దర్ ఎన్‌క్రోచ్ మెంట్‌కు అవకాశం లేకుండా ఆపుదల అవుతుంది. Forest areaను పక్రమంగా reserve చేసి వుంచితే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

ఈ బిల్లులోని clause 28 లో ప్రభుత్వం Reserve Forest ను disreserve చేసేదిగా ఉంది. దీనిని గురించి కూడా ప్రతిపక్ష సభ్యులు Joint Select Committe లో ఒక్క clause పెట్టలేదు అన్నారు. clause 28 ప్రకారము disreserve చేయాలంచే— ప్రభుత్వానికి అధికారాలు ఉన్నాయి. ప్రత్యేకంగా

ఈ Act లో ఈ illicit cultivation గురించి, ఏ సూచన వచ్చే వీలులేకుండా ఉంది. ఏమిఅయినా, ఈ illicit cultivation గురించి, ప్రభుత్వం ద్వారా అక్కడ ఉన్న tribes – వరంగల్ జిల్లా, ఆదిలాబాద్ జిల్లా, ఖమ్మంజిల్లాల్లో ఎక్కువగా ఉన్నారు. అక్కడ ఒక committe వేసి – ఒక Deputy collectorను వేస్తే ఆయన ఒక report ఇస్తాడు గవర్నమెంటుకు వచ్చిన తర్వాత విచారణ చేస్తుంది. తర్వాత గవర్నమెంటు decision తీసుకొంటుందంటే ఇప్పటికి 10 సంవత్సరాలుగడిచింది ఇంకా 10 సం అయినా వారికి title deeds రావు. ఈ ఆలస్యం జరుగుతోంది అదీగాక, ఎవరుఅయితే నేద్యం చేస్తున్నారోవారు పండించినపంట మీద penalty వేసి, వారిని ఎన్నోఇబ్బందులు పెట్టి, వారి కష్టం వారికివచ్చేట్లు చేయటంలేదు, అందుచేత ఇది ఎంత త్వరగాచేస్తే అంత బాగుంటుం దని మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఇది ఒక human problem ఆ area statistics ఇచ్చినారు. Lakhs of acres వాళ్ళ స్వాధీనంలో ఉంది ఎక్కడ అయితే forest బాగా ఉంటుందో అక్కడ వారిని encroach చేయ నీయకుండా తొందరగా settle చేసివేస్తే బాగా ఉంటుంది కొందరు సభ్యులు ఈ goats విషయం చెప్పినారు. ఈ goats సమస్య ఆయా జిల్లాలో గొల్లవాళ్ళను చాలా ఆందోళన కలిగిస్తోంది. నిపుణులు ఈ మేకల వల్ల అడవి అంతా చెడిపోతుందని అంటున్నారు. అది వాస్తవమే సామాన్యంగా sheep అంటే It is a poor mans town అంటారు దానిని పెంచటం వల్ల రైతుకు చాలా లాభం కూడా వస్తుంది. ఒక్కసారి 5 గొఱ్ఱెలను కొనుక్కొన్నాడంటే ఒక్క సంవత్సరంలో 15, 20 కి పెరుగుతాయి ఆదాయం కూడా ఎక్కువ వస్తుంది. ఒక్కసారిగా వారికి forest తరపు నుండి నిర్బంధం పెట్టితే చాలా కష్టంగా ఉంటుంది వారి కష్టం చూచి మన అడవిని చెడగొట్టే వీలులేదు. పాకిస్తాన్‌లో goats ఒక్కసారి అడవిలో కనబడితే, దానిని వెంటనే చంపి వేస్తారు. కాని మన దగ్గర అటువంటి శిక్ష లేకపోయినప్పటికి penalty లు మాత్రం ఎక్కువగా వేస్తున్నారు. దానివల్ల మా జిల్లాలో goats population తగ్గిపోయింది. ఇది forest కు మంచిదే. నిజాం గవర్నమెంటు ఉన్నప్పుడు కరీంనగర్ జిల్లా ఇంకా కొన్ని జిల్లాలలో, కొంత area goats కోసం కేటా యించేవారు. ఎక్కడైనా goats ను పెంచేవాడు ఎక్కువ ఉన్నట్లయితే, ఈ goats growing కొరకు కొంత area కేటాయించి ఇటువంటిసౌకర్యం ఏర్పాటు చేసినట్లయితే బాగుంటుంది. ముఖ్యంగా goats చిన్న forest ను, పెరిగే forest ను పాడుచేస్తాయి అంటారు. లేకపోతే ఎక్కువ fees తీసుకొని వారికి permission ఇస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. Goats వల్ల అడవులు చెడతాయి అనే principle ను అంగీకరించక తప్పదు. ప్రభుత్వం ఈ 2, 3 సంవత్సరాలలో చేసిన చర్యల వల్ల మేకలు ఎక్కువ అయినప్పటికీ, forest area దెబ్బ తినకుండా ఉండడానికి, ఈ మేకల menace పోవడానికి కఠినచర్యలు తీసుకొన్నందుకు వారికి ధన్యవాదాలు చెప్పాలి. వారికి ఎన్ని representations వచ్చినప్పటికిని, rules ను ఏమీ సడలించలేదు. నైజాం ప్రభుత్వం చేసినట్లుగా ఈ goats కు ప్రత్యేకంగా ఏదైనా ఏర్పాటు చేస్తే బాగుంటుందని మనవి చేస్తూ శలవు తీసుకొంటున్నాను.

(శ్రీ వి. సిద్ధయ్యనాయుడు (సూళ్లూర్‌పేట్) — అధ్యక్షా! ఈ Integrated Forest Bill ఇంతకు ముందు ఎప్పుడో వచ్చి ఉండవలసింది. ఇప్పటికయినా గవర్నమెంటు దీనిని ప్రవేశపెట్టినందుకు చాలా సంతోషం. నేను దీనిని పూర్తిగా బలపరుస్తున్నాను. అయినప్పటికి కొన్ని విషయాలు మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేయదల్చుకొన్నాను. మొట్టమొదట afforestation గురించి మాట్లాడాలి. ఈ afforestation కొరకు మా జిల్లాలో కొన్ని ప్రదేశాలు కేటాయించి, కొన్ని చెట్లు పెంచి ఉన్నారు. ఈ area లో యూకలిప్టస్ ఆయిల్ చెట్లు వేసినారు అవి ఎక్కడ పెరుగుతాయి, ఏ area లో పెరుగుతాయి, ఏ soil లో పెరుగుతాయి అని ఆలోచించి వేశారో, లేక చిన్న చిన్న చెట్లు వేయాలని వేశారోగాని వేసిన చెట్లు ఒక్కటి కూడా మొలవలేదు. 25% చెట్లు అయినా బ్రతికినపని వారు చెప్పగలరా అని అడుగుతున్నాను Afforestation చేయాలంటే ఎక్కడైనా మంచి soil ఉండి, కొట్టివేసిన అరణ్యాలు ఉండి, అటువంటిచోట ఏ చెట్లు వేస్తే బాగా ఉంటుందో, ఎటువంటిచోట ఆటువంటి చెట్లు వేసి పెంచితే సమంజసంగా ఉంటుంది గాని — ఎక్కడైనా సరే ఈ చెట్లు వేయటం, అవి బ్రతక్కుండా పోవటం చాలా అన్యాయంగా ఉంది దీన్ని గురించి Department వారు బాగా ఆలోచించాలని కోరుతున్నాను. watering కని, దానికని, దీనికని చెప్పి ఎన్నో ఖర్చులు చేస్తున్నారు అవి సక్రమంగా జరుగుతున్నాయా లేదా అన్నది వేరే విషయం. జరిగినప్పటికి కూడా అవి బ్రతక్కుండా ఉండే పరిస్థితులలో, ఆ ప్రదేశాన్ని వదిలిపెట్టటం మంచిది. ఈ మొక్కలు మొలవని ప్రదేశాలు, గ్రామ పశువులు తిరుగుతూ ఉండే ప్రదేశాలలో ఈ afforestation కోసం డబ్బు ఖర్చు చేయటం సమంజసం కాదని తెలుస్తున్నది. చవుడు చెట్లు సముద్ర ప్రాంతంలో పండించుతున్నారు. అవి మంచి ప్రదేశాలు. కాని తూర్పు సముద్ర ప్రాంతంలో మాత్రం అవి బ్రతకటంలేదు. అనేక వేల ఎకరాలలో ఇవి పండించుతున్నారు. పెరిగిన తర్వాత వేలంవేస్తున్నారు. దానివల్ల ఆదాయం వస్తున్నది. ఆదాయం రావటం లేదని చెప్పటంలేదు. కాని దానికి పెట్టే ఖర్చు మాత్రం చాలా అధికంగా ఉంది. కూలీల మీద డబ్బు వ్రాయటం, కాని వారు నిజంగా వాటికి నీరు పోయక పోవటంవల్ల అవి బ్రతక్కుండా పోవడం జరుగుతోంది. అప్పుడు ఈ ప్రదేశాలకు, రైతుకు భూమి మీద వచ్చే ఆదాయానికి ఉన్న తేడాను consider చేసి—ఆ తేడా ఎందుకు వస్తున్నది. గమనించాలనికి కోరుతున్నాను. తర్వాత cultivation of forest lands Forest land లో ఇంత acerage ఇవ్వాలని అంటున్నారు. వాస్తవమే. Forest తగ్గినట్లయితే, వర్షాలు తగ్గుతాయని, దానివల్ల అందరికి ఇబ్బంది అందరికి తెలిసిన విషయమే. Scientific గా అది జరుగుతున్న విషయమే ఎప్పుడో 15, 20 సంవత్సరాల క్రితం చిన్న చిన్న కరివి చెట్లు, పొదలు ఉన్న ప్రదేశాన్ని గ్రామ పెద్దలంతా, గ్రామం చుట్టు ఉన్న భూమిని స్వాధీనం చేసుకొని—అది ఎప్పుడూ అడవి అని పిలవబడిందికూడా కాదు—చదును

చేసుకొని; కాయకష్టపడి వ్యవసాయం చేసుకొంటూ ఉంటే ఈ వాటివరకు వారికి పట్టాలు రాకుండా forest వారు ఇబ్బంది కలుగజేస్తున్నారు. ఇటువంటి ప్రదేశాలు చాలా ఉన్నాయి. వాటిని గురించి కలెక్టరు గారికి కూడా తెలిపి ఉన్నాం. గవర్నమెంటుకు కూడా తెలిపి ఉన్నాం. వాటికి పట్టాలు ఇవ్వవలసిందిగా కోరాం. కాని అది forest area అని, దానివల్ల ఆదాయం వస్తున్నదని వారు అంటున్నారు. కాని గవర్నమెంటు వారు దాని చుట్టు ప్రక్కల పరిశీలించినట్లయితే, ఎంత అడివి పెరిగిందో, ఏ నాటికి అది forest అవుతుందో తెలుస్తుంది. అటువంటి ప్రదేశాలను exempt చేసి, కొంచెం ఆలోచించి, వారికి పట్టాలు త్వరగా ఇప్పించాలని మనవి చేస్తున్నాను. కొంతమంది forest ఉండేచోట, illicit cultivation కొరకు, అప్పటి కప్పుడు చెట్లు కొట్టివేసి, దానికి నీరు పెట్టి పైకి పైరు చూపిస్తున్నారు. అది తప్పు అని మాత్రం చెబుతున్నాను—మరికొన్ని భూములను స్వాధీనం చేసుకొని వ్యవసాయం చేసే వాళ్ళకైనా యిప్పుడు పట్టాలు యిచ్చి, పరిమిషన్ లేనిదే చెయ్యకూడదని, చేస్తే పట్టాలు రద్దు చేస్తామని ఉత్తర్వులు జారీ చేసినట్లైతే అప్పుడు జాగ్రత్తగావుంటారు. అడవులలో పనికి వచ్చేటటువంటి వాటిని మాత్రమే సంరక్షించుకోవచ్చు. లేని వాటిని వదిలిపెట్టు కోరినప్పుడు, సమంజసంగా వున్నప్పుడే పట్టా యిస్తామని చెప్పవచ్చు కానీ, యింతకు ముందు వాటికి మాత్రం తప్పనిసరిగా పట్టాలు యిప్పించవలసిందని మీ ద్వారా గవర్నమెంటును కోరుతున్నాను. పట్టా lands లో వున్నటువంటి టింబరు, కట్టెలను, 'రిమూవ్' చేసేటప్పుడు ఫారెస్టువారి దగ్గర పర్మిట్ పొందవలసి వుంటుంది. పర్మిట్ లేకుండా ఏదో అరణ్య ప్రాంతంలో మధ్యలో ఆపట్టా land వుంటే, ఈ కట్టె, ఆ కట్టె అని అర్థం కాకుండా వుండే పరిస్థితులలో మీరు తప్పనిసరిగా పర్మిట్ insist చేయవచ్చు. లేనిఎడల ఆ మధ్యలో వుంటేటటువంటి ప్రదేశం అని చెప్పి 1,000 ఎకరాల reserved forest వున్నట్లైతే దాని పేరుతో దాన్ని తెచ్చుకుని అవకాశం వుంది ఆ మాదిరిగా చేస్తున్నటువంటి వాళ్ళు వున్నారు నాకు తెలుసు. కానీ, అరణ్యాల్లో రిజర్వ్డ్ ఫారెస్టు కాకుండా యితర ప్రాంతాలలో వుండేటటువంటి టింబరు, వేపచింత కట్టెలకు తెచ్చుకోవడానికి పర్మిట్లను insist చేస్తున్నారు. ఆ పర్మిట్లు తెచ్చుకోవడానికి ఎంతో కాలమవుతుంది. అది ఎంతవరకో రైతులకే తెలుసు. ఒక దానికోసం 15 మంది రోజు ఆఫీసరు చుట్టూ తిరగాలి. ఎంతో యిబ్బంది పడుతున్నారు. పర్మిట్లు లేకుండా యిచ్చినట్లైతే మీకు యిచ్చింది ఏమిటో నాకు అర్థంకాదు. రిజర్వ్డ్ ఫారెస్టు లేకుండా ఏభైనూరు మైళ్ళు దూరంగా వుండేటటువంటి సొంత భూములలో తమ్మ మొదలైనవాటికి కూడా పర్మిట్లు insist చెయ్యడం ఏమంత సమంజసం అని అడుగుతున్నాను. అటువంటి ప్రాంతాలను exempt చేయవలసిందిగా కోరుతున్నాను. మాకు గూడూవల్లి పడవపల్లి అనేవి వున్నాయి. పడవపల్లి రావాలంటే తిరిగిరావాలి. అక్కడ రిజర్వ్డ్ ఫారెస్టు లేదు. అట్లా వచ్చినప్పుడు పట్టుకొని తీసుకొనిపోయి వాళ్ళను యిబ్బందిపెట్టి పరిచితులెవరో!

పర్మిట్ దొరకాలంటే మహా యిచ్చిందిగా వుంది. పర్మిట్ ఏ ప్రాంతానికి తీసుకోవాలి, ఏ ప్రాంతానికి అక్కరలేదో గవర్నమెంటు నిర్దేశిస్తే బాగుంటుందని అనుకుంటున్నాను లేనియెడల చాలా యిబ్బంది పడుతున్నారు. రిజర్వు ఫారెస్టుల సంగతి చాలా అబందరగావుంది. పెద్ద పెద్ద అరచ్యాలు వేలమునకు గాను ఒక కూపునో రెండు కూపులో గాక, తిరుపతివరకు ఒకొక్కటిగా పెడుతున్నారు. రాపూరు మొదలుకొని ఒక మనిషి కేవలం స్వాధీనం చేసుకొని ఎడా తెరిపిలేకుండా లారీలు వస్తూనే ఉంటాయి. ఒకే పర్మిటు మీద, 15, 20 లారీలు తెచ్చుకుంటున్నారు. ఆ పర్మిటు ఖర్చు వ్రాయరు. ఆ పర్మిట్ మళ్ళీ వస్తూవుంటుంది. అటువంటిది కొంచెం అబందరగా వుందని నామనసుకు వస్తోంది. అటువంటి పద్ధతి మానుకోవలసిందిగా చెపుతున్నాను. రాపూరు forest గానీ, తదితర forest గాని ఈ విధంగా తొగ్గును కాల్చే విధానం లేదు అందువల్ల వేలం పాడే పద్ధతికూడా గవర్నమెంటులో వుంచి. దాన్ని assess చేసి ఎన్నిటమ్మలు అవుతోంది. ఎంతకాలం పడుతుందో అంటారు. కూపుమీదనే సంవత్సరం పొడుగునా లారీలు తోలుతున్నారు. ఎన్ని లారీలు తోలుతున్నారు? మనం assess చేసింది ఎంత? జాస్తి తోలుతున్నారా లేక తక్కువ తోలుతున్నారా గమనించకుండా వుండేవారున్నారు గమనించి కూడా కించపడేవాళ్ళవున్నారు. పైముకాక ముందే అయిందని resale కు పిలవడం. తరువాత forest లో వారు చేసిన assessement కంటే తక్కువ తోలుకన్నవారిని హింసించడం. ఎక్కువ తోలుకున్నవాళ్ళు మాత్రం తప్పించుకుపోవడం అందువల్ల Forest నాశనం కావడం ఇది తప్పనిసరిగా జరుగుతోంది దీన్ని గురించి శ్రద్ధవహించి strict గా instructions గవర్నమెంటువారు వారిశాఖాధికారులకు యివ్వవలసిన అవసరం వుంది. లేకపోతే అబందరగా జరిగిపోతున్నాయి వెదుళ్ళను కొన్ని వేల ఎకరాలను ఒక వేలంగా పెడుతున్నారు. అది సర్వాయ మాదిరిగా పెరిగిపోతుంది. రి వేల ఎకరాలు, ర్వేల ఎకరాలు ఒక వేలం పెట్టడం, పైములోపలే వాళ్ళు కొట్టుకున్నారనో, కొట్టుకోలేకపోయినారనో దాన్ని ఆపుదల చెయ్యడం మళ్ళీ re-sale చెయ్యడం మళ్ళీ యింకొకరు రావడం. దానిలో నష్టంవస్తే వచ్చిన ఆయన దగ్గర తీసుకోవడం అది complication, గా తయారు అయిందితప్ప గవర్నమెంటుకు ఆదాయంవచ్చే విధంగాలేదు. నా ఉద్దేశ్యం వేమిటంటే అడవులను స్లైట్‌చేసి కొన్ని ఎకరాలు ఒకొక్కకూపు ఏర్పాటుచేస్తున్నారు. ఈ వెదుళ్ళు కూడా అదేమాదిరిగా కూపులు క్రింద తీసుకొని ఎకరాఅని restrict చేసి, ఇది ఇన్ని ఎకరాల plot, యిది ఇన్ని ఎకరాల ప్లాటు అని పెడితే పోటీ పాటదారులు కూడా ఎక్కువగా రావడానికి ఎక్కువ డబ్బు పెట్టడానికి వీలువుంటుంది. Complications లేకుండా పోవడానికి వీలువుంది. వేలఎకరాలు కాకుండా అందుబాటులో వుండేలాగున చేసినట్లయితే డబ్బుకూడా ఎక్కువవస్తుందని అనుకుంటున్నాను. గ్రామీణులు బాధపడేది ముఖ్యంగా వేమిటంటే మిందారి ఫారెస్టు భూములను take over చేసినప్పుడు గ్రామాలయొక్క గబిడిలోకి తీసుకువచ్చి పెట్టినటువంటి వూళ్ళు చాలావున్నాయి. ఇది యిప్పటినుంచి కాదు. బలవామి

రెడ్డిగారు ఫారెస్టు మినిస్టరుగా వున్నప్పటినుంచి మేము పదేపదే చెప్పుతున్నాము. ఇప్పుడుకూడా చెపుతున్నాము రా వూ రు తాలూకాలోకానీ, ఉదయగిరి తాలూకాలోగానీ, గూడూరు తాలూకాలోగానీ పెద్ద అరణ్యాలు లేకపోయినా చాలామంది యిబ్బంది పడుతున్నారు కొన్ని గ్రామాలలో కేవలం బయటకు వచ్చినంత మాత్రంచేతనే, ఫారెస్టు పొలాలలోనికి enter కావలసివస్తోంది. వాళ్ళ పసువులను తోలుకురావటానికి తావులేకుండావుంది అందువల్ల గ్రామాల దగ్గరగా వుండే ఫారెస్టు ఏరియా ఏర్పాటు చేసేటప్పుడు దాని resettlement చేసి వారికి అధమ పక్షం ఒక మైలుదూరం గ్రామానికి అవతలగా వుండేటట్లు ఎల్లలు ఏర్పాటు చేస్తేతప్ప గ్రామాలలోని పసువులుగాని, మనుషులుగాని మెలగటానికి వీలులేకుండా వుంది కావాలంటే అటువంటి గ్రామాల లిస్టు యిస్తాను నాదగ్గర ఒక లిస్టు తయారుగాలేదు. రాపూరు తాలూకా రైతులుకూడా నాకు చెప్పుతున్నారు. గూడూరు తాలూకాలోకూడా యిటువంటి Cases వున్నాయి వాటినిగురించి మాత్రం ఆలోచించాలి లేకపోతే కాపురం చేసేటట్లుగాకూడాలేదు శ్రద్ధ తీసుకోవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను ఇదేకాకుండా మొత్తంమీద ఈ బిల్లులోవున్న అంశాలు బాగానేవున్నాయి. కనుక రూల్సు తయారుచేసేటప్పుడు నేను చెప్పిన points ను అన్నింటిని తెచ్చేందుకు అనుగుణంగా తయారుచేస్తారని, ప్రజలకు ఎలాంటి యిబ్బందులు లేకుండా చేస్తారని, ఫారెస్టు కూపుల విషయంలో కూడా శ్రద్ధ తీసుకుంటూ రూల్సు పెడతారని, ఆశిస్తూ శలవు తీసుకుంటున్నాను

శ్రీ పి. రామారావు (చేవేళ్ల) — అధ్యక్షా, మన Forests Minister గారు ప్రవేశపెట్టినటువంటి బిల్లును నేను త్రికరణశుద్ధిగా బలపరుస్తున్నాను Forest అనేది మన దేశానికి వెన్నెముక (back bone) వంటిదని మనము గుర్తించవలసి యుంటుంది. నిజంగా forest లేకపోతే ప్రపంచమేలేదు అన్నారు పెద్దలు. అందుకో ఈ వనమును కాపాడడం మానవులకు మొదటి కర్తవ్యం అన్నారుకూడా కొంత మంది దానికి ఒక పద్యము ఉన్నది —

" వనము కాపాడుట వనము చెరుచునట్టి వంకబొంకును
వైదకి గొడ్డలి మరిదాన్ని గూలనరకి
వనము కాపాడుట వనమాల ధర్మమే
అనుమనమోభోమ అరిగరామా"

అని మా హరిజన నాయకుడు కట్టిన పద్యమువది. కాబట్టి ఈ వనాన్ని కాపాడడము మనకు ఎంతో గొప్పలాభమని, మన రాష్ట్రానికి ఒక గొప్ప ఆర్థిక మైనటువంటి సంపత్తి అని మనము అనుకోవలసియున్నది. అయితే forest నిజంగా మన దేశానికి మంచిదని అనుకొన్నప్పుడు ఆ forestలో ఉన్నటువంటి సంపత్తి అంతాకూడా మానవులకు, పశువులకు బాగా ఉపయోగముగా ఉండవలసియున్నది. అయితే, Forest is useful and it is our duty to see how far it is useful ఇప్పుడు ఈ forest లో ఉన్నటువంటి సరుకు అంతాకూడా నిజంగా ఇంత లాభదాయకంగా ఉన్నది కదా, అదంతాకూడా రాష్ట్రంలో ఉన్నటువంటి ఏ పిడికెడి మంది పెద్దమనుష్యులే దాని లాభమంతా పోందుతూ ఉంటారు ఈ forest నిజంగా పెంపొందింపబడాలి, ఈ forest లో పెంపొందింపబడుతున్నటువంటి

లాభము అంతాకూడా బీదప్రజానీకానికి అందాలి. ఇప్పుడు సహకార సంఘాలకు ఈ forest లో పుట్టుతున్న టువంటి చెట్లు మొదలైనటువంటి ఇంకా అనేక రకాలైనటువంటి వస్తువులు వీటన్నింటి విషయంలో కూడా Co-operative societies కు encourage చేయాలి. ఇప్పుడు tanning materials ఉన్నాయి, కరక్కాయ, తంగేడు చెక్క, water bark ఇంకా అనేకమైనటువంటి tanning materials ఉన్నాయి, leather industries కు ఉపయోగపడేటటువంటివి ఉన్నాయి ఇవన్నీ కూడా అధికారులకు ఇస్తూ ఉంటారు. కాని, Co-operative societies ప్రభుత్వాన్ని ఎంత approach అయినా, అలాంటి societies కు ఇలాంటి సంపద దొరకదు Capitalists ఈ business అంతా చేస్తూ foreign countries కు పంపుతూ ఉంటారు. కాబట్టి ఇలాంటి వారుకుఅంతా కూడా బీద ప్రజలకు పోతూ, బీదప్రజలకు ఉపయోగపడితే అప్పుడు మన దేశ మంతా కూడా బాగుపడుతుందని మనము అనుకోవాలి. అందులో, ఈ forest బాగా ఉండడం వల్లనే, మన ఆంధ్రప్రదేశ్ లో పశు సంపద కూడా బాగాఉన్నది. నిజంగా South India లో మైసూరు, కేరళ, మద్రాసు కంటె ఆంధ్రదేశంలో పశు సంపద చాలా గొప్పగా ఉన్నది దీనికంతా కారణం మనకు forest ఉండడం వలనే అని అనుకోవలసి యున్నది. కాబట్టి ఈ పశు సంపద ఎక్కువగా ఉండడం వల్ల ఈ రాష్ట్రములో ఉన్నటువంటి చర్మకారులకు బీద హరిజనులకు చక ఆర్థిక మైన industry, leather industry పర్పడి దీని ద్వారా వారు జీవిస్తున్నారు. అయితే forest బాగుపడాలి, అభివృద్ధి కావాలి, బీద ప్రజలకు లాభాలు కలగాలి. మన హైదరాబాదులో నైజాము ప్రభుత్వము ఉన్నప్పుడు, ఈ హైదరాబాదు జిల్లాలో కొన్ని ప్రాంతాలు reserve forest గా declare చేయడం జరిగింది అయితే చేవెళ్ల అనే టటువంటి నానిహయూకపర్వతంలో ముడిచేలకుంచ అనేటటువంటిది బకటి ఉన్నది. దాని క్రింద కొన్ని వందల ఎకరాల భూమి ఉన్నది. నిజంగా దాని మీద forest ఏమీలేదు అయితే ప్రతి సంవత్సరం దానిమీద పెరిగే గడ్డిని ఎవరికో auction చేసి ఇస్తూ ఉంటారు. అట్లాగే, behind Falaknuma హైదరాబాదు border లో, కొన్ని వేల ఎకరాల భూమి Forest Department లో nominal గా పెట్టారు. కాని నిజంగా చూస్తే దాంట్లో forest అనే లేదు. అయితే పెద్దమనుష్యులు, కొంత ధనిక వర్గము వారంతా ఆ భూమిని అంతా exploit చేస్తున్నారు. కాబట్టి నేను మన ప్రభుత్వము యొక్క దృష్టికి తేవడం ఏమిటంటే, ఈ lands అంతా కూడా survey చేసి నిజంగా ఆది forest కు ఉపయోగపడితే, దానిని forest గా పెంపొందించండి, లేదా ఏ బీద ప్రజలో అక్కడ ఆ lands కొరకు దరఖాస్తులు పెట్టుకొని బాధపడుతూ ఉన్నారు, వ్యవసాయము లేకుండా, గాటువరటి వారికి సహాయం చేయండి. అది కూడా మన రాష్ట్రానికి, మన ప్రభుత్వానికి ఒక విధమైన లాభముగా ఉంటుంది. బీద ప్రజలకు కూడా దాని వలన సహాయం కలుగుతుంది. కాబట్టి కొన్ని వేల ఎకరాల భూమిని ఈ విధంగా వృథాగా పెట్టడం మంచిదికాదు అని మనవి చేస్తున్నాను. అందులో అక్కడ మన Military Dairy Farm కు దగ్గరగా, బి, సి మైళ్ళలో కొంపల్లి అనే ఊరు ఉన్నది. ఆ ఊరికి తగులుకొని 20, 30 ఎకరాల భూమి ఉన్నది. అ

భూమి కొరకు అక్కడ హరిజనులు గత 10, 15 సంవత్సరాలుగా Forest Department లో ఫైరవీ చేసుకొంటూ ఉన్నారు. తరువాత ఆ Forest Department నుంచి conservators ఎంతోమంది పోయి ఆ భూమిని survey చేసినారు. అక్కడ forest ఏమీలేదు, వ్యవసాయానికి తగిన భూములు ఉన్నవి కాబట్టి ఆ ప్రాంతములో ఉన్న హరిజనులకు, ఆ 20, 30 ఎకరాల భూమి, forest కానటువంటిది, ఇచ్చినట్లయితే బాగుంటుంది. ఆ case Forest Department లో పది సంవత్సరముల నుంచి pending గా ఉన్నది. ప్రభుత్వము ఆ విషయము మూచి అది నిజంగా forest కాదంటే, ఆ భూమిని అక్కడ ఉన్న హరిజనులకు ఇస్తే, వాళ్ళంతా బాగుపడతారని మనవి చేస్తూ విరమించుకొంటున్నాను.

శ్రీ గోపిడి గంగారెడ్డి (మధోల్) — అధ్యక్షా, ఈ Forest Bill ను నేను సంపూర్ణంగా బలపరుస్తూ కొన్ని సలహాలు చెప్పదలచుకొన్నాను. అడవి నిజంగా మానినట్లు ఉంటే ఎంత కొలతగా చిపుణులు నిర్మించినట్లు ఆ ప్రకారంగా ఉండవలసి ఉంటే, మరి వర్షపాతం అనుకూలంగా ఉంటుందనేది అందరి ఆశా. మరి స్వాతంత్ర్యము దొరికినప్పటినుంచి మరి అడవి విషయంలో తీరంలేకు తెలిసి నటువంటివారు ఉండి సలహాలలో ఉండాలని భావించేటటువంటి ఆ కొలతలు తప్పిపోయి, కొలతలు ఎక్కువ చేస్తాము అనేదిపోయి తక్కువ అవడం జరుగుతున్నది. అందుకొరకే ఈనాడు అడవులు నిజంగా చూసినట్లయితే చవిధలగా అడవి ప్రాంతములో అడవి ఎంతెంతగా తక్కువ అవుతుందో అంతంతగా వర్షాలు తక్కువ అవుతాయి అనేటటువంటి భావన నిజంగానే చూస్తున్నాము. అప్పుడు మరి ఎక్కడనో నిపుణులు చూసి survey చేసినటువంటిది ఉంటే, ఉండే చెట్ల దగ్గరకేపోయి ఆపివేయడము. చెట్లుఉండే దగ్గరనేపోయి కొట్టివేయడము జరుగుతున్నది మరి అడవిని రక్షించుకోలేనటువంటి సిబ్బందిని పెట్టుకొంటూ, దానిని పోషించే శక్తి లేనటువంటిది అయిపోతున్నది నిజంగా చూస్తే, తెలంగాణా ప్రాంతంలో నవాబు కాలంలో ఎంత బందోబస్తు ఉండేదో, ఇప్పుడు అంతకంటే అధ్వాన్నంగా ఉన్నది ఎందుకంటే, స్వరాజ్యం వచ్చిన తరువాత, అందరికీ మూడా ఇది నాది, మనది అనే భావన లేకుండా, ఇదంత ఎవరితో పోతుంది అని పోతున్నాము ఈ అడవిని అంతా అనే భావన ఉంటున్నది. దానిని అరికట్టలేకుండా పోతున్నాము. నిజంగా చూస్తే, అడవిని కాపలా కాచడానికి గాను ఉన్న చౌకీదార్లకు, ఆ అడవిలో ఏన్ని చెట్లు ఉన్నాయో, అది ఎంత దూరము ఉన్నదో వారికి తెలియదు పాపము charge తీసుకొన్నప్పుడు నిజంగా ఒక బొన్నై చేసి కాపలా కాసేది ఉంటే, ఎక్కువ పాములు ఆ ప్రాంతములో ఉన్నట్లయితే, గ్రామానికి ఇద్దరు ముగ్గురు మనుష్యులు వచ్చి కాపలా కాచే వారు తాని అడవి ప్రాంతం చూస్తే మూడు నాలుగు మైళ్ళ పరియా తోపల ఆ చౌకీదారు ఏమి చేస్తాడు? ఆతనికి సామభూతి చూసే పిల్లచౌకీదార్లను పెట్టుకుంటాడు. వారు ఏమి కాపల కాస్తారు? రెండు మూడు కట్టెల సిసాలు ఉంటే స్వాయముగానే చెట్లుకొట్టి వమ్మచెబుతాడు ఆ విధంగా రక్షణ అనేదే లేకుండా పోతోంది. మధ్యే సాంక్షరీ వచ్చినప్పుడు — బొన్నలు తీసుకోవడం వల్ల తీసుకొన్నా చాలా అంటే, భూమి తీసుకోలేదు. మా దేవరో మహాపాదో నరసింహుడో

తీసుకొన్నాడు. అంటాడు ఆ విధంగా యీ పిల్ల చౌకీదారు ఆతనికి కవచం మరి ఎట్లా బందోబస్తుచేస్తారు. సాధారణమైతు పనిముట్లకు కట్టేకావాలి. ఆంకాయంత్రాలు మనదేశానికి రాలేదు. చౌకీదారుకు ఒకటి రెండు రూపాయలు యిచ్చి మానెడు జొన్నలో, మానెడు వడ్లో యిస్తే అడవినుంచి తెచ్చుకొనే వస్తువు రు. 50 లకు తక్కువ ఉండదు అడవులలో మేకలు మేయడానికి వీలు లేదని శాస్త్రీకంగా ఇందులో ఉంటుంది. అక్కడ కాపలా కానే సిబంది కూడా ఉంటారు. కాని అది ఆఫీసుల్లోకి వచ్చి దస్త్రములలో కాగితాలు మేస్తాయి. ఆ చెట్లనుమేయవుఅని వారి అభిప్రాయం మేకలు అక్కడ ఎప్పుడు మేస్తూ నేఉంటాయి కొన్ని అడవి భూములలో ఏ మాత్రం చెట్లు మొలవవు. అక్కడ ప్లాంటేషన్ అని పెట్టుతున్నారు. ప్రకృతి రూపముగా పెరిగే వృక్షములను నాశనం చేసి, ఏమీ పెరగని చోట్ల ప్లాంటేషన్లు పెట్టి వాటికి నీరుపోయాలని గార్డ్సును నియమిస్తున్నారు. తప్పుడు దోవలలో చేస్తున్నా వాటి అందరికీ యదార్థం తెలుసు; కాని అది స్వప్న దోషం రీతిగా భావించుకొంటున్నారు ఏదైనా న్యాయంగా చేయదలచుకొన్నప్పుడు కానూన్ అమలులోకి రాకపోతే లాభంలేదు. ఈ నాడు లేకు కట్టె, చందన కట్టె, చాల విలువగలవనే నా అభిప్రాయం. కాని భద్రత లేకుండా పోతోంది. చౌకీదారు కాపలా కానేదానిలో భద్రపరచగలుగుతున్నాడా అంటే కంట్రోలు చేయుట లేదు అడవులను రక్షించాలంటే అక్కడ పులి, చిరుతపులి ఉంటే భయపడి అడవిలోపలికి ఎవరూ పోరు, అవి చంపుతాయని భయం. కాని ఈ నాడు అడవులలోని జంతువులను అడవులను పోషిస్తాము, రక్షిస్తాము, అనే వారే బందూకులు తీసుకొనిపోయి వాటిని చంపుతున్నారు ఇక ఏ విధంగా అడవులు భద్రంగా ఉంటాయి? ఏ చట్టం చేసినా అమలు జరుపుటలో నిజాయితీ ఉండాలి. చట్టం చేసినప్పుడు నూటికి నూరు పాళ్ళు అమలు చేయాలి. గాంధీ మహాత్ముడు తానుచెప్పినట్లు నడుచుకునేవారు కాని ప్రభుత్వం చేసిన చట్టాలు సరిగా అమలు జరగనందున ప్రజలు ఏమి అనుకొంటున్నారంటే— ప్రభుత్వం కానూన్లు చేస్తూనే ఉంటారు, కథ నడుస్తూనే ఉంటుంది అనుకొంటున్నారు. కథకు కళ్లు లేవు, కానూనుకు చెవులు లేవు అనే అభిప్రాయం ప్రజలు కలిగిఉండేట్లు చేయవద్దని నూటికి నూరు పాళ్లు అమలు చేయవలెనని చెబుతూ సెలవుతీసుకొంటున్నాను.

(శ్రీ) జి. సూర్యనారాయణ (రామతీర్థం) — అధ్యక్షా, అటవీ శాఖా మాత్యులు ప్రవేశపెట్టిన బిల్లు బలపరుస్తున్నాను-కొన్ని అడవి ప్రాంతాలలో కూపు సిస్టమ్ పెట్టి కంట్రాక్టర్సు పాడుతున్నారు రెవెన్యూలోకి బంజరు భూములు, పోరంబోకులు కూడ యీ కూపులోకి తీసుకుంటున్నారు. అక్కడ ఉండే ఫల వృక్షాలు తీసివేస్తున్నారు ఒక ప్రక్కన వనమహోత్సవాలు చేస్తున్నామంటూ ఇంకొక ప్రక్క అడవిప్రాంతాల్లోని చెట్లులన్నీ తీసివేయడం భావ్యం కాదు. ఇప్పుడు అడవి ప్రదేశాలలోఉన్న చెట్లు అట్లాగే ఉంచితే బాగుంటుంది. వర్షాలులేక కరువు కాటకాలు తాండవిస్తున్నాయి. చెట్లు లేనందువల్ల వర్షపు మేఘాలు మాయమవున్నవి వర్షం కురవాలంటే అడవులలో వృక్షాలు అట్లాగే ఉంచాలి. కూపులు వేలం పెట్టడం వల్ల కొండజాతులకు విపరీతమైన నష్టం

కలుగుతోంది దాని వల్ల కంట్రాక్టుపాడే ధనవంతులే పాడుతున్నారుగాని అక్కడ కష్టపడి జీవించే కొండజాతుల వారికి లాభించడం లేదు. భూములు కూడ వేలం పెట్టడం వల్ల పేదజనానికి లాభించుట లేదు. కాబట్టి యీ కంట్రాక్టు సిస్టమ్ తొలగించి రేటుపెట్టి లీజుకు పట్టాలు యిస్తే బాగుంటుంది. ఫారెస్టు ఏరియాలో రిజర్వేషన్ చేస్తున్నారు-గ్రామానికి ఫారెస్టు ఆనుడ దూరం ఉండినా, గ్రామం ప్రక్కదే రెస్టు ఏరియా అని డిక్లేర్ చేస్తూన్నారు దానివలన ఆ గ్రామ ప్రజలు, పశువులతో సహా ఇబ్బందులు పడుతున్నారు. కనుక గ్రామానికి అర మైలు దూరము పైగా forest area reservation తీసివేసి ఆ ప్రజలకు పశువులకు సదుపాయము చేయవలయును గత సంవత్సరం పంటలు పోయాయి. ఈ సంవత్సరమూ పంటలు పోయాయి. పశు గ్రాసము లేదు. బావులలో నీరు కూడ లేదు ఈ నవంబరు నెలలోనే బావులలోను చెరువులలోను నీరు లేక పోతే, పశువులు ఎక్కడ నీరు త్రాగుతాయి. ఈ సంవత్సరం గడ్డి లేనందున పశు గ్రాసము కొరకు forest area లో గడ్డికి కొంత ఏర్పాటు చేసి పశువులకు free గా వదలాలని కోరుతున్నాను ఫారెస్టు పశువులు, మేకలు జీవించటానికి అది ఫ్రీగా ఇప్పించాలి. అడవి ప్రాంతంలో వేలకొలది ఎకరాల బంజరు భూమి ఖాళీగా ఉన్నది. అక్కడ ఇపుడు జీడిమామిడి తోటలు పెంచుతున్నారు. దానివల్ల లాభం ఉండటం లేదు. సికారగంజి అనే గ్రామంలో 800 ఎకరాల ఖాళీస్థలంఉంది. అదంతా రిజర్వు చేశారు. ఎందుకంటె జీడిమొక్కలు పెంచేదానికి అన్నారు. ఆహార ధాన్యాల కొరత హెచ్చుగా ఉన్న యీ రోజుల్లో ఆ భూములు-భూమిలేని పేద వారికి హరిజనులు, హిల్ ట్రయిబ్స్‌కు పట్టాలు ఇస్తే, వారు హెచ్చు పంట పండించ టానికి అవకాశం ఉంటుంది వారు ఇవాళ భూమి లేక బాధపడుతున్నారు. అక్కడ జీడితోటలు వేసి ఎంతో డబ్బు వేస్టు వేస్తున్నారుగాని, ఆ భూమి సక్ర మంగా ఉపయోగంలోకి తీసుకురావటంలేదు. ఆ భూములను హరిజనులకు కొండ జాతులవారికి ఇస్తే మెట్టధాన్యాలు పండించటానికి అవకాశం ఉన్నది. అటువంటి ప్రాంతాలు విశాఖజిల్లాలో అనేకం ఉన్నవి. నల్లమట్ట ప్రాంతంలో వేల ఎకరాల భూమి ఖాళీగా ఉంది అవసరమైనపుడు ప్రభుత్వం తీసుకొనవచ్చును గాని, ప్రస్తుతం ఆ భూమి ప్రతిసంవత్సరం వారికి లీజుకు ఇస్తే, ఆ పేద వారు హరిజనులు, కొండజాతులవారు బ్రతకటానికి అవకాశం ఉంటుంది. ఆ అవకాశం కలుగజేసి, వారికి ఆ భూములకు పట్టాలు ఇవ్వటానికి పూనుకోవాలని కోరు తున్నాను. అక్కడి పేదజనానికి, వ్యవసాయకూలీలకు వృత్తులు కల్పించటానికి గాను, అక్కడ వ్యవసాయ సొసైటీలు ఏర్పాటుచేసిగాని, ఇండివిడ్యుల్‌గా గాని వారికి పట్టాలు ఇచ్చి. హరిజనుల కొండజాతులవారి అభివృద్ధికి యీ ప్రభుత్వం తోడ్పడతారని ఆశిస్తున్నాను హిల్ ట్రయిబ్స్ ఏరియాలలో అభివృద్ధికార్య క్రమాలు అమలుజరుపుతున్నారు. అక్కడ ఇస్తున్న కూలీ రేట్స్ గురించి సెలక్ట్ కమిటీవారు చేకరించిన సాక్ష్యం సరిగా లేదు. అక్కడ పెద్దవారు ఉండటం చేత, తప్పుడు సాక్ష్యం ఇచ్చారేమో అనుకొంటున్నాను. నేను అనంతగిరి, అరకువేలీ ప్రాంతం వెళ్లిచూశాను. అక్కడ ప్రభుత్వ అధ్వర్యమున వేరే కంట్రా క్టర్స్ ఉంటారు. వేరే కంట్రాక్టర్స్ ప్రభుత్వం దగ్గర గుత్తేదారుగా ఉండి,

వారికి ప్రభుత్వం 10 వేలు రు. ఇస్తే, అందులో 400 రు. లే అక్కడి వ్యవసాయ కూలీలకు, కొండజాతులవారికి కూలీకింద ఖర్చు పెడుతున్నారు ఇక్కడ ఆడవారికి 8 అణాలు కూలి ఇస్తే, కొండప్రాంతంలో ఆడవారికి 6, 5 అణాలే కూలి ఇస్తున్నారు. మగవారికి కూలి 12 అణాలకంటె పెంచ్చు లేదు. కొన్ని చోట్ల ప్రభుత్వపేట్ కంట్రాక్టర్స్ 2 రు. 8 రు. దాకా కూలి ఇస్తున్నప్పుడు ప్రభుత్వ ఆధ్వర్యమున ఉన్న కంట్రాక్టర్ 1 రు. కూలి కూలీకు ఇస్తే, వారు ఎట్లా జీవిస్తారో ఆలోచించాలి. అక్కడ జరుపుతున్న అభివృద్ధికార్యక్రమాల వల్ల వారికి సక్రమంగా మేలు జరిగేటట్లు చూడవలసిన బాధ్యత మన ప్రభుత్వంపైన ఉంది. అక్కడి కొండజాతులనాయకులతో, హరిజనులతో, వ్యవసాయకూలీలతో కొన్ని కమిటీలు వేసి, వారి నుండి సలహాలు, సమాచారం తెలుసుకొని అక్కడి అభివృద్ధి కార్యక్రమాలు జరిపితే, వారంతా పురోభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని, అందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆశిస్తూ, యీ అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షుల వారికి నా వందనములు తెలుపుతూ సెలవుతీసుకొంటున్నాను.

The House then adjourned till Half past Eight of the clock on Monday, the 21st November 1966.